సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com

# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గురువారం | 11 సెప్టెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 321
| పేజీలు10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...

APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం చవితి సా.4.08 వరకు, అశ్వీణి సా.6.11 వరకు, వర్జ్యం మ.2.26 నుంచి 3.56 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.9.56 నుంచి 10.45 వరకు తిరిగి మ.2.52 నుంచి 3.41 వరకు



## కూటమి తొలి సభ

# అదరహో

- సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ప్రతి కార్యకర్తకు సీఎం ప్రత్యేక శుభాకాంక్షలు
- ప్రతిపక్షానికి హోదా లేకుండా చేసినా వారికి బుద్ధిరాలేదు
- కూటమి ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షమే వహిస్తుంది
- పేదలను ఆదుకునేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాం
- దసరాకు కానుకగా వాహన మిత్ర ద్వారా ఆటో వారికి 15000 అందిస్తాం
- ఇచ్చిన ప్రతి మాటా నెరవేర్చుస్తున్న ఘనత కూటమిదే
- అనంతపురం సూపర్ హిట్ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తరువాత నిర్వహించిన తొలి సభ అదరగొట్టిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. బుధవారం నగర శివారులోని శ్రీనగర్ కాలనీ పరిధిలో ఉన్న ఇంద్రప్రస్థ వద్ద ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రులు అనంతపురం ఇన్చార్జి మంత్రి టీజి భరత్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు.

2లో



## 20 రాష్ట్రాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు!

అప్రమత్తమైన ప్రభుత్వాలు, విపత్తు నిర్వహణ సంస్థలు

6లో



## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు

భారత్- అమెరికాల మధ్య వాణిజ్య చర్చల వార్తలు మార్కెట్‌కు బూస్ట్

5లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## నేపాల్‌లో చిక్కుకున్న

# తెలుగువారిని రక్షిస్తాం

- వ్యక్తిగతంగా 24 గంటలూ పర్యవేక్షిస్తున్న మంత్రి లోకేశ్
- నేపాల్‌లో చిక్కుకున్న 215 మందికి పైగా ఏపీ నివాసితులు
- అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రతి రెండు గంటలకు సమీక్షలు
- ఖాట్మండు విమానాశ్రయం మూతతో తప్పని పడిగాపులు
- ఏరోడ్రమ్ తెరవగానే చార్టర్డ్ విమానాల తరలించేలా చర్యలు
- భారత సరిహద్దుల వద్ద ప్రత్యామ్నాయాలపై నా పరిశీలన



2లో

కొనసాగుతున్న అశాంతి మధ్య నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు పౌరులను తిరిగి తీసుకురావడానికి రెస్క్యూ కార్యకలాపాలకు ఐటీ మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ ప్రత్యక్ష బాధ్యత తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలోని రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ కంట్రోల్ రూమ్ నుండి, లోకేష్ ఢిల్లీలోని భవన్, విదేశాంగ మంత్రిత్వ శాఖ మరియు పౌర విమానయాన అధికారులతో సమన్వయంతో ప్రయత్నాలకు నాయకత్వం వహిస్తున్నారు.

నేపాల్ తాత్కాలిక ప్రధానిగా

## సుశీలా కర్కీ



- నేపాల్ చీఫ్ జస్టిస్‌గా పనిచేసిన తొలి మహిళ
- సుశీలా కర్కీకి మద్దతుగా నిలిచిన యువత

సోషల్ మీడియా బ్యాన్‌కు వ్యతిరేకంగా జెన్-జెడ్ యువతి చేసిన నిరసనలు నేపాల్‌లో హోరెత్తాయి. సోమవారం జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపైకి భద్రతా బలగాలు కాల్పులు జరపడంతో 19 మంది మరణించారు.

వివరాలు-6లో

## ఆర్థికంగా ఇబ్బంది ఉన్నా

# అభివృద్ధి ఆగదు

- త్వరలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల ఆరోగ్య భీమా అందించనున్నాం
- సూపర్ హిట్ సభలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్
- ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పాలన సాగుతోంది
- సూపర్ హిట్ సభలో మంత్రులు, శాసనసభ్యుల హర్షాతిరేకాలు



2లో

సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోత్సవ సభను ఉద్దేశించి ప్రసంగించి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాయలసీమకు ఎప్పు డూ ఒకటే సీజన్ కరవు సీజన్ అని పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 1005 కోట్లతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడు తున్నాం అని ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం,

## అంతా ఇంతే!




మరో సూపర్ విక్టరీ మళ్లీ కన్ఫాం సార్

## ఏపీలో టూరిజం

# సర్క్యూట్



2లో

- శ్రీశైలం, అహోబిలం, బెలూం గుహలు, యాగంటి తదితర ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి
- ఓర్వకల్లు రాక్ గార్డెను మరింత అభివృద్ధికి చర్యలు
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

## రైతాంగం అభివృద్ధిపై జగన్

# డిబేట్‌కి సిద్ధమా?

- జగన్ పాలనలో రైతులు నరకం చూశారు
- జగన్ ఆరోపణలు విచిత్రంగా ఉన్నాయి
- రైతు కష్టాన్ని దోచుకొని రాజకీయాలు చేస్తున్న జగన్
- జగన్‌కు సవాల్ విసిరిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



రైతాంగం అభివృద్ధి, వ్యయసాయ శాఖలో చేసిన సంస్కరణలు, రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా? అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైసీపీ అధినేత జగన్‌కు బుధవారం.సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఏం చేస్తుందో, రాష్ట్ర ప్రజలముందు బహిర్గతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# దేశాభివృద్ధికి కృషి చేస్తా

- ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ అవసరమే
- ప్రతీది రాజకీయం చేయొద్దని ప్రతిపక్షాలకు హితవు
- ఉపరాష్ట్రపతిగా విజయం తర్వాత సీపీ రాధాకృష్ణన్ కీలక వ్యాఖ్యలు



6లో

నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష 'ఇండియా' కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో ఆయన విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తన విజయంపై రాధాకృష్ణన్ మీడియాతో మాట్లాడారు.

# కూటమి తొలి సభ అదరహో

● సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన ప్రతి కార్యకర్తకు సిఎం ప్రత్యేక శుభాకాంక్షలు ● ప్రతిపక్షానికి హోదా లేకుండా చేసినా వారికి బుద్ధిరాలేదు ● కూటమి ప్రభుత్వం ఎప్పటికీ పేదల పక్షమే వహిస్తుంది ● పేదలను ఆదుకునేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాం ● దసరాకు కానుకగా వాహన మిత్ర ద్వారా ఆటో వారికి 15000 అందిస్తాం ● ఇచ్చిన ప్రతి మాటా నెరవేర్చుస్తున్న ఘనత కూటమిదే ● అనంతపురం సూపర్ హిట్ సభలో సిఎం చంద్రబాబు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10 : కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తరువాత నిర్వహించిన తొలి సభ అదరగొట్టిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారు. బుధవారం నగర శివారులోని శ్రీనగర్ కాలనీ పరిధిలో ఉన్న ఇంద్రప్రస్థ వద్ద ఏర్పాటుచేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర మంత్రులు అనంతపురం ఇన్చార్జి మంత్రి టీజి భరత్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరయ్యారు. వీరితోపాటు ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రభుత్వ పెద్దలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేశారు. అంచనాకు మించి పార్టీ శ్రేణులు పార్టీ అభిమానులు ప్రజల అండదండలతో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం అత్యంత విజయవంతంగా కొనసాగింది. నగర శివారులో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం మొత్తం ప్రజలతో కిక్కిరిసి పోయింది. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటుగా చుట్టు పక్కల జిల్లాలకు చెందిన భారీ ఎత్తున ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ కరువును రూపుమాపేందుకు పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని రతనాల సీమగా మార్చేందుకు ఉమ్మడిగా కృషి చేస్తున్నామని తెలియజేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ఎంతో కృషి చేస్తున్నమన్నారు. ప్రధానంగా రాష్ట్రంలోని యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న కృషి ఎనలేనిదని కొనియాడారు. రాష్ట్రం గురించి యద్భావం తద్భవతి తో ఆలోచిస్తున్నామన్నారు. ప్రధానంగా ఆరోగ్య భీమా సాకారం చేసేందుకు 25 లక్షల బీమా వర్తించి పేద ప్రజలకు అండగా నిలుస్తున్నామన్నారు. పంచాయితీ రాజు శాఖ పరిధిలో పల్లె పండుగ ద్వారా ప్రతి పల్లెకు అభివృద్ధి సంక్షేమాన్ని అందజేస్తున్నమన్నారు. నీటి తొట్లను ఏర్పాటు చేసి మూగజీవుల ఆకలిని తీరుస్తున్నామన్నారు. శాంతిభద్రతల వ్యవహారంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా బేధాలు చూడకుండా వర్గాలు చేయకుండా ముందుకు వెళ్తున్నామ న్నారు. యువతకి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన వెల్లడించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 15 నెలల కూటమిపాలనలో తొలి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ శ్రేణులకు ప్రత్యేకంగా కృతజ్ఞత అభివందనాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం స్త్రీ శక్తికి వందనం యువకిశోరానికి వందనం ప్రతి తల్లికి వందనం కార్యకర్త కష్టం త్యాగానికి వందనమంటూ ఆయన అందించిన మాటలు స్ఫూర్తిని నింపాయి. ఎన్నికల ముందు రాజమండ్రిలో సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్రంలో చేసే అభివృద్ధి గురించి వివరించినప్పుడు ప్రతిపక్ష పార్టీలు అన్ని విధాలుగా ఎద్దేవా చేశాయన్నారు. తల్లికి వందనం అమలు కాలేదని స్త్రీ శక్తి ముందుకు నడవదని యువకిశోరం వెనుకబడుతుందని అనేక విధాలుగా ఎద్దేవా చేసిన ఎలాంటి ఆటంకం కలగకుండా పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళుతున్నామని ఆయన స్పష్టం చేశారు. తల్లికి వందనం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని ఆదుకున్నామని తెలిపారు. తల్లికి వందనం పేరుతో అందిస్తున్న ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి చేదోడుగా నిలుస్తోందని తెలిపారు. రాజకీయం అంటే కేవలం పదవిని అనుభవించడం కాదని బాధ్యత కలిగిన జవాబుదారి వ్యవహారంతో ప్రభుత్వాన్ని నడపడం అంటూ స్పష్టం చేశామన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని స్పష్టం చేశారు ఇచ్చిన హామీలను సూపర్ హిట్ చేశామని చేసిన సూపర్ హిట్ కార్యక్రమాన్ని ప్రజలకు చెప్పడానికే వచ్చామని స్పష్టం చేశారు. సంక్షేమం అంటే పేదల జీవితాలు మారాలి అని నమ్మిన సిద్ధాంతంతో ముందుకు వెళుతున్నామన్నారు. 2024 ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు 94% స్ట్రైట్ రేట్ తో తాము రాష్ట్రంలో అధికారంలోకి వచ్చామన్నారు. ప్రతిపక్షానికి హోదా లేకుండా చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు అవినీతితో అశాంతి నెలకొల్పారని తెలియజేశారు. 15 నెలలుగా అనేక సవాళ్లను అధిగమిస్తున్నామని పథకాలను మారుస్తున్నామన్నారు సూపర్ సిక్స్ కు సూపర్ హిట్ చేసి మాటను నిలబెట్టుకున్నామన్నారు. సూపర్ సిక్స్ అంటే అవహేళన చేశారు కదలదన్నారు వెలగదన్నారు నిజం చేశారు లేదా అని ప్రశ్నించారు కోట్ల మంది లబ్ధి పొందారా లేదా అని ప్రజలను ఆయన ప్రశ్నించారు. కుటుంబ స్థితిగతులను మార్చేది సంక్షేమ పథకాలని 67 లక్షల మందికి తాము పథకాలను అందించి ఆదుకున్నామన్నారు. తల్లికి వందనం బంగారు భవిష్యత్తుకు ఇది పెట్టుబడిగా భావించాలన్నారు తల్లికి వందనం సూపర్ హిట్ చేశామని తెలియజేశారు. ఆడబిడ్డల సంతోషమే ఈ ప్రభుత్వ సంతోషమని భావించి స్త్రీ శక్తి పథకాన్ని అందించి రాష్ట్రం మొత్తం మహిళలను తిరిగే స్వేచ్ఛను అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఐదు కోట్ల మంది స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సును సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్ తో ముందుకు వెళుతుందన్నారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులను ఆదుకున్నామని తెలిపారు మూడు విడుదలలో 20వేల రూపాయలను అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమికి రైతే రాజు అని స్పష్టం చేశారు. 47 లక్షల మంది రైతులకు 3173 కోట్ల రూపాయలను జమా చేసామన్నారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ను రైతులకు అందించామన్నారు. ఏ రైతుకు యూరియా కొరత లేకుండా చేస్తున్నామని స్పష్టం చేశారు. అవసరం మేరకు యూరియాను వాడుకోవాలన్నారు. దీపం పథకం వంటింటి కష్టాలు తీరుస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటివరకు 174 కోట్ల రూపాయలను 2.45 కోట్ల సిలిండర్లను అందించామన్నారు దీపం టు పథకం అత్యంత విజయవంతం అయ్యిందని స్పష్టం చేశారు. యువతకు యువకిశోరాలను కొండలైన బద్దలగొడతామన్నారు ఇచ్చిన హామీల మేరకు 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని తొలి సంతకం ద్వారా 16347 డిఎస్సి పోస్టులను భర్తీ చేశామన్నారు లక్ష మందికి నైపుణ్య శిక్షణ అందించి వారిని ఆదుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వం 10 లక్షల కోట్లు అప్పుగా ఇచ్చిపోతే తాము 10 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చామని తెలిపారు. యువత భవిష్యత్తును బంగారు భవిష్యత్తుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం యువగలం ద్వారా సూపర్ హిట్ నువ్వు సాధించామన్నారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దుకోవాలని పేదరికం పూర్తిగా తగ్గించాలని ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దుతున్నా మన్నారు. రాష్ట్రంలోని లక్ష మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో 64 లక్షల మందికి పెన్షన్లను అందిస్తున్నామని ఇప్పటివరకు 45 వేల కోట్ల రూపాయలను వారికి అందించామన్నారు. అన్న క్యాంటీన్ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 244 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు ఐదు కోట్ల 60 లక్షల మందికి కడుపు నింపామన్నారు అన్న క్యాంటీన్లు గత ప్రభుత్వంలో పూర్తిగా మూసేశారని దీంతో వారి కడుపు కొట్టిందన్నారు కూటమి ప్రభుత్వం అందరి ప్రభుత్వం అని పేదల కష్టాలు తెలుసుకొని వారికి అండగా నిలుస్తోందన్నారు. వచ్చే దసరా నుంచి ఆటో వారికి ప్రత్యేకంగా వాహన మిత్ర ద్వారా 15 వేల రూపాయలను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఇచ్చిన హామీల మేరకు పూర్తి చేయడమే తమ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. దసరా కానుకగా వారికి అందిస్తున్నామని తెలియజేశారు. ఎన్నికల్లో చెప్పాం ఎన్ని కష్టాలు ఉన్నా చేస్తామన్నారు. పేదవారిపై ఉండే ప్రేమను చాటుకుంటూ ఉందని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా వచ్చే దసరా నుంచి పన్నులన్నింటినీ తగ్గిస్తోందని అనేక వస్తువులు సామాన్యులకు అందుబాటులోకి వస్తాయన్నారు. అనంతపురం జిల్లా అంటే ప్రధానంగా గుర్తుకు వచ్చేది బీసీ సోదరులని తెలుగుదేశం పార్టీకి బీసీలే అండగా ఉంటారన్నారు. వారికోసం ప్రత్యేకంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయమే తమ ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఆయన తెలియజేశారు. జిల్లాలో మాదిగలు అధికంగా ఉన్నారని వారి కోసం ప్రత్యేకంగా వర్గీకరణ బిల్లుకు తాము ఆమోదం తెలిపామన్నారు. సామాజిక న్యాయమే తమ ప్రభుత్వం యొక్క ప్రధాన న్యాయమని ఆయన తెలియజేశారు. డబుల్ ఇంజిన్ అంటే డబుల్ డిజిట్ గ్రోత్ అని చూపించామని తెలియ జేశారు. ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా సంపదను సృష్టించి పేదలకు పంచుతామని ఆనాడు స్పష్టం చేశామని నేడు చేసి చూపిస్తున్నామన్నారు. సిద్ధం సిద్ధం అన్నారు చర్చకు సిద్ధమా అసెంబ్లీకి రండి సిద్ధమ అని సవాలు విసిరారు. కేవలం రప్ప రప్ప అంటూ రంకెలు వేస్తున్నారు. సిపిఎం పవన్ కళ్యాణ్ రప్ప రప్ప అంటే ముర్చుకు కూర్చున్నారని తెలిపారు. ఆడబిడ్డలను అవహేళన చేస్తే తమ పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉంటారన్నారు. ఉప ఎన్నికలలో రప్ప రప్ప అన్నవారికి రెండు తీశారన్నారు. వైయస్సార్సీపీ ది ధృతరాష్ట్ర కౌగిలి అని మండిపడ్డారు గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో ధృతరాష్ట్ర పాలన కొనసాగిందని ప్రస్తుతం రాష్ట్రంలో రామరాజ్య పాలన కొనసాగుతోందన్నారు. రాయలసీమ ప్రాంతంలోని 52 సీట్లకు ప్రస్తుతం 45 సీట్లు అందించారని రానున్న ఎన్నికలలో 52 సీట్లకు 52 కూటమి ప్రభుత్వానికి అందించాలని స్పష్టం చేశారు. అనంత అభివృద్ధికి బ్లూ ప్రింట్ తయారు చేశామని ఆ దిశగా ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. రాయలసీమ ప్రాంతంలో శాశ్వతంగా కరువును నివారించేందుకు పెద్ద ఎత్తున ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. ఎవరు అడ్డు వచ్చినా ఎన్ని అడ్డంకులు సృష్టించిన సీమ అభివృద్ధికి ఎవరు అడ్డు కాదని సీమాభివృద్ధి ఆగదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంలోని పెద్దల లక్ష్యం ఒకటేనని తమ రాజ్యాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్నామన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అన్ని విధాలుగా అండగా ఉన్నారని ఆయన నేతృత్వంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ముందుకు సాగుతోంది అన్నారు. కూటమి ప్రభుత్వం కలిసి ఉంటేనే మన అందరి బలం ఉంటుందని రానున్న ఎన్నికలలో కూడా కూటమి కలిసి పోటీ చేస్తుందన్నారు. సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదని కామన్ మ్యాన్ అని భావిస్తున్నానన్నారు.





## ఏపీలో టూరిజం సర్క్యూట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కర్నూలు జిల్లా ఓర్వకల్లులో సహజ సిద్ధంగా ఏర్పడ్డ ప్రఖ్యాత రాక్ గార్డెన్ అద్భుత ప్రకృతి సౌందర్యానికి ఆలవాలంగా నిలుస్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారి సహాయార్థం మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటైన మానిటరింగ్ కోసం విజయవాడ కంట్రోల్ రూమ్ కు వెళ్లాలన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురం నుండి విజయవాడ వస్తూ మార్గమధ్యలో కర్నూలు చేరుకున్న మంత్రి దుర్గేష్ ఫ్లైట్ కు సమయం ఉండటంతో సమీపంలోని ఓర్వకల్లు రాక్ గార్డెన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రాక్ గార్డెన్ ను కలియ తిరిగారు. హరిత రిసార్ట్స్ ను, హరిత రెస్టారెంట్ ను పరిశీలించారు. అక్కడి అధికారులతో, సిబ్బందితో వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏపీలో ప్రధానంగా కర్నూలు పరిసర ప్రాంతాల్లో ముఖ్యమైన పర్యాటక ప్రదేశాల్లో రాక్ గార్డెన్ ఒకటని అన్నారు. ఇక్కడ సహస సిద్ధమైన కొండల మధ్య ఉన్న రాతివనం, చెరువు, లక్షల ఏళ్ల క్రితం ఏర్పడ్డ వివిధ ఆకృతులతో కూడిన రాళ్లు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయన్నారు. ఓర్వకల్లులో హరిత రిసార్ట్స్ అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. ఇక్కడి సహజ సిద్ధ నిర్మాణాలు, కట్టడాలు రాష్ట్ర గొప్పతనాన్ని చాటి చెబుతున్నాయన్నారు. ఓర్వకల్ ఎయిర్ పోర్టుతో స్థానిక పర్యాటక ప్రదేశాలకు అనుసంధానం పెరిగిందన్నారు. ప్రపంచ పర్యాటకులు సైతం ఓర్వకల్లు రాక్ గార్డెన్ సందర్శించేలా అభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. కర్నూలు, నంద్యాల జిల్లాలోని శ్రీశైలం, అహోబిలం, బెలూం గుహలు, యాగంటి తదితర ప్రదేశాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామన్నారు. స్థానికంగా బాహుబలి, డాకు మహారాజ్ తదితర సినిమా షూటింగ్ లు జరిగాయని, రాబోయే రోజుల్లో రాక్ గార్డెన్ లో మరిన్ని షూటింగ్ లు జరుగుతాయని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు చొరవతో, కేంద్ర సహకారంతో ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకానుందని తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను రక్షించేందుకు ఇప్పటికే ఏపీ ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. నేపాల్ లో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో తెలుగువారికి అండగా నిలవాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించినట్లు తెలిపారు. తెలుగు ప్రజల భద్రత తమకు ముఖ్యమన్న మంత్రి దుర్గేష్ తెలుగు ప్రజలను వీలైనంత త్వరగా సురక్షితంగా ఏపీకి తీసుకురావడానికి అవసరమైన రక్షణ, సహాయ కార్యకలాపాలను మంత్రి లోకేష్ తో కలిసి సమన్వయం చేస్తాను అని ఈ సందర్భంగా వెల్లడించారు.

## రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తి!



అనంతపురం ఏపి బ్యూరో ప్రతినిధి : కూటమి పాలనలో సూపర్ సిక్స్ కాదు.. అనేక సిక్సర్లు కొట్టామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' సభలో ఆయన ప్రసంగించారు. ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు కోసం కేంద్రం భారీగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పోలవరం ప్రాజెక్టు రెండేళ్లలో పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రూ.9 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సెమీ కండక్టర్ హబ్‌గా మారుతుందన్నారు.

## డిప్యూటీ సీఎం ఫొటో ఏర్పాటుపై నిషేధం లేదు



విజయవాడ బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ప్రదర్శనపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని రాష్ట్ర హైకోర్టు బుధవారం కొట్టివేసింది. డిప్యూటీ సీఎం చిత్రపటాల ఏర్పాటు చట్టవ్యతిరేకమని అభ్యర్థకుడు చేసిన వాదనలను ధర్మాసనం ఖండించింది. ఈ అంశంపై విచారణ చేపట్టిన ధర్మాసనం స్పష్టం చేస్తూ, రాజకీయ ప్రయోజనాల కోసమే వ్యాజ్యం దాఖలైందని అభిప్రాయపడింది. వివరాల్లోకి వెళితే, విశాఖపట్నానికి చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి వై. కొండలరావు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ప్రభుత్వ అధికారిక కార్యాలయాల్లో చట్టబద్ధమైన అనుమతులు లేకుండా పవన్ కళ్యాణ్ ఫోటోలను ప్రదర్శించడం సరికాదని ఆయన వాదించారు. ఇంకా, రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో విధానం రూపొందించే వరకు ఈ చిత్రపటాలను తొలగించాలని, తదుపరి ఆదేశాలు ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. ఈ వ్యాజ్యంలో ప్రధాన ప్రతివాదులుగా ప్రధాన కార్యదర్శి (సాధారణ పరిపాలనశాఖ), సహాయ కార్యదర్శి, సమాచార పౌరసంబంధాలశాఖ డైరెక్టర్ మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా చేర్చారు. ఈ కేసు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మరియు జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనానికి ముందుకు వచ్చింది. వాదనలు విన్న ధర్మాసనం స్పందిస్తూ.."డిప్యూటీ సీఎం ఫొటో ఏర్పాటు చేయకూడదన్న నిషేధం ఎక్కడ ఉంది?" అని ప్రశ్నించింది. ప్రజాహిత వ్యాజ్యాల పేరుతో రాజకీయ అజెండాలను ముందుకు తెచ్చే ప్రయత్నాలు హైకోర్టు సహించదని స్పష్టం చేసింది. ఇలాంటి వ్యాజ్యాలు సమాజానికి మేలు చేసేలా ఉండాలని సూచించింది. కేవలం రాజకీయ కారణాలతో, వ్యక్తిగత అభిప్రాయాలతో కోర్టు సమయాన్ని వృథా చేయడం సరికాదని పేర్కొంది. ఈ తీర్పుతో, పవన్ కళ్యాణ్ ఫొటోలను అధికారికంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించడం అక్రమం కాదన్న స్పష్టత లభించింది. ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు, తద్వారా తీర్పు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా, అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా విమర్శలు చేసే విపక్షాలు ఈ అంశాన్ని ముందుకు తీసుకువచ్చినప్పటికీ, కోర్టు రాజకీయ లక్ష్యాలతో జరిగే వ్యాజ్యాలను ఉపేక్షించబోదని ఈ తీర్పు మరోసారి తెలియజేసింది.

# నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని రక్షిస్తాం

● వ్యక్తిగతంగా 24 గంటలూ పర్యవేక్షిస్తున్న మంత్రి లోకేశ్ ● నేపాల్‌లో చిక్కుకున్న 215 మందికి పైగా ఏపీ నివాసితులు ● అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రతి రెండు గంటలకు సమీక్షలు ● ఖాట్మండ్ విమానాశ్రయం మూతతో తప్పని పడిగాపులు ● ఏరోడ్రమ్ తెరవగానే చార్టర్డ్ విమానాలు తరలించేలా చర్యలు ● భారత సరిహద్దుల వద్ద ప్రత్యామ్నాయాలపై నా పరిశీలన



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కొనసాగుతున్న అశాంతి మధ్య నేపాల్ లో చిక్కుకున్న తెలుగు పౌరులను తిరిగి తీసుకురావడానికి రెస్క్యూ కార్యకలాపాలకు ఐటీ మానవ వనరుల అభివృద్ధి మంత్రి నారా లోకేష్ ప్రత్యక్ష బాధ్యత తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలోని రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ కంట్రోల్ రూమ్ నుండి, లోకేష్ ఢిల్లీలోని భవన్, విదేశాంగ మంత్రిత్వ శాఖ మరియు పౌర విమానయాన అధికారులతో సమన్వయంతో ప్రయత్నాలకు నాయ కత్వం వహిస్తు న్నారు. 215 మందికి పైగా ఆంధ్రప్రదేశ్ నివాసితులు నేపాల్‌లో చిక్కుకున్నారని, అనేక ప్రదేశాలలో ఉన్నారని నివేదికలు సూచిస్తున్నాయి: చైనా సరిహద్దుకు సమీపం లోని పింగల్‌స్థాన్‌లో 90 మంది, పశుపతిలో 55 మంది, బఫల్‌లో 27 మంది, సిమికోట్‌లో 12 మంది. పరిస్థితులు అనుకూలించిన తర్వాత తరలింపును త్వరగా అమలు చేయడానికి వీలుగా పేర్లు, స్వస్థలాలు మరియు సంప్రదింపు వివరాల యొక్క ఖచ్చితమైన జాబితాల అవసరాన్ని నొక్కి చెబుతూ, లోకేష్ ప్రతి రెండు గంటలకు రియల్ టైమ్ అప్డేట్ కు ఆదేశించారు. మంత్రి వ్యక్తిగతంగా అనేక మంది చిక్కుకుపోయిన పౌరులతో మాట్లాడారు. వారిలో పోఖారాలో తన వస్తువులు ఎలా ధ్వంసమయ్యాయో పంచుకున్న వైజాగ్‌కు చెందిన సూర్య ప్రభ. ఖాట్మండులో తనతో పాటు 81 మందికి ఆహారం తక్కువగా ఉందని, నీరు అందుబాటులో ఉందని నివేదించిన విజయనగరం నుండి మురళి. మరియు సిమికోట్ సమీపంలోని అప్పారావు తన బృందం డార్మిటరీలో సురక్షితంగా ఉందని కానీ విమానాశ్రయం మూసివేత కారణంగా సేవలు నిలిపివేయబడ్డాయని చెప్పారు. అందరికీ లోకేష్ ఇలా హామీ ఇచ్చారు: "దయచేసి ఇంట్లోనే ఉండండి, మీ ఫోన్ బ్యాటరీలను జాగ్రత్తగా చూసుకోండి మరియు భయపడవద్దు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీతో ఉంది. మరియు మేము మిమ్మల్ని ఇంటికి తిరిగి తీసుకువస్తాము." పత్రాలు పోగొట్టుకున్న వారికి తాత్కాలిక పాస్‌పోర్ట్‌లు జారీ చేయడం ఖాట్మండు విమానాశ్రయం తిరిగి తెరిచిన తర్వాత విశాఖపట్నం లేదా విజయవాడకు విమానాలను ఏర్పాటు చేయడం లేదా అవసరమైతే లక్నో మరియు వారణాసి ద్వారా సరిహద్దు క్రాసింగ్‌లను ఉపయోగించడం వంటి ప్రతి పరిస్థితికి సిద్ధంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రతి పౌరుడిని ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే కాకుండా స్థానిక కలెక్టర్ల సమన్వయంతో సురక్షితంగా వారి జిల్లాలకు స్వస్థలాలకు తిరిగి పంపాలని ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ఆదేశించారని ఆయన నొక్కి చెప్పారు. సమాచారం పొందడానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ (9818395787) ప్రారంభించబడింది, అయితే ఏపీ భవన్ వివరాలను సేకరించి పౌరులను ఎప్పటికప్పుడు సంప్రదిస్తూనే ఉంది. పారదర్శకత మరియు ప్రజల విశ్వాసాన్ని కాపాడుకోవడానికి మంత్రి గంటకోసారి మీడియా సమావేశాలకు కూడా ఆదేశించారు. "ఇది సున్నితమైన పరిస్థితి," అని లోకేష్ అన్నారు, "కానీ మేము దీనిని నిమిష నిమిషానికి పర్యవేక్షిస్తున్నామని ప్రతి తెలుగు వ్యక్తిని తిరిగి తీసుకురావడం మా బాధ్యతనుండి స్పష్టం చేశారు.

# ఆర్థికంగా ఇబ్బంది ఉన్నా అభివృద్ధి ఆగదు

● త్వరలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల ఆరోగ్య భీమా అందించనున్నాం ● సూపర్ హిట్ సభలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ● ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం ● ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పాలన సాగుతోంది ● సూపర్ హిట్ సభలో మంత్రులు, శాసన సభ్యుల హర్షాతిరేకాలు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 10 : సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోత్సవ సభను ఉద్దేశించి ప్రసంగించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అని పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 1005 కోట్లతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం అని ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం,అని రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం అని యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయి అని స్పష్టం చేశారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ఒకవైపు అభివృద్ధిని, మరోవైపు సంక్షేమాన్ని సమన్వయంతో నడిపిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ఏకైక ప్రభుత్వంగా సగర్వంగా చెప్పుకుంటున్నాము అని అభివృద్ధిని లక్ష్యంగా, సంక్షేమాన్ని ప్రాణంగా భావిస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఇచ్చిన హామీలను నెరవేర్చి ఈ విజయోత్సవ సభను జరుపుకుంటున్నాము అని గర్వంగా చెప్పారు. సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ ద్వారా అనంతపురం పేరు దేశవ్యాప్తంగా మారు మ్రోగిందని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంత పురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యే దగ్గుపాటి ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా కలిశారు. అనంతపురం నగరానికి ప్రత్యేక హెలికాప్టర్ లో వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత సభ వేదికపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లను సత్కరించారు. వేదికపై ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమే దక్కుతుందని అన్నారు. సూపర్ సిక్స్.. సూపర్ హిట్ బహిరంగ సభలో, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ ,కూటమీ ప్రభుత్వంలోనే రోడ్లు అభివృద్ధి- అని అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. కూటమీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గుంతల రోడ్లు మరమ్మత్తులకు రూ.900 కోట్లు విడుదల చేసింది అని రాష్ట్రంలో అనేక హైవే రోడ్లు సైతం అభివృద్ధి చేసింది అని సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ అనంతపురంలో నిర్వహించడం చాలా ఆనందకరం అని అన్నారు. ఇలాంటి శుభసమయంలో 15 నెలల్లోనే 85 శాతం హామీలను అమలు చేసి చూపించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబుని గర్వంగా చెప్పుకుంటున్నాం అని, రాయల సీమలో వెనకబాటు తనాన్ని, కరువును తరిమి కొట్టిన నాయకుడు చంద్రబాబు గారు అని రాయలసీమల మూడున్నర దశాబ్దాల పాటు వైఎస్ఆర్ ఫ్యాక్షన్ ను ప్రోత్సహించి రాయలసీమ ప్రజలను కేవలం ఓట్ల కోసం ఉపయోగించుకున్నాడు అని మండి పడ్డారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అన్నదాతకు యువతకు స్త్రీ శక్తులకు ప్రత్యేకంగా కృతజ్ఞత అభివందనాలు తెలియజేశారు. ఈ సభ ఓట్ల కోసం ఎన్నికల కోసం కాదని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వందని తెలియజేసేందుకు సభను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రాన్ని చిత్తశుద్ధితో ముందుకు నడిపేందుకు అన్ని వర్గాల వారికి సంక్షేమాన్ని అందించే దిశగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆరోగ్య భీమా ద్వారా ప్రతి ఒక్కరికి వైద్యాన్ని అందించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలియజేశారు. 25 లక్షల ఆరోగ్య భీమా ద్వారా ప్రతి కుటుంబానికి ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు. 25 లక్షల వరకు ఆరోగ్య భీమాను రాష్ట్ర ప్రజలందరికీ ఉచితంగా అందించేందుకు నిర్ణయం తీసుకొని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది అన్నారు. ఫేక్ ప్రచారాలతో దుష్ప్రచారం చేస్తున్న ఫేక్ వారిని నమ్మవద్దని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇద్దరి సహకారంతో అనంతపురం జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎంతో కృషి చేస్తున్నామని అహుడా చైర్మన్ టిసి వరుణ్ తెలిపారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఎంఐజి లేఔట్లను కేవలం లేఅవుట్లు గానే మార్చారని వాటిలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లేఅవుట్ల స్థితిగతులనే పూర్తిగా మార్చేస్తున్నామని తెలిపారు.



"జీవితంలో ఏదీ భయపడాల్సిన అవసరం లేదు, దానిని అర్థం చేసుకోవడానికి మాత్రమే. ఇప్పుడు మనం తక్కువ భయపడేలా మరింత అర్థం చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది."
- మేరీ క్యూరీ



"మీరు తీసుకోగల అతిపెద్ద సాహసం మీ కలల జీవితాన్ని గడపడం."
- ఓప్రా విన్‌ఫ్రే



"ఒక బిడ్డ, ఒక ఉపాధ్యాయుడు, ఒక పుస్తకం, ఒక పెన్ను ప్రపంచాన్ని మార్చగలవు."
- మలాలా యూసఫ్జాయ్

# రైతాంగం అభివృద్ధిపై జగన్ ఓపెన్ డిబేట్‌కి సిద్ధమా?

● జగన్ పాలనలో రైతులు నరకం చూశారు
● జగన్ ఆరోపణలు విచిత్రంగా ఉన్నాయి ● రైతు కష్టాన్ని దోచుకొని రాజకీయాలు చేస్తున్న జగన్
● ప్రజలను తప్పుదారి పట్టిస్తున్న జగన్ ● జగన్‌కు సవాల్ విసిరిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రైతాంగం అభివృద్ధి, వ్యవసాయ శాఖలో చేసిన సంస్కరణలు, రైతుల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఓపెన్ డిబేట్‌కు సిద్ధమా? అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైసీపీ అధినేత జగన్‌కు బుధవారం.సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఏం చేస్తుందో, వ్యవసాయ రంగంలో తీసుకొచ్చిన మార్పులు ఏవో రాష్ట్ర ప్రజలముందు బహిర్గతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రైతులకు మోసపూరిత వాగ్దానాలు తప్ప ఇంకేమీ ఇవ్వలేదని, మద్దతు ధరలు కోత పెట్టి, ఇన్సూరెన్స్ డబ్బులు ఆపేసి, పంటలు అమ్మకానికి రాకుండా చేసిన వైసీపీ వైఫల్యాలను ప్రజలు మరచిపోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు తోడుగా నిలబడి విత్తనాల నుంచి పంట అమ్మకాల వరకు పూర్తి సహకారం అందిస్తోందని అన్నారు. ఎరువులు, విత్తనాలు సమయానికి అందిస్తూ, పంటలకు రుణ సౌకర్యం కల్పిస్తూ, రైతు కుటుంబాలను రక్షించేలా పథకాలను అమలు చేస్తోందన్నారు. దీనిపై ధైర్యం ఉంటే జగన్ పబ్లిక్ డిబేట్‌కు రావాలని సవాల్ విసిరారు. ఎవరికి రైతుల పట్ల నిజమైన నిబద్ధతుందో ప్రజలే తీర్పు చెబుతారు అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.రైతాంగానికి ఊరట కల్పించే విధంగా అద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటూ, ఎరువుల సరఫరా, పంట కొనుగోళ్లు, మద్దతు ధరలు, రుణమాఫీ వంటి కీలక అంశాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వంపై జగన్ ఆరోపణలు చేయడం విచిత్రమని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. రైతు సంక్షేమం అంటే జగన్ కు ఏమాత్రం పట్టులేదని ఆయన పాలనలోనే స్పష్టమైందన్నారు. ఎరువుల కొరత, నల్లబజారు, కొనుగోలు కేంద్రాల వద్ద నిర్లక్ష్యం, పంట బీమా చెల్లింపులలో మోసాలు ఇవన్నీ జగన్ పాలనలోనే జరిగాయని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుల కోసం రాత్రింబవళ్ళు శ్రమిస్తుంటే, జగన్ మాత్రం ప్రతిదాన్నీ కుతంత్రం చేసి అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో మార్కెట్‌లో ధరలు పడిపోకపోయినా రూ.7,800 కోట్లు ఎక్కడికి పోయాయి? రైతులకు ఒక్క పైసా ఉపయోగం లేకుండా ఆ డబ్బు ఎవరెవరి జేబుల్లోకి వెళ్లింది? ఇవన్నీ పచ్చి అబద్ధాలు. వైసీపీ హయాంలో రైతుల ఉత్పత్తుల కొనుగోలు అనే మాటే లేదు. నిజంగా కొనుగోలు చేసి ఉంటే ఏ రైతు నుండి, ఏ పంటను, ఏ ప్రాంతంలో కొనుగోలు చేశారో కాగితాలతో చూపించగలరా? . అని మంత్రి ప్రశ్నించారు.బర్లీ పొగాకు ధర పడిపోతే రూ.271 కోట్లు వెచ్చించి 20, వేల మిలియన్ కిలోలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించి, ఇప్పటికే 16 వేల మిలియన్ కిలోలు కొనుగోలు చేసామని తెలిపారు. ఇంకా మిగిలిన 4 వేల మిలియన్ కిలోలను కూడా కొంటామని, ఇంకో 60వేల మిలియన్ కిలోలను ప్రైవేట్ వర్తకుల ద్వారా కొనుగోలు చేయించామని తెలిపారు.ఉల్లి ధరల విషయంలో మీరు మొసలి కన్నీరు కారుస్తున్నారు. మా ప్రభుత్వం మద్దతు ధరగా రూ.1200 ప్రకటించింది.. కానీ మీరు ఒకవైపు రూ.1200 మద్దతు ధర అని చెబుతారు, మరోవైపు రూ.300కే కొనుగోలు జరుగుతోందని అంటారు... అసలు మద్దతు ధర విధానం మీకు తెలుసా? అని మంత్రి జగన్ ని ప్రశ్నించారు.మద్దతు ధర కన్నా మార్కెట్ లో అమ్ముడు పోయిన వాటి విలువ తగ్గితే ఆ వ్యత్యాసాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది. మార్కెట్ లో 300 రూ ట్రేడ్ అయితే మిగతా 900రూ ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ ప్రాథమిక జ్ఞానం కూడా లేని మీరు అసలు మాజీ ముఖ్యమంత్రివేనా?" అని ఎద్దేవా చేశారు.వైసీపీ హయాంలో రైతుల ధాన్యం కొనుగోలు చేసినా డబ్బులు ఇవ్వలేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే బకాయి పడ్డ నగదును రైతులకు అందచేశామని, రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లోపే నగదు రైతుల ఖాతాల్లో జమ చేసిన విషయం జగన్ కు తెలియదా అని ప్రశ్నించారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతులనుండి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి 7కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. 2018లో మరొక సారి 9740 మంది రైతుల నుండి 3.48 లక్షల క్వింటాళ్ళ ఉల్లి కొనుగోలు చేసి 6.45 లక్షలు చెల్లించామని, 2020 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే, నామ మాత్రంగా క్వింటాకి రూ.770/-లు మద్దతు ధర ప్రకటించి, ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా, రైతులను మోసం చేసారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం క్వింటాకి రూ.1200/-లు మద్దతు ధర ప్రకటించి, ఇచ్చిన మాటకు కట్టుబడి, అదే ధరకు ఉల్లి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.కోకో ధరలు పడిపోతే 3776 మంది రైతుల నుండి కేజీకి రూ.50/- అదనంగా ఇచ్చి కొనుగోలు చేసాము.

ఇందుకు గాను 11.8 కోట్లు చెల్లించాము. తోతాపురి మామిడి ధర పడిపోతే, 51వేల మంది రైతుల నుండి 4.3 లక్షల టన్నుల మామిడి కొనుగోలు చేసి కేజీకి రూ.4/-లు చొప్పున 171 కోట్లు చెల్లించాము. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మిర్చికి క్వింటాకి రూ.11,781/-లు మార్కెట్ జోక్యపు ధరను కల్పించాము. ప్రభుత్వం నుండి హామీ లభించటంతో మార్కెట్లో మిర్చి ధర స్థిరీకరించబడి రూ.11,781/-లు కంటే అధికంగా ట్రేడ్ అయింది. దీంతో %వీ×ూ% పథకం అమలు చేయాల్సిన అవసరం రాలేదు. 2017లో మిర్చి ధరలు పడిపోతే ప్రభుత్వం 55 వేల మంది రైతులకు క్వింటాకి రూ.1500/- చొప్పున 130 కోట్లు చెల్లించాము. అదే మీ ప్రభుత్వం హయాంలో 2020 సంవత్సరంలో మార్కెట్ ధర రూ. 12 వేలు ఉంటే మద్దతు ధర రూ.7 వేలు/-లు ప్రకటించి కొనడానికి ఒక్క పైసా కూడా కేటాయించ లేదని విమర్శించారు. ఉల్లి ధర పడిపోయింది బహిరంగ మార్కెట్లో కేజీ రూ 34 ఉందని, ధనవంతులు ఉపయోగించే బిగ్ బాస్కెట్ లో ధరలు కనిపిస్తున్నాయి గాని సామాన్యుడు వాడే రైతు బజార్లో ఈ రోజు ఉల్లి ధర ఎంత ఉందనేది మాట్లాడి ఉంటే ప్రజలు సంతోషించేవారు.కేంద్ర ప్రభుత్వం యూరియా వాడకాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని చెప్పటం వలన పక్క రాష్ట్రాలలో యూరియా కొరత వలన పలు రాష్ట్రాలలో ఆందోళలనలు చేయడం వలన ఏపీలో కూడా యూరియా దొరకదని భయంతో మూడు సీజన్లకు వాడాల్సిన యూరియాను ఒకే సారి రైతులు కొనుక్కోవాలి అన్న అభద్రతాభావం, యూరియా దొరకటం లేదని ఫేక్ పోటోలు పెట్టి రైతులు అదే నిజమనుకొని రబీ సీజన్ కు కావల్సిన యూరియాను ముందుగానే కొనుక్కొవాలని భయాన్ని వైసీపీ నేతలు సృష్టించారు.

ఇటీవల ఒక నెల డ్రై స్పెల్ రావడం తరువాత విస్తారంగా ఒకే సారి వర్షాలు కురవడం వలన ఆగస్ట్ నెలలో ఒకే సారి రాష్ట్ర వ్యాప్తంగా వరి పంటను వేయడంతో ఒక 10 రోజులు రైతులు యూరియా దొరకదని భయభ్రాంతులకు గురయ్యేలా వైసీపీ వారు వాతావరణాన్ని సృష్టించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రానికి రావలసిన కేటాయింపు యూరియా కంటే అధిక మొత్తంలో అదనంగా యూరియాను కేటాయించుకొని జిల్లాలకు సరఫరా చేసి రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాం.

నేటికి యూరియా కొరత తీరిపోయింది. రబీ సీజన్ కు కావల్సిన 9.3 లక్షల మెట్రిక్ టన్నులను ముందస్తుగానే సిద్ధం చేసుకోవడం జరుగుతుంది. ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలించే ఉద్దేశం కూటమి ప్రభుత్వానికి లేదు, గతంలో వైసీపీ నేతలు బ్లాక్ మార్కెట్ కు యూరియాను తరలించడంతో అందరూ అదే విధంగా వ్యవహరిస్తారని భావించడం వారి అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు. ఈ ప్రభుత్వ కాలంలో సహకార సంస్థలకు 70 % , ప్రైవేట్ వ్యాపారులకు 30 % యూరియాను కేటాయింపులు జరిపాం. గత ప్రభుత్వంలో 50-50 శాతం నిష్పత్తిలో యూరియాను పంపిణీ చేసి బ్లాక్ మార్కెట్ ను ప్రోత్సహించారని దుయ్యబట్టారు.

గత ప్రభుత్వంలో ప్రైవేట్ వ్యాపారుల దగ్గర లంచాలు తీసుకొని ఉంటారని, మీ సమయం లో కన్నా ఈ ప్రభుత్వ సమయంలోనే ఆర్ఎస్కే ల ద్వారా పిఎసిఎస్ ల ద్వారా అధికంగా ఎరువులు సప్లై చేసామన్న విషయాన్ని గ్రహించి మాట్లాడితే మాట్లాడితే మాజీ సీఎం జగన్ కు గౌరవం దక్కేది అని అన్నారు. పంట నష్టం వస్తే సీజన్ లోపే ఇన్సూరెన్స్ ద్వారా నష్టపరిహారం ఇప్పించడం జరిగిందని మాట్లాడుతున్నారు ఈ రోజు క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో ఇన్ని అస్తవ్యస్తమైనటువంటి పరిస్థితులు వచ్చాయంటే మీరు తీసుకున్నటువంటి నిర్ణయాలే కారణం. 2019 తర్వాత ఏ ఒక్క సీజన్లో కూడా రబీకి ఇన్సూరెన్స్ ను రాష్ట్ర ప్రభుత్వమే కడతాం అని చెప్పి ఏమీ కట్టలేదు. 2022-23 తరువాత ఖరీఫ్ సీజన్ తరువాత రైతులను మోసం చేశారు. అన్నదాత సుఖీభవ పథకానికి 7 లక్షల మందిని తగ్గించాం అని అంటున్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి అన్నదా సుఖీభవ ద్వారా నగదును అందచేశాం. మిగిలిన వారికి తిరిగి ఇచ్చేందుకు ప్రక్రియ కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి రాని కౌలు రైతులు, ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం 20 వేలు అందచేస్తుదన్న విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు.రాష్ట్రంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలిస్తున్న యూరియాను కట్టడి చేసి, నిందితులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తున్నామని... ఆయా చిత్రాలను తన సొంత పత్రికలో వేసుకొని ప్రభుత్వంపై బురదచల్లే ప్రయత్నం చేయడం విచిత్రంగా ఉందన్నారు.

సీఎం చంద్రబాబు పారదర్శకంగా ఎరువులు పంపిణీ జరిగేలా చర్యలు చేపడుతుంటే అబద్ధపు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవడం జగన్ వంకర బుద్ధికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. వైసీపీ నేతలు నిన్న చేపట్టిన అన్నదాత పోరులో రైతులే లేరని, రైతులు జగన్ ను, వైసీపీ ని మర్చిపోయారని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం ఎక్కడుందని, ఎవరైనా ఏ విషయంపైనా ప్రశ్నిస్తే వారిపై తప్పుడు కేసులు బనాయించి జైల్లో వేయడం, లేదా విచక్షణారహితంగా దాడులు చేయడం ఆ కారణంచే ఎవరు బయటకు వచ్చి వారి గొంతును వినిపించుకునే వారు కాదని, నేడు స్వేచ్ఛగా ప్రజలు జీవిస్తున్నారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు తూచా తప్పకుండా అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వ పాలనను చూసి తట్టుకోలేక కుళ్లి కుళ్లి ఏడుస్తున్న జగన్ హంద్రీ-నీవా కాలువలో దూకితే వైపీపీ కి మోక్షం లభిస్తుందని అన్నారు.

# టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ బాధ్యతల స్వీకరణ

● రెండోసారి అవకాశం బాధ్యతను పెంచింది ● రంగనాయకుల మండపంలో నూతన ఈఓకు వేదాశీర్వచనం

క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్: టీటీడీ ఈవోగా రెండోసారి అవకాశం రావడంతో తనకు మరింత బాధ్యత పెరిగిందని అనిల్ కుమార్ సింఘాల్ అన్నారు. టీటీడీ ఈవోగా బుధవారం తిరుమల శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ పూర్వపు ఈవో శ్రీ శ్యామలరావు నుండి ఆయన బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన శ్రీవారి ఆలయంలో టీటీడీ బోర్డు మెంబెర్ సెక్రటరీ ఎక్స్ ఆఫీసియో గా కూడా ప్రమాణం చేశారు. వీరితో టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి ప్రమాణం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు నూతన ఈఓ కు వేదాశీర్వచనం చేశారు. ఆ తర్వాత అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి ఈవోకు శ్రీవారి ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. అనంతరం ఈవో ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు స్వీకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాన్నారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటిసారి మే 2017 నుంచి అక్టోబర్ 2020 వరకు %-% మూడు సంవత్సరాలు నాలుగు నెలలు సేవలందించే అవకాశం వచ్చిందని చెప్పారు. గత సంవత్సరం నుండి లడ్డు, అన్నప్రసాదాల క్వాలిటీ మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. భక్తుల నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి సేవల నాణ్యతను పెంచేందుకు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. నిన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి సలహాలు తీసుకోవడం జరిగిందన్నారు. దేవాలయ పవిత్రతను కాపాడేందుకు, సాధారణ భక్తులకు న్యాయం చేసేందుకు టెక్నాలజీ వినియోగంపై దృష్టి పెడతామని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల్లో కూడా వెంకటేశ్వరస్వామి దేవాలయాలు నిర్మించే ఆలోచన చేస్తున్నామని చెప్పారు. టీటీడీ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో రాత్రింబవళ్లు కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేస్తున్నారని తెలిపారు. శ్రీవారి సేవకుల సేవలు మరింత విస్తరించే దిశగా ఆలోచన చేస్తున్నామనీ, ప్రపంచమంతా ఉన్న భక్తుల సూచనలు స్వీకరించి టీటీడీ సేవలు మెరుగుపరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, ప్రశాంతి, సోమన్నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు. టీటీడీ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ ఈవో. టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడును టీటీడీ ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈవోను చైర్మన్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రకాష్



రెడ్డి, శ్రీ నరేష్ పాల్గొన్నారు. టీటీడీ ఈవోగా పని చేసి బదిలీపై వెళ్లిన టీటీడీ పూర్వపు ఈవో జె.శ్యామలరావు తనకు విధి నిర్వహణలో సహకరించిన టీటీడీ అధికారులు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 14 నెలల కాలంలో తిరుమలలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని చెప్పారు. వచ్చే 25 ఏళ్ల పాటు స్వామివారి అన్న ప్రసాదం, లడ్డూ ప్రసాదం నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# నేపాల్‌లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకొస్తాం

● ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ● యువనేత లోకేష్ సారథ్యంలో మంత్రులు, అధికారుల సమన్వయంతో రెస్క్యూ ఆపరేషన్ ● కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రాతినిధి : నేపాల్లో కొనసాగుతున్న అశాంతి, అలజడుల మధ్య చిక్కుకున్న తెలుగు పౌరులను తిరిగి స్వస్థలాలకు తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం శక్తి వంచనలేకుండా పనిచేస్తుందని రాష్ట్ర యం ఎస్ యం ఈ, సెర్ప్, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. యువనేత నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్ర సచివాలయంలోని రియల్-టైమ్ గవర్నెన్స్ సొసైటీ కంట్రోల్ రూమ్, ఢిల్లీలోని ఏపీ భవన్, విదేశాంగ మంత్రిత్వ శాఖ మరియు పౌర విమానయాన అధికారులతో సమన్వయం చేసుకుంటూ రెస్క్యూ ప్రయత్నాలలో ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి శ్రీనివాస్ రాష్ట్ర హోం, పర్యాటక శాఖ మంత్రులతోపాటు భాగస్వాములు అవుతున్నారు.ఇప్పటివరకు ఉన్న సమాచారం మేరకు సుమారు మూడు వందల మందికి పైగా ఆంధ్రప్రదేశ్ నివాసితులు నేపాల్లో అనేక ప్రదేశాలలో చిక్కుకున్నారన్న సమాచారం ఉందని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. చైనా సరిహద్దుకు సమీపంలోని పింగల్నాన్లో 90 మంది, పశుపతిలో 55 మంది, బఫల్లో 27 మంది, సిమికోట్లో 12 మంది ఉన్నట్లు తెలిసిందన్నారు. పరిస్థితులు అనుకూలించిన తర్వాత వారిని స్వస్థలాలకు తరలించేందుకు వీలుగా వారి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరిస్తున్నామని ఆయన అన్నారు. ప్రతి రెండు గంటలకు రియల్ టైమ్ అప్డేట్ తో తాము సమాచారాన్ని తీసుకుంటున్నామని తెలిపారు. అక్కడ చిక్కుకున్న వారందరూ "దయచేసి ఇంట్లోనే ఉండాలని, ఫోన్ బ్యాటరీలను జాగ్రత్తగా చూసుకోని ఫోన్ కాల్ కు అందుబాటులో ఉండాలని సూచించామని అన్నారు. అక్కడ చిక్కుకు పోయినవారు, వారి కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందరినీ తమ స్వస్థలాలలోని ఇళ్ళకు తిరిగి తీసుకువస్తామని భరోసా ఇచ్చారు. నేపాల్ లో చిక్కుకున్న వారితో ఎప్పటి కప్పుడు సంప్రదిస్తూ క్షేమసమాచారాన్ని తెలుసుకుంటూ పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపడతామని తెలిపారు. పత్రాలు పోగొట్టుకున్న వారికి తాత్కాలిక పాస్పోర్టు జారీ చేసి ఖాట్మండు విమానాశ్రయం తిరిగి తెరిచిన తర్వాత విశాఖపట్నం లేదా విజయవాడ కు విమానాలను ఏర్పాటు చేయడం లేదా అవసరమైతే లక్నో మరియు వారణాసి ద్వారా సరిహద్దు క్రాసింగ్ లను ఉపయోగించడం వంటి ఎటువంటి పరిస్థితి కైనా సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించామని, ప్రతి పౌరుడిని ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే కాకుండా స్థానిక కలెక్టర్ల సమన్వయంతో సురక్షితంగా వారి జిల్లాలలోని స్వస్థలాలకు తిరిగి పంపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని మంత్రి శ్రీనివాస్ చెప్పారు.వారి కుటుంబాలు సమాచారం పొందడానికి ప్రత్యేక హెల్ప్లైన్ (9818395787) ప్రారంభించబడిందని, ఏపీ భవన్ నుంచి వివరాలను సేకరించి పౌరులను ఎప్పటికప్పుడు సంప్రదిస్తూనే ఉన్నామని తెలిపారు. సున్నితమైన ఈ పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని మంత్రులు, అధికారుల కమిటీ అనుక్షణం పర్యవేక్షిస్తున్నామని ప్రతి తెలుగు వ్యక్తిని తిరిగి తీసుకురావడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

# ఫలించిన మంత్రి నారా లోకేష్ కృషి...

● తొలివిడతగా బీహార్ బార్డర్కు 22మంది తరలింపు ● రేపు నేపాల్ బాధితుల తరలింపునకు రంగం సిద్ధంలి ఖాట్మాండూ నుంచి ప్రత్యేక విమానాల ఏర్పాటు ● నేపాల్ బాధితులకు మంత్రి నారా లోకేష్ భరోసా!
● సిఎస్, ఉన్నతాధికారులతో ఆర్టీజిఎస్‌లో సమీక్ష ● ఎపి భవన్ అధికారులతో మంత్రి లోకేష్ వీడియో కాన్ఫరెన్స్

అమరావతి: నేపాల్ లో చిక్కుకున్న తెలుగుపౌరులను తరలించేందుకు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ఉదయం నుంచి చేసిన ప్రయత్నాలు ఫలించాయి. నేపాల్ లోని 12 ప్రదేశాల్లో చిక్కుకున్న 217మందిని సురక్షితంగా రాష్ట్రానికి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. తొలివిడతగా నేపాల్ లోని హెటౌడా నుంచి 22మంది తెలుగుపౌరులను సురక్షితంగా బీహార్ బార్డర్ కు తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. మిలటరీ సాయంతో హెటౌడా నుంచి 58 కి.మీ దూరంలో ఉన్న బీహార్ బోర్డర్ మోతిహారికి తెలుగుపౌరులు బయలుదేరారు. బీహార్ లోని మోతిహరి నుంచి తెలుగుపౌరులను రాష్ట్రానికి తరలించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. నేపాల్ లో చిక్కుకున్న 217మందిలో 118మంది మహిళలు కాగా, 99మంది పురుషులు ఉన్నారు. విశాఖపట్నం వాసులు 42మంది, విజయనగరం 34మంది, కర్నూలుకు చెందిన వారు 22మంది కాగా, మిగిలిన వారు ఇతర జిల్లాలకు చెందిన వారు. తమను క్షేమంగా తరలిస్తున్న మంత్రి లోకేష్ కు తెలుగు ప్రజలు తెలిపారు. నేపాల్ లో చిక్కుకున్న 217మంది తెలుగు పౌరుల్లో 173మంది ఖాట్మాండూ పరిసరాల్లోని హోటళ్లలో తలదాచుకున్నారు. 22మంది హెటౌడాలో (ప్రస్తుతం వీరు మిలటరీ సాయంతో బయలుదేరారు), 10మంది ఖాట్మాండూకు సమీపంలోని పోఖ్రాలో, 12మంది సిమి కోట్ లో ఉన్నారు. లిరేపు ఖాట్మాండూ నుంచి ప్రత్యేక విమానంలి ఖాట్మాండు పరిసరాల్లో ఉన్న 173మందిని తరలించేందుకు ఇండిగో-360 విమానం రేపు ఉదయం 10గంటలకు డిల్లీ నుంచి ఖాట్మాండు చేరుకుంటుంది. నేపాల్ బాధితుల విషయం తెలుసుకున్న వెంటనే అనంతపురం పర్యటనను రద్దుచేసుకున్న లోకేష్... ఉదయం 10గంటలకే హుటాహుటిన సచివాలయానికి చేరుకున్నారు. సచివాలయం ఫస్ట్ బ్లాక్ లోని ఆర్టీజిఎస్ వార్ రూమ్ కు చేరుకున్న లోకేష్... ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ తోపాటు సీనియర్ ఐఎఎస్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మిలతో తదితరులతో సహాయ చర్యలపై చర్చించారు. బాధితుల్లో అత్యధికులు ఖాట్మాండు, పరిసరాల్లోని హోటళ్లలో ఉన్నందున ఖాట్మాండు నుంచి విశాఖపట్నానికి ప్రత్యేక




విమానాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు.. మంగళగిరికి చెందిన 8మందితో పాటు ఆ హోటల్ లో మొత్తం 40మంది తలదాచుకున్నట్లు వారు తెలిపారు. నిన్న తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు హఠాత్తుగా దాడిచేశారని, తాము ప్రాణాలు అరచేతబట్టుకొని హోటల్ కు చేరుకున్నట్లు వారు చెప్పారు. తాము ఖాట్మాండు ఎయిర్ పోర్టుకు కేవలం కిలోమీటరు దూరంలోనే ఉన్నామని తెలిపారు. భయపడవద్దని... క్షేమంగా రాష్ట్రానికి తీసుకువస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు. ఢిల్లీలోని ఎపి భవన్ సీనియర్ అధికారి అర్జా శ్రీకాంత్ తో సిఎంఓ అధికారి కార్తికేయ మిశ్రా బాధితులకు సహాయ చర్యలపై నిరంతరం సంప్రదిస్తున్నారు. మంత్రి లోకేష్ ఆదేశాలకు అనుగుణంగా ఎపిఎన్ఆర్ టి చైర్మన్ వేమూరి రవికుమార్, సిఇఓ కృష్ణమోహన్ సహాయచర్యలను సమన్వయం చేస్తున్నారు.

# దసరా నుంచి కొత్త పథకం - ఆటోమిత్ర

ఆటో డ్రైవర్లకు 15 వేల ఆర్థిక సాయం
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : రాష్ట్రంలో దసరా పండుగ నుంచి కొత్త పథకాన్ని అమలు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఆటో మిత్ర కింద ప్రతి ఆటో డ్రైవర్ కు 15వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో చెప్పాం ఎన్ని కష్టాలు వచ్చినా వాటిని తీరుస్తామని ఆయన తెలియజేశారు. ఇది పేదలపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదల పొట్ట కొట్టి అన్న క్యాంటీన్లను మూసేసింది అన్నారు.

### కనిగిరిలో ఘనంగా సూపర్ 6 - సూపర్ హిట్ విజయోత్సవ సంబరాలు




కనిగిరి మేజర్ న్యూస్ : కనిగిరిలో సూపర్ 6 - సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం వినూత్నం గా నిర్వహించారు అమరావతి గ్రౌండ్స్ లో బుధవారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు సూపర్ సిక్స్ విజయవంతం పై సంబరాలు నిర్వహించారు. ప్రత్యేకంగా ముగ్గుతో భారీ సూపర్ సిక్స్ సింబల్ వేసి మిఠాయిలు పంచుకున్నారు. ప్రధానంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం, స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల ఫ్ల కార్డులు చేతబట్టి సంబరాలు చేశారు. సీఎం చంద్రబాబు మహిళలకు సంబంధించిన ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తెలుగు మహిళలకు అన్నగా, తండ్రిగా నిలిచాడు అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లగల నాయకుడు చంద్రబాబు మాత్రమే అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనలతో రూపుదిద్దుకున్న సూపర్ 6 పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు ప్రత్యేక ఆకర్షణగా బాబు సూపర్ 6 లోగోను వినూత్న రీతిలో తీర్చిదిద్దారు ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు ప్లకార్డులు చేతబట్టి, ఆనందం వ్యక్తం చేస్తూ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ఈ విజయోత్సవ సంబరాలు చేశారు సూపర్ 6 పథకాలు - ఒక్కొక్క పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

### అనంతపురంలో "సూపర్ సిక్స్ సూపర్ హిట్" సభ బ్లాక్ బస్టర్



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి లక్ష్యం సభ విజయవంతం కృషి చేసిన నేతలందరికీ అభినందనలు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిప్యూటీ సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఏలూరి అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ బ్లాక్ బస్టర్ గా నిలిచిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బహిరంగ సభకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రజా సంక్షేమం ,అభివృద్ధి ,సంపద సృష్టే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సూపర్ సెక్స్ పథకాలన్నీ సూపర్ హిట్ అయ్యాయని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.అక్కాచెల్లెమ్మల కోసం దీపం- 2 పథకం కింద సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాలను కలిపి రైతులకు సంవత్సరానికి రూ.20,000 అందించడం ద్వారా రైతులకు అండగా నిలిచామన్నారు. తల్లికి వందనం పథకంతో ఇంట్లో ఉన్న ప్రతి విద్యార్థికి రూ.15,000 అందిస్తున్నట్లు తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించి, లక్షలాది ఆడబిడ్డలకు, కార్మిక మహిళలకు ఊరట కల్పించామన్నారు.మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు,6,100 కానిస్టేబుల్ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.రాబోయే దసరా పండుగ నుండి ఆటో సోదరులందరికీ సంవత్సరానికి రూ.15,000 అందిస్తున్నట్లు వెల్లడించారు. డిప్యూటీ సీఎం కి స్వాగతం... అనంతపురం సభలో పాల్గొనేందుకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, చీరాల ఎమ్మెల్యే ఎం.ఎం. కొండయ్యతో కలిసి హెలిప్యాడ్ వద్ద ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఘన స్వాగతం పలికారు.

# 'జె గ్యాంగ్' ఫేక్ ప్రచారం

● ప్రజలు నమ్మలేదని తెలిసినా వ్యతిరేక వ్యాఖ్యలు
● విజయోత్సవ సభకు రాకుంటే పథకాలు కట్ అంటూ వైసీపీ నేతల ఫేక్ వీడియోలు ● అచ్చంపల్లి వైకాపా నేతలే తెరలేపిన కుట్ర వీడియో చూపించిన మంత్రి లోకేశ్



విజయవాడ బ్యూరో ప్రతినిధి : అనంతపురంలో నిర్వహించిన 'సూపర్సిక్స్ - సూపర్హిట్' విజయోత్సవ సభపై 'జె గ్యాంగ్' చేసిన వ్యతిరేక ప్రచారం ఏ మాత్రం ప్రభావం చూపించలేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయోత్సవ సభకు వస్తేనే సంక్షేమ పథకాలు ఇస్తామని సమీప గ్రామాల్లో ప్రభుత్వం తరఫున చాటింపు వేయించినట్లు వైకాపా నాయకులు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు.కల్యాణదుర్గం నియోజకవర్గం కంబదూరు మండలం అచ్చంపల్లిలో వైకాపా నేతలే ఈ కుట్రకు తెరలేపి ఒక వీడియో ప్రచారం చేశారని చెప్పారు. ఈ దుష్ప్రచారంపై వాస్తవాలు ఏంటని విచారించగా అసలు విషయం బయటపడిందన్నారు. వైకాపా నేతలు వారి పార్టీకి చెందిన ఓ కార్యకర్తతో దండోరా వేయించి ఆ వీడియోని సోషల్మీడియాలో పోస్టు చేసి ప్రచారం చేసినట్లు వెల్లడైందని మంత్రి తెలిపారు. డ్వాక్రా మహిళలకు సమావేశానికి రాకపోతే జరిమానా విధిస్తారనే తప్పుడు ప్రచారం కోసం ఒక ఆడియోను సోషల్మీడియాలో పోస్టు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు చైతన్యవంతులయ్యారని, వైకాపా ఆటలు ఇక సాగవని అన్నారు.

## స్వావలంబనకు సముద్ర మార్గం!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల జపాన్ పర్యటనలో భారత్కు ఒక కొత్త ఆర్థిక, వ్యూహాత్మక మార్గం తెరిచారు. ఈ పర్యటనలో, జపాన్కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత నౌకా రవాణా సంస్థ మిత్సుయ్ ఓ.ఎస్.కె లైన్స్ భారతదేశంలోనే ఆధునిక ట్యాంకర్ నౌకలను నిర్మించేందుకు సహకరించేందుకు ముందుకొచ్చింది. ఈ ఒప్పందం ద్వారా భారత్ ఇకపై పెద్ద ట్యాంకర్లు, సముద్ర రవాణా కోసం పూర్తిగా విదేశీ దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా, స్వదేశీ నిర్మాణ శక్తిని పెంపొందించుకోనుంది. ఈ భాగస్వామ్యం కేవలం నౌకా నిర్మాణ రంగానికే కాదు బీ దేశ భద్రత, ఉపాధి సృష్టి, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక సామర్థ్య విస్తరణ, ఎగుమతుల పెరుగుదల వంటి పలు రంగాల్లో భారత్కు దీర్ఘకాల ప్రయోజనాలను అందించనుంది. జపాన్ సాంకేతిక నైపుణ్యం మరియు భారతీయ శ్రామిక శక్తి కలయికతో, "మేక్ ఇన్ ఇండియా" సముద్ర రంగంలో ఒక శక్తివంతమైన మైలురాయిని అందుకోబోతోంది. ఇది కేవలం ఒక వాణిజ్య ఒప్పందం మాత్రమే కాదు, సముద్ర మార్గంలో భారత స్వావలంబనకు దారితీసే వ్యూహాత్మక ముందడుగుగా భావించబడుతుంది.

2025 సెప్టెంబర్లో జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జపాన్ పర్యటన, భారత్%–%జపాన్ ద్వైపాక్షిక సంబంధాల్లో ఒక కీలక మలుపు. ఈ పర్యటనలో ఆర్థిక సహకారం, రక్షణ రంగ బలపరచడం, సాంకేతిక పరిజ్ఞాన మార్పిడి, మరియు సముద్ర రంగ అభివృద్ధి వంటి పలు అంశాలపై గణనీయమైన నిర్ణయాలు తీసుకున్నారు. జపాన్ ప్రధాని ఫుమియో కిషిదాతో మోదీ చర్చలు, ఇరు దేశాల మధ్య ఉన్న విశ్వాసం మరియు దీర్ఘకాల వ్యూహాత్మక దృక్పథాన్ని మరింత బలపరిచాయి. ప్రఖ్యాత నౌకా రవాణా సంస్థ మిత్సుయ్ ఓ.ఎస్.కె లైన్స్ తో ఒప్పందం ద్వారా, ఇప్పటివరకు విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పెద్ద ట్యాంకర్లు, రాబోయే కాలంలో భారతీయ షిప్యార్డులలోనే నిర్మించబడతాయి. దీని వల్ల సముద్ర రవాణా రంగంలో భారత్కు స్వావలంబన కలుగుతుందని, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నౌకా తయారీ సామర్థ్యం పెరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటివరకు భారత్ పెద్ద సామర్థ్యమున్న ట్యాంకర్ నౌకలను ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితిలో ఉంది. ఇది కేవలం ఆర్థిక పరమైన భారమే కాదు, వ్యూహాత్మకంగా కూడా దేశ భద్రతకు సవాలు. ఎందుకంటే సముద్ర రవాణా రంగంలో ఇతర దేశాలపై అధికంగా ఆధారపడటం, అత్య వసర సమయాల్లో స్వీయ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. అయితే ఎం ఓ ఎల్ భాగ స్వామ్యంతో, ఈ పరిస్థితి పూర్తిగా మారబోతోంది. భారతీయ షిప్యార్డులలోనే అంతర్జాతీయ ప్రమాణాల ట్యాంకర్లు, ఎథేన్ క్యారియర్లు, మరియు ఇతర ప్రత్యేక నౌకలను నిర్మించే సామర్థ్యం ఏర్పడుతుంది. భారతదేశం సముద్ర రవాణా రంగంలో ఇప్పటివరకు పెద్ద ట్యాంకర్లు, ప్రత్యేక నౌకలు, మరియు అధునాతన రవాణా వాహనాల కోసం ఎక్కువగా విదేశాలపై ఆధారపడింది. ఈ ఆధారిత్వం దేశానికి అనేక సవాళ్లను సృష్టించింది. ఒకవైపు, పెద్ద మొత్తంలో విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయాల్సి రావడంబీ మరోవైపు, అత్యవసర సమయాల్లో ఇతర దేశాల షిప్యార్డులు, రవాణా సంస్థల షెడ్యూల్పై ఆధారప డటం వల్ల డెలివరీ ఆలస్యం, ఖర్చులు పెరగడం వంటి సమస్యలు ఎదుర వుతున్నాయి. ఎం ఓ ఎల్ సంస్థ యొక్క ప్రణాళిక ప్రకారం, మొదటి దశలో మీడియం రేంజ్ ట్యాంకర్లు నిర్మాణం ప్రారంభమవుతుంది. ఇవి చమురు, రసాయనాలు, మరియు ఇతర ద్రవ పదార్థాల రవాణాకు ఉపయోగపడతాయి. తర్వాతి దశల్లో, అధునాతన ఎథేన్ క్యారియర్లు మరియు గ్రీన్ షిప్పింగ్ టెక్నాల జీ ఆధారిత నౌకలను నిర్మించడానికి చర్యలు తీసుకోబడతాయి. దీని వల్ల భారత దేశం కేవలం తన అవసరాలను తీర్చుకోవడమే కాకుండా, విదేశీ మార్కెట్లకు కూడా నౌకలను ఎగుమతి చేయగలదు. ఈ భాగస్వామ్యం వల్ల మేక్ ఇన్ ఇండియా లక్ష్యం మరింత బలపడుతుంది. స్వదేశీ ఉత్పత్తి సామర్థ్యం పెరగడం వలన, దిగుమతులపై ఆధారిత్వం గణనీ యం గా తగ్గుతుంది. దీని వల్ల దేశ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడమే కాకుండా, సముద్ర రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయి. అంతేకాకుండా, నౌకా నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు విపరీతంగా పెరుగుతాయి. నౌకా ఇంజినీర్లు, టెక్నీషియన్లు, వెల్డర్లు, డిజైన్ ఇంజినీర్లు, మరియు అనేక రకాల సహాయక సిబ్బందికి కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. మరొక ప్రధాన లాభం నైపుణ్యాభివృద్ధి. ఎంఓఎల్ సాంకేతిక నిపుణులు, భారతీయ కార్మికులకు అత్యా ధునిక నౌకా నిర్మాణ పద్ధతులు, మెయింటెనెన్స్ టెక్నిక్స్, మరియు భద్రతా ప్రమాణాలను నేర్పించనున్నారు. దీని వల్ల భారతీయ మానవ వనరులు అంతర్జాతీయ స్థాయి పోటీలో నిలబడగలవు. అంతేకాక, ఎం ఓ ఎల్ భాగస్వామ్యం భారత పారిశ్రామిక సామర్థ్యాన్ని కూడా విస్తరిస్తుంది. షిప్యార్డుల చుట్టుపక్కల ఉన్న చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కూడా ఈ ప్రాజెక్టులో భాగమై, తమ ఉత్పత్తులు, సేవలు అందించగలవు. ఇది ఒక సమగ్ర ఆర్థిక ఎకోసిస్టమ్ ఏర్పడేందుకు దోహదం చేస్తుంది. మొత్తానికి, ఎం ఓ ఎల్ భాగస్వామ్యం భారత నౌకా నిర్మాణ రంగాన్ని కేవలం సాంకేతికంగా మాత్రమే కాదు, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా, మరియు ఉపాధి పరంగా కూడా కొత్త ఎత్తులకు తీసుకెళ్తుంది. ఇది ఒక సాధారణ ఒప్పందం కాదు బీ భారత సముద్ర రంగ స్వావలంబనకు పునాది వేస్తున్న ఒక విప్లవాత్మక అడుగు.

ఆర్థిక ప్రయోజనాలు పరంగా చూస్తే, నౌకా దిగుమతులు తగ్గడం ద్వారా భారత దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయగలదు. ఈ సొమ్మును మౌలిక వసతుల అభివృద్ధి, పరిశోధన, మరియు ఇతర వ్యూహాత్మక రంగాలలో పెట్టుబడి పెట్టవచ్చు. భారత పారిశ్రామిక రంగం స్వయం సమృద్ధిని సాధిస్తుంది. వ్యూహాత్మక ప్రయోజనాలు దృష్ట్యా, స్వదేశీ నౌకా నిర్మాణ సామర్థ్యం కలిగితే, అత్యవసర పరిస్థితుల్లో విదేశాలపై ఆధారపడకుండా మన అవసరాలను తీర్చుకోవచ్చు. ఉదాహరణకు, యుద్ధ సమయాల్లో లేదా అంతర్జాతీయ సంక్షోభాల సమయంలో ఇతర దేశాల రవాణా సదుపాయాలు అందుబాటులో ఉండకపోవచ్చు. అటువంటి సమయంలో, దేశీయ షిప్యార్డులు మరియు స్వంత నౌకా దళం ఉండటం వల్ల, భారత్ తన సరఫరా గొలుసును నిరాటంకంగా కొనసాగించగలదు. స్వదేశీ నిర్మాణం వల్ల సముద్ర రవాణా ఖర్చులు తగ్గిపోవడం కూడా ఒక పెద్ద ప్రయోజనం. అంతర్జాతీయ రవాణా రుసుములు, చార్టర్ ఖర్చులు, మరియు భీమా ఖర్చులు తగ్గడం వల్ల, దేశీయ పరిశ్రమలు మరియు ఎగుమతిదారులు గ్లోబల్ మార్కెట్లో మరింత పోటీతత్వంగా మారతారు. మొత్తానికి, దిగుమతులపై ఆధారిత్వం తగ్గించడం అంటే కేవలం డబ్బు ఆదా చేయడమే కాదు . అది దేశ భద్రత, ఆర్థిక స్వావలంబన, మరియు గ్లోబల్ స్థాయిలో పోటీ సామర్థ్యాన్ని పెంచే ఒక బహుముఖ ప్రగతిపథం. ఎం ఓ ఎల్ భాగస్వామ్యం ఈ దిశలో ఒక బలమైన మైలురాయి. మోది పర్యటనతో జపాన్తో భారత్ సంబంధాలు వివిధ అంశాల్లో బలపడ్డాయి. ఈ పర్యటనలో మరో ప్రధాన అంశం ఆర్థిక పెట్టుబడుల విస్తరణ. జపాన్ ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగం, రాబోయే కొన్ని సంవత్సరాలలో భారత్లో బహుళ బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు అంగీకరించాయి. ఈ పెట్టుబడులు ప్రధానంగా రవాణా, పారిశ్రామిక అభివృద్ధి, సముద్ర మౌలిక వసతులు, మరియు సాంకేతిక పరిజ్ఞాన రంగాలపై కేంద్రీకరించబడతాయి. ఈ సహకారం ద్వైపాక్షిక వాణిజ్యాన్ని పెంచడమే కాకుండా, భారత ఆర్థిక వృద్ధి రేటును కూడా వేగవంతం చేస్తుంది.

రక్షణ రంగం కూడా ఈ పర్యటనలో ప్రత్యేక ప్రాధాన్యం పొందింది. భారత నౌకాదళం మరియు జపాన్ సముద్ర స్వరక్షణ దళం మధ్య సముద్ర భద్రత, తీర ప్రాంత పర్యవేక్షణ, మరియు అత్యాధునిక నిఘా వ్యవస్థల అభివృద్ధి కోసం కొత్త ఒప్పందాలు కుదిరాయి. ఈ సహకారం, ఇండో%–%పసిఫిక్ ప్రాంతంలో ఉభయ దేశాల రక్షణ వ్యూహాన్ని మరింత పటిష్టం చేస్తుంది. మానవ వనరుల అభివృద్ధి కూడా పర్యటనలో ఒక కీలక అంశం. జపాన్ శిక్షణా సంస్థలు, భారత యువతకు నౌకా నిర్మాణం, రవాణా నిర్వహణ, సముద్ర ఇంజినీరింగ్, మరియు గ్రీన్ షిప్పింగ్ టెక్నాలజీ వంటి రంగాలలో అధునాతన శిక్షణ అందించడానికి ముందుకొచ్చాయి. ఇది భవిష్యత్తులో నైపుణ్యవంతమైన మానవ వనరులను పెంచి, భారత సముద్ర రంగంలో గ్లోబల్ పోటీతత్వాన్ని మరింత బలపరుస్తుంది. ఈ పర్యటనలో కుదిరిన ఒప్పందాలు మరియు నిర్ణయాలు కేవలం వర్తమానాన్ని మాత్రమే కాకుండా, భవిష్యత్తు తరాలకు కూడా ప్రగతిశీల మార్గాన్ని చూపుతున్నాయి. మోదీ జపాన్ పర్యటన, రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలను ఒకవైపు ట్రంప్ టారిఫ్ కు శిక్షగా మారిన సందర్భంలో ఒక కొత్త వెలుగులా కనిపిస్తుంది. భారత నౌకా పరిశ్రమకు ఇది ఒక స్వర్ణయుగ ప్రారంభం. సముద్ర మార్గాల్లో శక్తివంతమైన, స్వావలంబనభరితమైన దిశలో పయనించడానికి ఇది శుభసూచకం. రాబోయే సంవత్సరాల్లో, ఈ భాగస్వామ్యం ఫలితాలు కేవలం షిప్ బిల్డింగ్ ఇండస్ట్రీకే పరిమితం కాకుండా , దేశ ఆర్థిక వృద్ధి గణాంకాల్లో, సముద్ర భద్రతలో, మరియు గ్లోబల్ వాణిజ్య పటంలో కూడా స్పష్టంగా కనిపిస్తుందనడంలో సందేహం లేదు.

# సమైక్యత, స్థిరత్వానికి ప్రతీక 'సి.పి. రాధాకృష్ణన్'

- దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో మరో ప్రతిష్ఠాత్మక మైలురాయి సొంతం
- మరోమారు ఎన్‌డిఏ కూటమి ఐక్యతను చాటిన ఎన్నిక
- మొత్తం 781 మంది సభ్యులలో ఓటు వినియోగించుకున్నది 754 మంది మాత్రమే ఓటు
- 152 ఓట్ల మెజారిటీతో సులభంగా విజయం సాధించిన రాధాకృష్ణన్
- తమిళనాడుతో సహా పలు రాష్ట్రాల నుంచి వెల్లు వెత్తుతున్న అభినందనలు




తేజస్విని

హైదరాబాద్


భారత రాజకీయ రంగంలో ఒక కీలక ఘట్టం ఇటీవల చోటుచేసుకుంది. దేశ రెండవ అత్యున్నత రాజ్యాంగ పదవిగా భావించే ఉపరాష్ట్రపతి పదవికి, జాతీయ జనతా పార్టీ (బిజెపి ) ఆధ్వర్యంలోని ఎన్‌డి ఏ కూటమి అభ్యర్థి సి.పి. రాధాకృష్ణన్ ఘనవిజయం సాధించారు. ఈ ఎన్నిక ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకోవడానికి కారణం, పూర్వ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ అనూహ్యంగా రాజీనామా చేయడం. ధన్కర్ ఆరోగ్య కారణాలను చూపిస్తూ పదవికి వైదొలిగినప్పటికీ, ఈ పరిణామం రాజకీయ వర్గాల్లో అనేక చర్చలకు దారితీసింది. ఆ ఖాళీని భర్తీ చేస్తూ నిర్వహించిన ఈ ఎన్నికలో, పార్లమెంట్ రెండు సభల సభ్యులతో కూడిన 781 సభ్యుల ఎలక్టోరల్ కాలేజీ ఓటింగ్ జరిగింది. రాధాకృష్ణన్ 452 చెల్లుబాటు అయ్యే ఓట్లు సాధించి, ప్రతిపక్ష ఇండియా బ్లాక్ మద్దతు ఉన్న మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డిని ఓడించారు. ఈ విజయంతో, రాధాకృష్ణన్ కేవ లం ఒక రాజకీయ విజయం మాత్రమే కాకుండా, తన దశాబ్దాల రాజకీయ ప్రస్థానానికి ఒక ప్రతిష్ఠాత్మక మైలురాయిని సొంతం చేసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, "రాధాకృష్ణన్ గారు రాజ్యాంగ విలువలను బలపరుస్తూ, పార్లమెం టు చర్చలను మరింత సమర్థవంతం చేసే విశిష్ట ఉపరాష్ట్రపతిగా నిలుస్తారు" అంటూ అభినందించారు. ఈ ఎన్నిక ఫలితాలు, కేవలం వ్యక్తిగత స్థాయిలో కాకుం డా, భారత రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. రాధాకృష్ణన్ వ్యక్తిత్వం, అనుభవం, మరియు విభిన్న వర్గాలతో సాన్నిహిత్యం, ఆయనను ఈ అత్యున్నత పదవికి సరైన వ్యక్తిగా నిలబెట్టాయి.



ఉపరాష్ట్రపతి ఎన్నికలు దేశంలో ఒక ప్రత్యేక పద్ధతిలో జరుగుతాయి. సాధారణ ప్రజలు ఈ ఎన్నికల్లో ఓటు వేయరు. పార్లమెంట్లోని రెండు సభల సభ్యులు, అంటే లోక్సభ మరియు రాజ్యసభ సభ్యులంతా కలిసి ఓటు వేస్తారు. ఈ సారి మొత్తం 781 మంది సభ్యులు ఓటు వేయడానికి అర్హత కలిగారు. వారిలో 754 మంది మాత్రమే ఓటు వేశారు. అందులో 15 ఓట్లు చెల్లని ఓట్లుగా తేలాయి. మిగిలిన 739 చెల్లుబాటు అయ్యే ఓట్లలో, రాధాకృష్ణన్ 452 ఓట్లు సాధించి ఘనవిజయం సాధించారు. ఆయన ప్రత్యర్థి బి. సుదర్శన్ రెడ్డి 300 ఓట్లు పొందారు.

ఈ విజయం రాధాకృష్ణన్ రాజకీయ బలం, వ్యక్తిగత ప్రతిష్టకు నిదర్శనం. ప్రతిపక్ష ఇండియా కూటమి మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి. సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా నిలబెట్టినా, బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఏ కూటమికి ఉన్న బలం, అలాగే మిత్రప క్షాల మద్దతు రాధాకృష్ణన్‌కి స్పష్టమైన ఆధిక్యాన్ని కల్పించాయి. ఫలితంగా, ఆయన 152 ఓట్ల మెజారిటీతో సులభంగా విజయం సాధించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా పలువురు ఎన్ డి ఏ నేతలు ఆయన విజ యాన్ని అభినందించారు. ఇప్పటివరకు మహారాష్ట్ర గవర్నర్గా ఉన్న ఆయన, ఈ పదవికి రాజీనామా చేసి త్వరలో ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయను న్నారు. సి.పి.రాధాకృష్ణన్ 1957 అక్టోబర్ 20న తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూర్ జిల్లాలో జన్మించారు. మధ్య తరగతి కుటుంబంలో పెరిగిన ఆయన చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, సేవాభావం, మరియు కష్టపడి పనిచేయడం వంటి విలువలను అలవర్చుకున్నారు. ఆయన తల్లిదండ్రులు సాధారణ జీవనం గడిపినా, పిల్లలకు మంచి విద్య అందించాలనే సంకల్పంతో ఉండేవారు. రాధాకృష్ణన్ చదువులోనే కాకుండా, చిన్నప్పటి నుంచే సామాజిక కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపేవారు. తన యవ్వనంలోనే ఆయన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్ ) కార్యకలాపాల్లో చేరారు. ఆర్ ఎస్ ఎస్ లో చేరడం ఆయన జీవితం, రాజకీయ ఆలోచనలకు ఒక పెద్ద మలుపు ఇచ్చింది. ఈ వేదిక ఆయనకు దేశభక్తి, సామాజిక సేవ, మరియు ప్రజా జీవితంలో క్రమశిక్షణను నేర్పింది. కాలక్రమేణా ఆయన సంఘంలోనే కాకుండా, రాజకీయ రంగంలో కూడా చురుకుగా మారారు.

రాధాకృష్ణన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్లో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. చదువులో ఉన్నప్పుడే, ఆయనకు నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపించేవి. కళాశాల రోజులలోనే విద్యార్థి సంఘాలు, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండి పాల్గొన్నారు. చదువుతో పాటు సామాజిక అవగాహన కలిగించడానికి సమావేశాలు, బహిరంగ ప్రసంగాలు నిర్వహించడం ఆయనకు అలవాటైంది. వ్యక్తిగతంగా రాధాకృష్ణన్ సాదాసీదా జీవనశైలిని అనుసరిస్తారు. ప్రజలతో సాన్నిహిత్యం, అన్ని వర్గాల వారితో మెలగగల సౌమ్య స్వభావం ఆయన ప్రత్యేకత. రాజకీయ నాయకుడిగా ఉన్నప్పటికీ, వ్యక్తిగత సంబంధాల్లో ఆత్మీయత, వినయం పాటించడం వల్ల ఆయనకు అన్ని వర్గాల నుండి గౌరవం లభించింది.

సి.పి. రాధాకృష్ణన్ రాజకీయంగా చాలా ప్రారంభ దశల నుండి చురుకుగా ఉన్నారు. ఆయన 1974లో భారతీయ జనసంఘ్ రాష్ట్ర కార్యాకర సమితి సభ్యుడిగా చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఆ కాలంలో భారతీయ జనసంఘ్ దేశీయ రాజకీయాల్లో ఒక ప్రాముఖ్యమైన వేదికగా ఉండేది, ఇది తర్వాత 1980లో 'భారతీయ జనతా పార్టీ 'గా మారింది. రాధాకృష్ణన్ అతి చిన్న వయసులోనే ఈ వేదిక ద్వారా రాజకీయ అవగాహనను పొందారు.

తమిళనాడులో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా సి.పి. రాధాకృష్ణన్ అనేక సంవత్సరాలు పనిచేశారు. ఆయన నాయకత్వంలో పార్టీ ప్రాంతీయ రాజకీయాల్లో తనకంటూ గుర్తింపు పొందింది. 1998 మరియు 1999లో కోయంబటూరు నియోజకవర్గం నుండి లోక్సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. సభ్యత్వ కాలంలో ఆయన పబ్లిక్ మరియు పార్లమెంటరీ కమిటీలలో, ముఖ్యంగా టెక్స్టైల్స్, పబ్లిక్ సెక్టార్ అండర్టేకింగ్స్ ఫైనాన్స్, స్టాక్ ఎక్స్ఛేంజ్ స్కామ్ విచారణ వంటి కీలక కమిటీలలో పనిచేశారు. ఈ అనుభవం ఆయనకు వ్యూహాత్మక రాజకీయ, ఆర్థిక, మరియు పరిపాలన జ్ఞానాన్ని అందించింది.

2004 నుండి 2007 వరకు తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కాలంలో, రాధాకృష్ణన్ 93 రోజుల, 19,000 కి.మీ. 'రథ్ యాత్ర'ను నిర్వహించారు. ఈ యాత్ర ద్వారా ఆయన భారత నదులను అనుసంధానం చేయడం, ఉన్మాల నేరాలను నిర్మూలించడం, ఏకసారవిన్యాస పౌర నియమాలు అమలు చేయడం, అచ్యుతత్వాన్ని తొలగించడం, మత్తు పదార్థాల వ్యతిరేకంగా ప్రచారం వంటి విషయాలను ప్రోత్సహించారు. ఈ ప్రయత్నాలు ఆయనను సామాజిక మరియు రాజకీయ నాయకుడిగా మరింత గుర్తింపుగా నిలిపాయి. ఆ తర్వాత రాధాకృష్ణన్ జార?ండ్ మరియు మహారాష్ట్ర గవర్నర్గా సేవలందించారు. గవర్నర్గా ఉన్నప్పుడు ఆయన రాష్ట్రాల పరిపాలన, భద్రత, మరియు సామాజిక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా పర్యవేక్షించారు. గవర్నర్ గా ఆయన అనుభవం, పరిపాలనా నైపుణ్యం, ప్రజలతో సమన్వయం, ఆయన ఉపరాష్ట్రపతిగా చేసే బాధ్యతలకు మంచి ముద్ర వేసింది.

సి.పి. రాధాకృష్ణన్ రాజకీయ, సామాజిక మరియు అంతర్జాతీయ రంగాలలో అనేక విశేష ఘట్టాలను సాధించారు. 2004లో ఆయన పార్లమెంటరీ డెలిగేషన్ సభ్యుడిగా యునైటెడ్ నేషన్స్ అసెంబ్లీ ముందు ప్రసంగించారు. ఈ అవకాశం ఆయనకు అంతర్జాతీయ వేదికపై భారత పాలన, సమాజ, మరియు రాజకీయ వ్యవస్థలను వివరించడానికి ఇచ్చిన ముఖ్యమైన అనుభవం. ఆయన ప్రసంగం భారతీయ ప్రతినిధులుగా గౌరవాన్ని పెంచడంలో, అలాగే అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేయడంలో దోహదం చేసింది. రాధాకృష్ణన్ నాయకత్వంలో జరిగిన రథ్ యాత్ర, ఆయన సామాజిక మరియు రాజ్యాంగ లక్ష్యా లను ప్రజలకు చేరవేయడానికి చేసిన విశేష ప్రయత్నం. భారత నదులను అనుసం ధానించడం, ఉన్మాల నేరాలను నిర్మూలించడం, ఏకసార పౌర నియమాలు అమలు చేయడం, అచ్యుతత్వ నిర్మూలన, మరియు మత్తు పదార్థాల వ్యతిరేక పోరా టం వంటి అంశాలను ప్రజల్లో అవగాహన కలిగించడం ఈ యాత్ర ద్వారా సాధ్య మైంది. ఈ ప్రయత్నం ఆయనకు దేశంలో సామాజిక నేతగా గుర్తింపు తెచ్చింది.

రాధాకృష్ణన్ గవర్నర్గా ఉన్నప్పుడు కూడా విశేష సేవలు అందించారు. జార?ండ్ మరియు మహారాష్ట్రలో ఆయన పరిపాలన, భద్రత, మరియు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా పర్యవేక్షించారు. గవర్నర్గా ఆయన చేసిన ప్రయత్నాలు రాష్ట్రాల పరిపాలనలో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ప్రజలతో సాన్నిహిత్యం, వివిధ వర్గాల వారితో సమన్వయం ఆయన ప్రత్యేకత. అంతేకాక, రాధాకృష్ణన్ ప్రపంచ దేశాలలో విస్తృతంగా పర్యటించారు. అమెరికా, యునైటెడ్ కింగ్డమ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, నార్వే, డెన్మార్క్, స్వీడన్, ఫిన్లాండ్, బెల్జియం, నెదర్లాండ్స్, తుర్కీ, చైనా, మలేషియా, సింగపూర్, తైవాన్, థాయ్లాండ్, ఈజిప్ట్, %ఖూజు%, బాంగ్లాదేశ్, ఇండోనేషియా, జపాన్ వంటి దేశాలను దర్శించి, అనేక అంతర్జాతీయ సదస్సుల్లో భారత తరహా ప్రతినిధిగా పాల్గొన్నారు. ఈ అనుభవం ఆయనకు అంతర్జాతీయ రాజకీయ అవగాహనను, నాయకత్వ సామర్థ్యాన్ని మరింత పెంచింది.

రాధాకృష్ణన్ నాయకత్వ లక్షణాలు, అనుభవం, ప్రజలతో సాన్నిహిత్యం, మరియు సామాజిక అవగాహన, ఆయనను ఉపరాష్ట్రపతిగా ఉన్నత స్థాయి విధులను నెరవేర్చడానికి సిద్ధంగా తయారు చేశాయి. ఈ విశేషాలు ఆయనకు వ్యక్తిగతంగా మరియు రాజకీయంగా విశిష్ట స్థానం కలిగించాయి. రాజకీయంగా, రాధాకృష్ణన్ కేవలం పార్టీ నాయకుడిగా కాకుండా, విభిన్న వర్గాలతో సంబంధాలు మెరుగుపరచగల సామర్థ్యం కలిగిన నాయకుడిగా గుర్తింపబడ్డారు. ఆయన వ్యక్తిత్వం, అనుభవం, మరియు సామాజిక అవగాహన, ఉపరాష్ట్రపతిగా రాజ్యసభను నడిపే విధానం, పార్లమెంటరీ చర్చల్లో సమర్థత, మరియు రాజ్యాంగ విలువలను బలపరచడంలో సహకరించగలవని భావిస్తున్నారు.

సి.పి. రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడం భారత రాజకీయాలకు, సమాజానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుంది. ఉపరాష్ట్రపతి పదవి కేవలం రెండవ అత్యున్నత రాజ్యాంగ స్థానం మాత్రమే కాకుండా, రాజ్యసభ చైర్మన్గా ఉండటంతో పార్లమెంటు చర్చల్లో కీలకపాత్ర పోషిస్తుంది. రాధాకృష్ణన్ వ్యక్తిత్వం, అనుభవం, మరియు విభిన్న వర్గాలతో సాన్నిహిత్యం, పార్లమెంటరీ చర్చలను మరింత సమర్థవంతంగా నడిపే అవకాశాన్ని ఇస్తుంది.

రాధాకృష్ణన్ ఓబిసి వర్గానికి చెందినవారు, ఇది రాజకీయంగా కూడా సామాజిక సమైక్యతకు ప్రతీకగా భావించబడుతుంది. తమిళనాడులో బిజెపి కి ప్రాముఖ్యమైన మిత్రపక్షం అయిన ఏఐ ఏ డి ఎం కె కు చెందిన వర్గానికి చెందిన ఆయన, దక్షిణ భారతంలో పార్టీకి మద్దతును పెంపొందించడంలో సహకరిస్తారు. అంతేకాక, రాధాకృష్ణన్ అనుభవం, పరిపాలనా సామర్థ్యం, మరియు రాజకీయ జ్ఞానం, ఆయనను ఉపరాష్ట్రపతిగా ఉన్నత స్థాయి నిర్ణయాలు తీసుకునే వ్యక్తిగా తీర్చిదిద్దుతుంది. రాజకీయ, సామాజిక, మరియు పరిపాలనా రంగాలలో ఆయన ప్రాచీన అనుభవం, రాజకీయ సమీకరణలో ఒక సమర్థమైన నాయకుడిగా నిలిపే అవకాశం ఇస్తుంది.

రాధాకృష్ణన్ నియామకం భారత రాజకీయాల్లో ఒక స్థిరత్వం, సమైక్యత, మరియు పరిపాలనా సామర్థ్యానికి సంకేతంగా భావించబడుతుంది. ఆయన నాయకత్వం, సంయమనం, మరియు ప్రజలతో సాన్నిహిత్యం, ఉపరాష్ట్రపతిగా దేశ రాజకీయాలకు, రాజ్యాంగ విలువలకు, మరియు పార్లమెంటు చర్చలకు బలమైన ప్రాధాన్యతను ఇస్తుంది. ఉపరాష్ట్రపతిగా సి.పి. రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టడం తర్వాత, ఆయన ముందున్న కాలంలో దేశ రాజకీయాల్లో, పార్లమెంటు కార్యకలాపాల్లో, మరియు రాజ్యాంగ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తారు. రాజ్యసభ చైర్మన్గా ఉండటం, ఆయనకు వర్గాలను సమన్వయపరచి చర్చలను సక్రమంగా నడిపే అవకాశం ఇస్తుంది. పార్లమెంటులో జరుగే చర్చలు, బిల్లు ప్రతిపాదనలు, మరియు ఇతర చట్టపరమైన విషయాలు మరింత సమర్థవంతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు ఆయన నైపుణ్యం తోడ్పడుతుంది.

రాధాకృష్ణన్ వ్యక్తిత్వ లక్షణాలు, అనుభవం, మరియు విభిన్న రాజకీయ వర్గాల మధ్య సాన్నిహిత్యం, భవిష్యత్ రాజకీయ పరిస్థితుల్లో మధురత, సమైక్యత మరియు స్థిరత్వాన్ని తీసుకురావడానికి ఉపయోగపడతాయి. ఆయన విశ్వసనీయత మరియు సరళత, పార్లమెంటరీ చర్చల్లో ప్రతిపక్ష పార్టీలు కూడా గౌరవం ఇవ్వడానికి కారణమవుతుంది.

భారత రాజకీయాల్లో, ఓబిసి వర్గానికి చెందిన రాధాకృష్ణన్ నియామకం, సమాజంలోని వివిధ వర్గాల మద్దతును కట్టుబడేలా చేస్తుంది. ఇది ముఖ్యంగా సమైక్యత, సంక్షేమ, మరియు సమాజంలో సమానత్వానికి ఒక బలమైన సంకేతంగా నిలుస్తుంది. భవిష్యత్ ఎన్నికలకు ముందు, ఇది బిజెపి, ఎన్ డి ఏ కి రాజకీయంగా బలం ఇచ్చే విధంగా మారుతుంది.

రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా, రాజ్యాంగ విలువలను బలపరిచి, దేశ పాలనలో స్థిరత్వాన్ని మరియు పార్లమెంటరీ ప్రవర్తనలో సమర్థతను అందించేలా, భారత రాజకీయాల్లో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించగలరు. ఆయన అనుభవం, నాయకత్వం, మరియు ప్రజలతో సాన్నిహిత్యం దేశ భవిష్యత్తులో ఒక ప్రభావవంతమైన, స్ఫూర్తిదాయక నాయకుడిగా నిలిపే అవకాశాన్ని ఇస్తుంది. సి.పి. రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడం భారత రాజకీయాల్లో, పార్లమెంటులో, మరియు సమాజంలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఆయన అనుభవం, నాయకత్వం, ప్రజలతో సాన్నిహిత్యం, మరియు రాజ్యాంగం పట్ల అంకితభావం, దేశం కోసం నూతన విధానాలు, సమర్థవంతమైన చర్చలు, మరియు స్థిరత్వాన్ని అందించగల సామర్థ్యాన్ని ఇస్తాయి. ఈ ఘట్టం కేవలం రాధాకృష్ణన్ వ్యక్తిగత విజయంగా మాత్రమే కాక, భారత రాజకీయ వ్యవస్థకు, సమాజానికి, మరియు పార్లమెంటరీ సాంస్కృతికానికి ఒక ప్రభావవంతమైన, స్ఫూర్తిదాయక మార్పుగా నిలుస్తుంది. రాధాకృష్ణన్ నాయకత్వం, సమగ్రత, మరియు ప్రజలతో సాన్నిహిత్యం, భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, సామాజిక సమైక్యత, మరియు పార్లమెంటరీ విలువలను బలపరచడానికి ఒక గొప్ప మార్గం అవుతుంది.

# నేపాల్ "నిప్పు" నిరసనలు




పట్ట. హరి ప్రసాద్

8790 84 3009


నిలువెత్తు నిరసనలు ఈ మధ్యకాలంలో బాగా ఉద్భవిస్తున్నాయి. ఇదివరకే శ్రీలంక, బంగ్లాదేశ్, వెస్ట్ బెంగాల్, మణిపూర్ లో పెట్రేగిన నిరసనలను చూశాం... తాజాగా నేపాల్ లో నిరసనల పర్వం ప్రదర్శన బొగ్గుమంది. ఘటనలో పలువురు పౌరులు మరణించడం జరిగింది దీనిపై మోడీ తో పాటు పలులదేశాల ప్రధానులు ట్వీట్ల రూపంలో అభిప్రాయాలను తెలియజేసింద్రు...గతంలో నిరసనలు జరిగిన దేశాలు రాష్ట్రాలతో పోలిస్తే నేపాల్ ఘటన కాస్త భిన్నమైనదే

ఈసారి ఆందోళనలు అధికార ప్రభుత్వంపైరావడం విశేషం. ప్రభుత్వంలోని అవినీతిని ప్రశ్నిస్తూ విద్యార్థులు, యువకులు వీధులోకి వచ్చి ఆందోళనాలు చేసింద్రు. దీనికి సోషల్ మీడియా బాగా ఉపయోగపడింది. సోషల్ మీడియా ఎఫెక్ట్ ను తెలుసుకున్న ప్రభుత్వం. సోషల్ మీడియా పై నిషేధాన్ని విధించింది. ఇక ప్రధానిపై పూర్తి స్థాయిలో ఆగ్రహం వ్యక్తం అయింది. ప్రధాని ఓలీ నిలకడైన నాయకుడు కాదనే ఆరోపణలు ఉన్నాయి. ఆయన విధానాలపై ఎప్పట్నుంచో చిన్నపాటి ఆందోళనలు ఉన్నా చివరికి తీవ్రరూపం దాల్చాల్సిన పరిస్థితికి తీసుకొ చ్చింద్రు. పోలీసులు, సైనికులపై రాళ్ళ వర్షం కురిపించారు. హోం మంత్రి ఆయ న తన పదవికి రాజీనామా చేసినా ఆందోళనకారుల బుద్ధి మామ ఆగలేదు. సోష ల్ మీడియాపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ప్రభుత్వ ప్రాపర్టీషను ధ్వంసం చేశారు. ఈ క్రమంలో విద్యార్థులు, యువకులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 25 మందికి పైగా మృతి చెందినట్లు సమాచారం. ఖాట్మండూలో మాజీ ప్రధాని ఝూలానాథ్ ఇంటికి ఆందోళనకారులు నిప్పు పెట్టడంతో ఆయన భార్య రాజ్యలక్ష్మి కాలిన గాయాలతో ఆస్పత్రిలో మరణించారు.

నేపాల్ ప్రధాని ఓలీ రాజీనామా చేయాలన్న నినాదాలు దేశ రాజధాని ఖాట్మండూలో డిమాండ్. ప్రభుత్వ వాహనాలకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. దీంతో సైన్యం రంగంలోకి దిగి నేపాల్ ప్రధాని ఓలీ దేశం విడిచి దుబాయ్ వెళ్ళ డా నికి ప్రయత్నిస్తే, ప్రధాన మంత్రి పదవికి రాజీనామా చేస్తే రక్షణ కల్పిస్తామని సైనికాధికారులు కండిషన్స్ పెట్టింద్రు.. దాంతో ఆయన తన పదవికి రాజీనామా చేశారు. జెన్ జెడ్ పేరిట విద్యార్థులు ఆందోళన సాగిస్తున్నారు. దేశంలో 26 సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించింది. వాటిలో ప్రభుత్వం దగ్గర రిజిస్ట్రేషన్ చేయించుకోని సంస్థలపై నిషేధం విధించింది. జెన్జెడ్ సంస్థకు యువకుడు నేతృత్వం వహిస్తున్నారు. అతడి పిలుపే ప్రభంజనం అనే రీతిలో విద్యార్థులు చివరికి బడిపిల్లలు కూడా వీధుల్లోకి వచ్చి ర్యాలీలు నిర్వహిస్తు న్నారు. ప్రధాని ఓలి దుబాయ్ వెళ్లేందుకు సైన్యం అనుమతి ఇచ్చినట్టు సమాచారం. దేశంలోని ఇతర మంత్రులు, వీఐపీలు సైన్యం సహాయంతో తల దాచుకుంటున్నారు. అధికారికంగా ప్రకటించకపోయినా సైనికాధికారులే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు.

నేపాల్లో ఇలాంటి పరిస్థితి రావడానికి రాజకీయ పార్టీ ల్లో ఐక్యత లేకపోవడమే. రాజకీయ నాయకుల్లో అవినీతి ఆరోపణలు ఉన్నోళ్లే ఎక్కువ. వారిని ప్రజలు విశ్వసించడం లేదు. అసలు ఈ ఆందోళనలకు ప్రధాన కారణం. మరో వంక దేశంలో ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం, మహిళలపై అఘాయిత్యాలు పెరగండం.

మాజీ ప్రధాని ప్రచండ, ప్రస్తుత ప్రధాని ఓలీకి మధ్య రాజకీయ వైరంతో కారణంగా ఈ ఆందోళన చిలికి చిలికి గాలివాన అయింది. ప్రచండ పాలనా పరంగా సమర్థుడే. ప్రస్తుత ప్రధాని ఓలీ ఒత్తిడులకు లొంగుతారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎన్నో సందర్భాల్లో నేపాల్ కు మన దేశం అండగా నిలిచింది. అయినా ఓలీ ప్రధానమంత్రి అయిన తర్వాత మన దేశంపై వ్యవహారిక తీరు సరిగా చూపించలేదు... భారత విషయంలో చైనాకు మద్దతుగానే హోలీ ఉన్నారు. సరిహద్దు వివాదం మరింత పెరిగేట్టు చేసాడు. చైనా ప్రారంభించిన మహామార్గం నిర్మాణానికి సహాయ సహకారాలను అందించాడు. ఆ మహామార్గం నేపాల్ మీదుగా, ఆక్రమిత కాశ్మీర్ గుండా వెళ్తుంది. ఆ విధంగా మన శత్రు దేశాలతో చేతులు కల్పి భారత్ప కక్ష పెంచుకున్నాడు. నేపాల్లో భారత్ వ్యతిరేక భావజాలాన్ని వ్యాపింపజేసినవారిలో కెపి శర్మ ఓలీ ముఖ్యుడు అని మేధావుల నుంచి వస్తున్న మాట. నేపాల్ లో భారత్ అనుకూల వర్గాలను కట్టడికి ప్రయత్నించాడు. ఇలాంటి విధానాలతోనే ఓలీపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందనేది వాస్తవం. మన దేశంలోకి ఆందోళన కారులను పంపేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. దీనిపై ప్రధాని మోదీ పరోక్షంగా నేపాల్ తో మాట్లాడినా నేపాల్ ప్రధాని అంగీకరించలేదు అన్న విషయం బయటకు వచ్చింది. అలాగే శ్రీరాముని చరిత్ర వాళ్లకు సంబంధించింది కాబట్టి శ్రీరాముడు నేపాల్ వాసే అన్న వివాదపు నినాదాలతో భారత్ ను ఇబ్బంది పెట్టే ప్రయత్నము ఓలి చేశారు... దీని పరిణామాలే పఉవ్వెత్తిన ఉధృత్తతులు, నిరసనలకు కారణమంటూ అనుకోవాల్సిందే నేమో..!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి

మెయిల్ : suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderbad - 500 072.

# బిజినెస్

## ఇండోఫాస్ట్ ఎనర్జీ 1000 బ్యాటరీ స్వాప్ స్టేషన్లతో దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో విస్తరణ




భారతదేశంలోని ప్రముఖ బ్యాటరీ స్వాపింగ్ సేవల సంస్థ ఇండోఫాస్ట్ ఎనర్జీ, ముంబయిలో 1000వ బ్యాటరీ స్వాప్ స్టేషన్‌ను ప్రారంభించింది. దీంతో సంస్థ దేశవ్యాప్తంగా అత్యంత వేగంగా ఈవీ చార్జింగ్ మౌలిక వసతుల నెట్‌వర్క్‌ను ఏర్పరచిన సంస్థగా నిలిచింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 10 రాష్ట్రాలు, 22 నగరాల్లో 39 మిలియన్లకు పైగా బ్యాటరీ స్వాప్‌లు పూర్తయ్యాయి, 50,000కి పైగా విద్యుత్ వాహనాలకు సేవలందిస్తున్నాయి. ఇప్పటివరకు 1.06 బిలియన్ కిలోమీటర్ల ప్రయాణాన్ని ఈ నెట్‌వర్క్ ఆధారంగా వాహనాలు పూర్తి చేయగా, 55,000 మెట్రిక్ టన్నుల సిఓ2 ఉద్గారాలను నివారించింది.

సీఈఓ అనంత్ బద్జాత్య మాట్లాడుతూ, "బ్యాటరీ స్వాపింగ్ సేవల ద్వారా వినియోగదారులకు 'రేంజ్ అనాయిటీ' లేకుండా చక్కటి పరిష్కారం అందిస్తున్నాం. ఈ రెండు నిమిషాల్లో జరిగే బ్యాటరీ మార్పిడి వాహనదారులకు సమయాన్ని, ఆదాయాన్ని పెంచుతుంది" అని తెలిపారు. ప్రస్తుతం సంస్థ 78,000 మందికి పైగా జీవనాధారాలను అందిస్తోంది. త్వరిత డెలివరీ, ఈ-కామర్స్ రంగాలలో రెండు మరియు మూడు చక్రాల వాహనాలతో ఎక్కువగా స్వాపింగ్ జరుగుతోంది.

ఈ ఊపును పెంచుకుంటూ, మార్చి 2026 నాటికి 2,750 స్వాప్ స్టేషన్లను మోహరించడం మరియు 1.5 లక్షల వాహనాలకు మద్దతు ఇవ్వడం, ఎలక్ట్రిక్ మొబిలిటీ సొల్యూషన్స్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దాని మౌలిక సదుపాయాలను గణనీయంగా పెంచడం అనే ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని ఇండోఫాస్ట్ నిర్దేశించుకుంది. కంపెనీ ఐదు కొత్త నగరాల్లో విస్తరించాలని యోచిస్తోంది – చెన్నై, ముంబై, జైపూర్, పూణే మరియు ఆగ్రా – అదే సమయంలో ఢిల్లీ ఎన్‌సిఆర్, హైదరాబాద్ మరియు బెంగళూరుతో సహా ప్రస్తుత మార్కెట్లలో తన ఉనికిని బలోపేతం చేస్తుంది. ఈ విస్తరణ రాబోయే మూడు సంవత్సరాలలో 40 కి పైగా భారతీయ నగరాల్లో 10,000 స్వాపింగ్ పాయింట్లను స్థాపించే ఇండోఫాస్ట్ మిషన్‌తో కలిసి ఉంటుంది, ఇది ఎలక్ట్రిక్ మొబిలిటీని వాణిజ్య మరియు వ్యక్తిగత రవాణాకు డిఫాల్ట్ ఎంపికగా చేసే దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను సృష్టిస్తుంది.

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన గుజరాత్ సంస్థ సుప్రీత్ కెమికల్స్ లిమిటెడ్

స్పెషాలిటీ కెమికల్ ఇంటర్మీడియెట్స్ తయారీ సంస్థ సుప్రీత్ కెమికల్స్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కి (ఐపీవో) సంబంధించి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది. దీని ప్రకారం తాజాగా షేర్లను జారీ చేయడం ద్వారా కంపెనీ రూ. 499 కోట్ల వరకు సమీకరించనుంది. ఈ నిధులను 4వ తయారీ ప్లాంటు మూలధన వ్యయాల కోసం (సుమారు రూ. 310 కోట్లు), సుమారు రూ. 65 కోట్ల రుణాలను తిరిగి చెల్లించడం కోసం, మిగతా మొత్తాన్ని కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. ఎంసీఏ, సల్ఫోనామైడ్స్, నప్తా లాంటి నిర్దిష్ట స్పెషాలిటీ కెమికల్ ఇంటర్మీడియెట్స్‌ను సంస్థ తయారు చేస్తోంది. విస్తృతమైన ఉత్పత్తుల్లో ఉపయోగించే 15 వరకు సంక్లిష్టమైన కెమిస్ట్రీలు, 15 వరకు మల్టీ-స్టెప్ యూనిట్ ప్రక్రియల్లో కంపెనీకి గణనీయంగా అనుభవం ఉంది. ఫార్మా, టెక్స్‌టైల్స్, పర్సనల్ కేర్, అగ్రోకెమికల్స్ తదితర రంగాల్లో ఈ ఉత్పత్తులను ఉపయోగిస్తారు. 2025 ఆర్థిక సంవత్సరానికి గాను సంస్థ లాభం రూ. 51.9 కోట్లుగా నమోదైంది. క్రితం ఆర్థిక సంవత్సరంలో నమోదైన రూ. 25.6 కోట్లతో పోలిస్తే 103 శాతం పెరిగింది. అలాగే ఆదాయం రూ. 239.8 కోట్ల నుంచి 51.2 శాతం వృద్ధి చెంది రూ. 362.5 కోట్లకు చేరింది. దీపక్ నైట్రైట్, ఆర్తి ఇండస్ట్రీస్, అతుల్, బాలాజీ అమైన్స్, అల్కైల్ అమైన్స్ కెమికల్స్, నియోజెన్ కెమికల్స్, రోసారి బయోటెక్ అనే లిస్టెడ్ సంస్థలు సుప్రీత్ కెమికల్స్‌కి పోటీ కంపెనీలుగా ఉన్నాయి.

## అలెంబిక్‌కు అనుమతి ఫైటోనాడియోన్ ఇంజెక్షన్

అలెంబిక్ ఫార్మాస్యూటికల్స్‌కు ఫైటోనాడియోన్ ఇంజెక్సబుల్ ఎమల్షన్ యుఎస్‌పి, 1 మి.గ్రా/0.5 మి.లీ ప్రీఫిల్డ్ సిరంజ్‌కు అమెరికన్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (యుఎస్ఎఫ్‌డీఏ) నుండి తుది అనుమతి లభించింది. ఇది ఇంటర్నేషనల్ మెడికేషన్ సిస్టమ్స్ లిమిటెడ్ ఉత్పత్తికి సమానమైన ఔషధం. ఈ ఔషధాన్ని విటమిన్ కె లోపం వల్ల కలిగే హైపోప్రోత్రోంబినీమియా చికిత్సకు, న్యూనతలో విటమిన్ కె లోపం వల్ల కలిగే రక్తస్రావాన్ని నివారించేందుకు ఉపయోగిస్తారు. ఈ ఔషధ మార్కెట్ విలువ 2025 జూన్ వరకు యుఎస్%వి% 44 మిలియన్లుగా అంచనా వేయబడింది. అలెంబిక్ ఇప్పటివరకు 225 అండా అనుమతులు పొందింది.

## ఎస్‌బీఐ యుఎస్‌డి రెగ్-ఎస్ బాండ్ ఎన్ఎస్ఇ-9లో లిస్ట్



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ ) తన డాలర్ల 500 మిలియన్ రెగ్యులేషన్ %వా% బాండ్లను గిఫ్ట్ సిటీలోని ఎన్ఎస్ఇ-9లో 4.50 శాతం కూపన్ రేటుతో లిస్ట్ చేసింది. ఈ బాండ్లు 75 బేసిస్ పాయింట్ల ప్రీమియంతో ధర చేయబడి, ఎస్బి ఎక్స్-ఎస్టీ మరియు ఎన్ఎస్ఇ-9లో లిస్టింగ్ అయ్యాయి. ఈ నోట్లకు ఎస్%డ%పి నుండి బిబిబి మరియు ఫిచ్ నుండి బిబిబి- రేటింగులు ఉన్నాయి. ఈ జారీకి సిటీ, హెచ్ఎస్ బిసి, జె.పి. మోర్గాన్, ఎంయుఎఫ్జి, ఎస్ఎంబిసి నిక్కో మరియు స్టాండర్డ్ చార్టెడ్ వంటి సంస్థలు జాయింట్ బుక్రన్నర్లు గా వ్యవహరించాయి. ఈ జారీ గ్లోబల్ ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని సూచిస్తుందని ఎస్బిఐ ఎండీ రామ మోహన్ రావు అమరా పేర్కొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా-సిడ్బి కలసి గ్రీన్ స్కీం ప్రారంభం



బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు సిడ్బి కలిసి "బాబ్ ఎర్త్ సర్క్యులర్ ఎకానమీ పథకం (ఎం.ఎస్.ఈ. స్ప్రెన్)" అనే పర్యావరణ అనుకూల పథకాన్ని ప్రారంభించేందుకు మేమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (ఎంఓయు) పై సంతకం చేశాయి. ఈ పథకం గ్రీన్ మరియు సస్టెయినబుల్ ఉత్పత్తుల విభాగంలో భాగంగా ప్రవేశపెట్టబడింది. చిన్న మరియు మైక్రో సంస్థలు (ఎం.ఎస్.ఈ.) పర్యావరణ స్నేహపూర్వక పద్ధతులను అవలంబించేందుకు ఈ పథకం ప్రోత్సాహం ఇస్తుంది. ఇది వనరుల సమర్థవంతమైన వినియోగాన్ని, పోటీ సామర్థ్యాన్ని పెంపొందించి, భారతదేశం యొక్క స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో సహాయపడుతుంది.

## మహిళల హృద్రోగ ఆరోగ్యానికి అంగినా పట్ల అవగాహన అవసరం



భారతదేశంలో మహిళలలో కొరోనరీ ఆర్టరీ వ్యాధి (సిఎడి) అధికంగా ఉన్నప్పటికీ, అవగాహన లోపం వల్ల ఇది సరైన సమయంలో గుర్తించబడకపోవడం, చికిత్స ఆలస్యమవడం జరుగుతోంది. అంగినా అనేది సిఎడి యొక్క ముఖ్యమైన లక్షణం, ఇది ఛాతి నొప్పిగా ఉంటుందన్నప్పటికీ, మహిళల్లో అది గడపనొప్పి, మెడనొప్పి, అలసట వంటి భిన్నమైన రూపాల్లో కనిపించవచ్చు. దీని వల్ల నిర్ధారణ కష్టతరమవుతుంది. అభాట్ ఇండియా మరియు ఇండియన్ ఫిజిషియన్ల అసోసియేషన్ (ఎపిఐ) కలిసి రూపొందించిన ఓపిటిఎ సాధనాలు (చెక్‌లిస్ట్, ప్రశ్నాపత్రం, మరియు చికిత్స పద్ధతి) సరైన నిర్ధారణకు సహకరిస్తాయి. మహిళలు ముఖ్యంగా 75 సంవత్సరాల తర్వాత హృద్రోగులకు అధికంగా గురవుతున్నారు. అధిక బరువు వంటి పరిస్థితులు కూడా మహిళల్లో ఎక్కువగా ఉంటాయి. సరైన సమయానికి చికిత్స ద్వారా లక్షణాలను తగ్గించవచ్చు, జీవన నాణ్యతను మెరుగుపరచవచ్చు. అందువల్ల మహిళలకు హృద్రోగాలపై సరైన అవగాహన కల్పించడం అత్యంత అవసరం.

## 2030 నాటికి ప్రపంచ జిడిపికి $15.7 ట్రిలియన్ ఏఐతో వృద్ధి

ఫిక్కీ-బీసీజీ తాజా నివేదిక ప్రకారం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) 2030 నాటికి ప్రపంచ జిడిపిలో సుమారు %వి%15.7 ట్రిలియన్ పెరుగుదికి దోహదపడనుంది. అయితే ఏఐ స్వీకరణలో అభివృద్ధి చెందిన దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య గల అంతరం వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాలలో 66% కి పైగా జాతీయ ఏఐ విధానాలు ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఇది కేవలం 30%, అత్యల్ప దేశాలలో 12% మాత్రమే. వ్యవసాయం, ప్రజా సేవలు వంటి రంగాలు ఇంకా ఏఐ వృద్ధికి వెనుకబడుతున్నాయి. ఏఐ స్వీకరణకు అత్యధికంగా అడ్డంకులు సాంకేతికం కంటే మానవ సంబంధితవే (70%). రైజ్ అనే ఫ్రేమ్‌వర్క్ (రిసెర్చ్, ఇన్వెస్ట్‌మెంట్, స్కిల్లింగ్, ఎథిక్స్) ద్వారా ప్రభుత్వాలు ఏఐ ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే పిలుపు నివేదికలో ఉంది. సరైన మౌలిక వసతులు, నైపుణ్యాలు, పెట్టుబడి, నైతిక నియంత్రణలతో ఏఐ ప్రపంచవ్యాప్తంగా సమానంగా అభివృద్ధి చెందాలని నివేదిక సూచిస్తుంది.

## ఫోన్‌పే,సిడ్బి భాగస్వామ్యంతో డిజిటల్ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రారంభం




ఫోన్‌పే డిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో డిజిటల్-ఫస్ట్ ఉద్యమ్ అసిస్ట్ రిజిస్ట్రేషన్ సేవను ప్రారంభించింది. ఇది ఫిన్‌టెక్ రంగంలో ఫోన్‌పేను మొదటి సంస్థగా నిలిపింది, పూర్తి డిజిటల్ పరిష్కారాన్ని నేరుగా వ్యాపారులకు అందిస్తూ, సంప్రదాయ పద్ధతులను తలకిందులు చేసింది. సిడ్బితో ఒప్పందం కుదుర్చుకొని, డిజిటల్ లోన్ సౌకర్యాలు అందించేందుకు ఇది కీలక అడుగుగా నిలిచింది. ఈ ప్రారంభంతో, అనౌపచారిక సూక్ష్మ వ్యాపారాలు అధికారిక గుర్తింపుతో ప్రభుత్వ పథకాలు, పన్ను లాభాలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు పొందగలుగుతాయి. సిడ్బి అభివృద్ధి చేసిన ఉద్యమ్ అసిస్ట్ ప్లాట్‌ఫాం ద్వారా ఇప్పటికే 2.75 కోట్లకు పైగా చిన్న వ్యాపారాలు రిజిస్టర్ అయ్యాయి. ఈ డిజిటల్ ప్రణాళిక, సూక్ష్మ వ్యాపారాల గడచిన వ్యవస్థను మెయి-న్‌స్ట్రీమ్ ఆర్థిక వ్యవస్థలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించనుంది.

## సామ్‌సంగ్ నుంచి కొత్త డిజైన్‌తో సింగిల్ డోర్ ఫ్రిజ్‌లు విడుదల




భారత మార్కెట్ కోసం సామ్‌సంగ్ కొత్తగా 183 లీటర్ల సామర్థ్యంతో సింగిల్ డోర్ రెఫ్రిజిరేటర్లను విడుదల చేసింది. బగోనియా మరియు వైల్డ్ లిల్లీ అనే రెండు అందమైన పుష్పాల డిజైన్లలో, ఎరుపు మరియు నీలం రంగుల్లో మొత్తం ఎనిమిది మోడళ్లు లభ్యం అవుతాయి. ఈ ఫ్రిజ్‌లు స్టైలిష్ లుక్స్‌తో పాటు డిజిటల్ ఇన్వర్టర్ కంప్రెసర్, స్టెబిలైజర్-ఫ్రీ ఆపరేషన్, బ్రైట్ ఎల్‌ఈడీ లైటింగ్, టఫ్డ్ గ్లాస్ షెల్ఫ్‌లు, 11.8 లీటర్ల బేస్ స్టాండ్ డ్రాయర్ వంటి ఆధునిక ఫీచర్లతో వస్తున్నాయి. వీటి ధరలు ₹19999 నుంచి ప్రారంభమవుతాయి. భారత వినియోగదారులకు స్టైల్, నమ్మకమైన పనితీరు, పొదుపుతో కూడిన పరిష్కారాన్ని అందించేందుకు సామ్‌సంగ్ ఈ నూతన శ్రేణిని ప్రవేశపెట్టింది.

## లాభాల్లో ముగిసిన సూచీలు

### భారీగా లభించిన ఐటీ, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు..



ముంబయి: భారత్– అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయన్న ట్రంప్ ప్రకటన మన మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చింది. త్వరలోనే ప్రధాని మోదీతో సంభాషించాలని అనుకుంటున్నట్లు ఆయన సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్ట్.. మదుపర్లలో ఉత్సాహం నింపింది. దీంతో ఇరుదేశాల మధ్య త్వరలో వాణిజ్యఒప్పందం కుదురుతుందన్న అంచనాలతో నేడు మన మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఐటీ, ఫైనాన్షియల్ రంగాల షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. సెన్సెక్స్ 300 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచింది.

సెన్సెక్స్ ఉదయం 81,504.36 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,101.32) ముగిసింది. ఇంట్రాడేలో 81,235.42– 81,643.88 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 323.83 పాయింట్ల లాభంతో 81,425.15 వద్ద స్థిరపడింది.

నిఫ్టీ సైతం ఓ దశలో 25 వేల మార్కు దాటి చివరికి 104.50 పాయింట్ల లాభంతో 24,973.10 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.10గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బీఈఎల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫైనాన్స్, టీసీఎస్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగియగా.. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 66.92 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3654 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

## ఆరోగ్య బీమా ప్రీమియంపై జీఎస్టీ మినహాయింపు ప్రజలకు శుభవార్త




కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలోని జీఎస్టీ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆరోగ్య బీమా ప్రీమియాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడమే కాకుండా, బీమా సంస్థలకు ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ వినియోగించే అవకాశం ఇవ్వడం ద్వారా వినియోగదారులకు మరియు బీమా పరిశ్రమకు రెండింటికీ ప్రయోజనం కలిగే విధంగా ఈ నిర్ణయం తీసుకుంది. మధ్యతరగతి మరియు వృద్ధులు వంటి వర్గాలకు ఆరోగ్య బీమా మరింత అందుబాటులోకి వస్తుంది. రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ సీఈఓ రాకేశ్ జైన్ ఈ నిర్ణయాన్ని గేమ్‌ఛేంజర్‌గా అభివర్ణించారు. ఈ మినహాయింపు వల్ల ప్రజలు తొందరగా బీమా తీసుకునేలా ప్రోత్సాహం లభించి, రిస్క్ పూల్ బలపడుతుంది. దీని వల్ల బీమా సంస్థలు బలంగా నిలవడంతో పాటు, దేశవ్యాప్తంగా ఆరోగ్య మరియు ఆర్థిక భద్రత పెరుగుతుంది. ఈ రీతిలో బీమా సేవలు సాధారణ కుటుంబాల ఆర్థిక ప్రణాళికలో భాగమయ్యే అవకాశాలు మెరుగవుతాయి. ఈ సంస్కరణ లక్షలాది కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు మరియు చిన్న వ్యాపారాలకు ఆరోగ్య రక్షణను మరింత సరసమైనదిగా చేస్తుంది, వారు తరచుగా ప్రీమియంలను తగ్గించడంతో బాధపడుతున్నారు. ప్రవేశ ఖర్చును తగ్గించడం ద్వారా, ఇది ఎక్కువ మంది వ్యక్తులు ముందుగానే కవరేజ్ పొందేలా ప్రోత్సహిస్తుంది, తద్వారా రిస్క్ పూల్‌ను బలోపేతం చేస్తుంది మరియు బీమా మెరుగుపరుస్తుంది.

## హైదరాబాద్‌లో రెండు కొత్త జిమ్‌లు తో ఎనిటైమ్ ఫిట్నెస్ విస్తరణ



ఎనిటైమ్ ఫిట్నెస్ ఇండియా, దేశంలో వేగంగా పెరుగుతున్న 24/7 జిమ్ ఫ్రాంచైజీ, హైదరాబాద్‌లో జూబ్లీ హిల్స్ మరియు కొండాపూర్ ప్రాంతాల్లో రెండు కొత్త క్లబ్స్ ప్రారంభించింది. దీని ద్వారా దక్షిణ భారతదేశంలో తమ ఉనికిని బలపరుస్తూ, స్థిరమైన వృద్ధికి బాటలు వేసింది. ఈ క్లబ్స్‌ను వికుల్ అగర్వాల్, మధు మందవ, వికాస్ క్వాత్రా వంటి ఫ్రాంచైజీ భాగస్వాములు నడుపుతున్నారు. అత్యాధునిక కార్డియో, స్ట్రెంగ్త్ ఎక్విప్మెంట్, ఫంక్షనల్ ట్రైనింగ్ ఏరియాలు, పర్సనల్ కోచింగ్, మరియు గ్రూప్ వర్కౌట్లను 24 గంటలూ అందించనున్న ఈ జిమ్‌లు, హైదరాబాద్ జీవనశైలికి అనుగుణంగా డిజైన్ చేయబడ్డాయి. సభ్యులకు బాడీ కంపోజిషన్ అనాలిసిస్, ఎనిటైమ్ ఫిట్నెస్ యాప్, 5,500 కంటే ఎక్కువ గ్లోబల్ క్లబ్స్‌కి యాక్సెస్ లభిస్తుంది. 2013లో ఇండియాలో ప్రవేశించిన తర్వాత, ఇప్పటికే 170ం క్లబ్స్‌తో ఉన్న సంస్థ, వచ్చే ఐదేళ్లలో 500 క్లబ్స్ లక్ష్యంగా పెట్టుకుంది.

## మహిళా బృందం భారీ మైనింగ్ మిషన్ ప్రారంభించి రికార్డు సృష్టించింది



లార్సన్ – టుబ్రో సంస్థకు చెందిన కన్‌స్ట్రక్షన్ %డ% మైనింగ్ మషీనరీ విభాగంలోని పూర్తిగా మహిళలతో కూడిన బృందం, ఝూరండ్‌లోని టాటా స్టీల్ నోయాముండి ఖనిజ గనిలో 100 టన్నుల గరిష్ట సామర్థ్యం గల కోమత్సు హెచ్‌డి785–7 డంప్ ట్రక్‌ను విజయవంతంగా అసెంబుల్ చేసి కమిషన్ చేసింది. ఇది భారతదేశంలో ఇటువంటి భారీ యంత్రాన్ని పూర్తిగా మహిళలు నిర్మించి, పరీక్షించి, ప్రారంభించిన తొలి సందర్భంగా నిలిచింది. కేవలం 6 రోజుల్లో, భారీ వర్షాల మధ్య ఈ మిషన్‌ను పూర్తిచేసిన బృందం, నెమ్మదిగా అన్నీ అధిగమిస్తూ ఇంజిన్ స్టార్ట్ చేసి, వ్యవస్థలన్నీ సమర్థంగా సమీకరించారు..

## నికాన్ జెడ్ఆర్ సినిమా కెమెరా విడుదల



నికాన్ తన తొలి పూర్తి-ఫ్రేమ్ సినిమా కెమెరా అయిన జెడ్ఆర్‌ను విడుదల చేసింది, ఇది రెడ్ డిజిటల్ సినిమాతో కలసి అభివృద్ధి చేయబడింది. ఇందులో 6కె రా వీడియో రికార్డింగ్, రెడ్ ఆర్3డి ఎన్ఇ కోడెక్, 32-బిట్ ఫ్లోట్ ఆడియో, మరియు ప్రొఫెషనల్ గుణాత్మకత కలిగిన అద్భుతమైన లక్షణాలు ఉన్నాయి. ఇది బలమైన డస్ట్ మరియు డ్రిప్-ప్రూఫ్ మాగ్నీషియం ఆలాయ్ బాడీతో తక్కువ బరువుతో వస్తోంది. ఫిల్మ్ మేకర్స్ కోసం వేవ్‌ఫార్మ్, లూట్ మానిటరింగ్ లభిస్తుంది.

## తెలంగాణలో వినియోగదారుల అభిరుచుల్లో ప్రీమియం టెక్నాలజీ వృద్ధి




అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025కి ముందు, తెలంగాణలో వినియోగదారులు అధునాతన స్మార్ట్‌ఫోన్‌లు, క్యూఎల్ఇడి/ఓఎల్ఇడి టీవీలు, ఆరోగ్య గాడ్జెట్లు వంటి ప్రీమియం ఉత్పత్తులపై దృష్టి సారిస్తున్నారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్, నల్గొండ వంటి పట్టణాల్లో కూడా ప్రీమియం టెక్నాలజీకి డిమాండ్ పెరుగుతోంది. అమెజాన్ రాష్ట్రంలో 57,000 మందికి పైగా విక్రేతలు, 18,000 స్థానిక దుకాణదారులను శ్రేయోభిలాషులతో కలిపి పనిచేస్తోంది. కంపెనీ మూడు ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, 500కి పైగా డెలివరీ స్టేషన్లు, మరియు 1,500 ఐహెచ్ఎస్ స్టోర్లు ఏర్పాటు చేసి వేగవంతమైన డెలివరీలకు అవకాశం కల్పించింది. ఏఐ ఆధారిత ఫీచర్లు, క్రియేటర్ ప్రోగ్రామ్‌లతో వినియోగదారుల కొరకు ఉత్తమ డీల్స్ అందుబాటులో ఉన్నాయి. సెప్టెంబర్ 23న ప్రారంభమయ్యే ఈ ఉత్సవానికి ప్రైమ్ సభ్యులకు ముందస్తు ప్రాప్యత లభించనుంది.

## సిద్ధాంత్ చతుర్వేదితో

### మ్యాక్స్ ఫ్యాషన్ నూతన దిశలో అడుగు




మ్యాక్స్ ఫ్యాషన్ తన తొలి పురుష బ్రాండ్ అంబాసిడర్‌గా నటుడు సిద్ధాంత్ చతుర్వేదిని ప్రకటిస్తూ భారత ఫ్యాషన్ ప్రపంచంలో సరికొత్త మలుపు తిప్పింది. "మీ కొత్తదనం ఎంత కొత్తది?" అనే క్యాంపెయిన్ ద్వారా వ్యక్తిత్వం, స్టైల్, సాంస్కృతిక ప్రాచుర్యాన్ని కలిపిన కొత్త తరాన్ని లక్ష్యంగా పెట్టుకుని ముందడుగు వేసింది. సిద్ధాంత్‌తో పాటు కల్కీ కొచ్లిన్, అలయా ఎఫ్ లాంటి బ్రాండ్ ప్రతినిధులు ఆధునిక భారత యువత యొక్క ట్రెండ్-వర్సటైల్ జీవనశైలిని ప్రతిబింబిస్తున్నారు. ప్రతి వారం కొత్త స్టైల్ కలెక్షన్లు అందిస్తూ, వ్యక్తిత్వాన్ని వెలిగించే దిశగా మ్యాక్స్ తన బ్రాండ్‌ను పునర్నిర్మించుకుంటోంది. సిద్ధాంత్ నటుడిగా మాత్రమే కాకుండా, కొత్త ఫ్యాషన్‌కు ప్రతిరూపంగా మారి, మ్యాక్స్ సాహసోపేత మార్పును సూచిస్తున్నాడు.

## ఎన్ఎస్ఈ పాలక మండలి

### ఛైర్మన్‌గా శ్రీనివాస్ ఇంజేటి నియామకం

జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) పాలక మండలి ఛైర్మన్‌గా పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్ శ్రీ. శ్రీనివాస్ ఇంజేటి నియమితులయ్యారు. ఈ రోజు నుండి ఈ నియామకాన్ని సెబీ ఆమోదించింది. 1983 బ్యాచ్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన శ్రీనివాస్ ఇంజేటికి కార్పొరేట్ రూల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, పాలసీ, గవర్నెన్స్ రంగాల్లో నాలుగు దశాబ్దాల అనుభవం ఉంది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో కేంద్ర కార్యదర్శిగా, అలాగే ఐఎఫ్ఎస్‌సిఏ వ్యవస్థాపక ఛైర్మన్‌గా, ఖేలో ఇండియా వంటి కీలక కార్యక్రమాలను రూపొందించిన స్పోర్ట్స్ సెక్రటరీగా కీలక భూమిక పోషించారు. మిషన్లలో కూడా సేవలందించారు.

THIS IS A PUBLIC ANNOUNCEMENT FOR INFORMATION PURPOSES ONLY. THIS IS NOT A PROSPECTUS ANNOUNCEMENT AND DOES NOT CONSTITUTE AN INVITATION OR OFFER TO ACQUIRE, PURCHASE OR SUBSCRIBE TO SECURITIES. NOT FOR RELEASE, PUBLICATION OR DISTRIBUTION, DIRECTLY OR INDIRECTLY OUTSIDE INDIA.

(Please scan this QR Code to view this Corrigendum)

RSB RETAIL INDIA LTD.

# RSB RETAIL INDIA LIMITED

*(formerly known as R S Brothers Retail India Limited)*

Our Company was incorporated as 'R S Brothers Retail India Private Limited' at Hyderabad, Andhra Pradesh (currently Telangana) as a private limited company under the Companies Act, 1956, pursuant to the certificate of incorporation dated March 31, 2008, issued by the Registrar of Companies, Andhra Pradesh and acquired the business of R-9000 Textiles & Garments, pursuant to transfer deed dated May 1, 2008. Subsequently, pursuant to the conversion of our Company into a public limited company and pursuant to a special resolution passed by our Shareholders at the EGM held on September 11, 2024, the name of our Company was changed to *"R S Brothers Retail India Limited"*, and the Registrar of Companies, Central Processing Centre issued a fresh certificate of incorporation on October 22, 2024. Further, pursuant to a board resolution dated January 18, 2025 and shareholders resolutions dated January 21, 2025, the name of our Company was changed to *"RSB Retail India Limited"* and the Registrar of Companies, Central Processing Centre issued a fresh certificate of incorporation on February 7, 2025. For details in relation to changes in the name and registered office of our Company, see *"History and Certain Corporate Matters - Brief history of our Company"* on page 211 of the DRHP. *(as defined below)*.

**Registered and Corporate Office:** Door No:7-2-1740, Opposite to Fire Station Office, Main Road, Sanath Nagar, Rangareddi district, Hyderabad - 500 018, Telangana, India; **Telephone:** 040 6742 9915; **Contact Person:** T S Maharani, Company Secretary and Compliance Officer; **E-mail:** cs@rsbretail.com; **Website:** www.rsbretail.com; **Corporate Identity Number:** U47510TG2008PLC058454

## NOTICE TO INVESTORS: CORRIGENDUM TO THE DRAFT RED HERRING PROSPECTUS DATED AUGUST 14, 2025 (THE "DRAFT RED HERRING PROSPECTUS" OR THE "DRHP") (THE "CORRIGENDUM")

**INITIAL PUBLIC OFFER OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH ("EQUITY SHARES") OF RSB RETAIL INDIA LIMITED ("COMPANY") FOR CASH AT A PRICE OF ₹[●] PER EQUITY SHARE (INCLUDING A SHARE PREMIUM OF ₹[●] PER EQUITY SHARE) ("OFFER PRICE") AGGREGATING UP TO ₹[●] MILLION COMPRISING A FRESH ISSUE OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹5,000.00 MILLION BY OUR COMPANY ("FRESH ISSUE") AND AN OFFER FOR SALE OF UP TO 29,878,946 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION ("OFFERED SHARES") BY THE PROMOTER SELLING SHAREHOLDERS, CONSISTING OF UP TO 2,689,105 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY POTTI VENKATESWARLU, UP TO 2,689,105 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY SEERNA RAJAMOULI, UP TO 2,390,316 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY TIRUVEEDHULA PRASADA RAO, UP TO 2,689,105 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY POTTI VENKATA SAI ABHINAY, UP TO 2,689,105 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY SEERNA SURESH, UP TO 1,792,737 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY TIRUVEEDHULA RAKESH, UP TO 1,792,737 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY TIRUVEEDHULA KESHAV GUPTA, (COLLECTIVELY THE "PROMOTER SELLING SHAREHOLDERS") AND BY PROMOTER GROUP SELLING SHAREHOLDERS, CONSISTING OF UP TO 597,579 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY POTTI VENKATA SUJATHA, UP TO 1,493,947 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY MATURU VENKATA LAKSHMI SINDHU, UP TO 1,493,947 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY POTTI VENKATA LAKSHMI SPANDANA, UP TO 811,000 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY SEERNA SUVARNA, UP TO 2,774,473 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY GOURISHETTY LALITHA AND UP TO 5,975,790 EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH AGGREGATING UP TO ₹[●] MILLION BY POTTI MALATHI LAKSHMI KUMARI, (COLLECTIVELY, THE "PROMOTER GROUP SELLING SHAREHOLDERS", TOGETHER WITH THE PROMOTER SELLING SHAREHOLDERS THE "SELLING SHAREHOLDERS"), AND SUCH EQUITY SHARES OFFERED BY THE SELLING SHAREHOLDERS ("OFFER FOR SALE", AND TOGETHER WITH THE FRESH ISSUE, THE "OFFER").**

**THE OFFER MAY INCLUDE A RESERVATION OF UP TO [●] EQUITY SHARES OF FACE VALUE OF ₹2 EACH, AGGREGATING UP TO ₹[●] MILLION (CONSTITUTING UP TO [●]% OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY), FOR SUBSCRIPTION BY ELIGIBLE EMPLOYEES ("EMPLOYEE RESERVATION PORTION"). OUR COMPANY, IN CONSULTATION WITH THE BRLMS MAY OFFER A DISCOUNT OF ₹[●] PER EQUITY SHARE OF FACE VALUE OF ₹2 EACH, TO ELIGIBLE EMPLOYEES BIDDING IN THE EMPLOYEE RESERVATION PORTION ("EMPLOYEE DISCOUNT"), SUBJECT TO NECESSARY APPROVALS AS MAY BE REQUIRED. THE OFFER LESS THE EMPLOYEE RESERVATION PORTION IS HEREINAFTER REFERRED TO AS THE "NET OFFER". THE OFFER AND THE NET OFFER SHALL CONSTITUTE [●] % AND [●] % OF THE POST-OFFER PAID-UP EQUITY SHARE CAPITAL OF OUR COMPANY, RESPECTIVELY.**

With reference to the DRHP dated August 14, 2025, filed by the Company with SEBI and the Stock Exchanges in relation to the Offer on August 15, 2025, potential Bidders should note the following:

The name of ***"SV & RS Projects"*** appearing and forming part of the Promoter Group as disclosed in *"Our Promoters and Promoter Group - Entities forming part of our Promoter Group"* on page 245-246 of the DRHP should be read as follow ***"Sindhu Textiles and Garments"***.

The information in this Corrigendum modifies and updates the information in the DRHP, and the DRHP should be read in conjunction with this Corrigendum. Any reference to the names of the *Entities forming part of our Promoter Group* shall be read to be updated as above. Please note that this Corrigendum does not reflect any changes that have occurred between the date of filing of the DRHP and the date hereof, and the information included in the DRHP will be suitably updated, including to the extent stated in this Corrigendum, as may be applicable, in the Red Herring Prospectus and the Prospectus, as and when filed with the RoC, the SEBI and the Stock Exchanges.

| BOOK RUNNING LEAD MANAGERS | | | REGISTRAR TO THE OFFER |
|---|---|---|---|
| motilal oswal Investment Banking | HDFC BANK | IIFL CAPITAL | KFINTECH |
| **Motilal Oswal Investment Advisors Limited**<br>Motilal Oswal Tower, Rahimtullah Sayani Road<br>Opposite Parel ST Depot, Prabhadevi,<br>Mumbai - 400 025<br>Maharashtra, India<br>**Telephone:** + 91 22 7193 4380<br>**E-mail:** rsbril.ipo@motilaloswal.com<br>**Website:** www.motilaloswalgroup.com<br>**Investor grievance E-mail:** moiaplredressal@motilaloswal.com<br>**Contact person:** Sankita Ajinkya/ Kunal Thakkar<br>**SEBI registration number:** INM000011005 | **HDFC Bank Limited**<br>Investment Banking Group, Unit no. 701, 702 and 702-A, 7th floor, Tower 2 and 3,<br>One International Centre, Senapati Bapat Marg<br>Prabhadevi, Mumbai - 400 013<br>**Tel:** +91 22 3395 8233<br>**Email:** rsbril.ipo@hdfcbank.com<br>**Website:** www.hdfcbank.com<br>**Investor grievance ID:** investor.redressal@hdfcbank.com<br>**Contact person:** Bharti Ranga / Souradeep Ghosh<br>**SEBI Registration number:** INM000011252 | **IIFL Capital Services Limited**<br>*(formerly known as IIFL Securities Limited)*<br>24th Floor, One Lodha Place<br>Senapati Bapat Marg, Lower Parel (W)<br>Mumbai - 400 013, Maharashtra, India<br>**Telephone:** +91 22 4646 4728<br>**Email:** rsbrothers.ipo@iiflcap.com<br>**Investor grievance ID:** ig.ib@iiflcap.com<br>**Contact person:** Yogesh Malpani / Pawan Jain<br>**Website:** www.iiflcap.com<br>**SEBI Registration number:** INM000010940 | **KFin Technologies Limited**<br>Selenium Tower B, Plot No. 31 and 32,<br>Gachibowli, Financial District,<br>Nanakramguda, Serilingampally<br>Hyderabad-500 032, Telangana, India<br>**Tel:** +91 40 6716 2222<br>**E-mail:** rsb.ipo@kfintech.com<br>**Investor grievance e-mail:** einward.ris@kfintech.com<br>**Website:** www.kfintech.com<br>**Contact person:** M Murali Krishna<br>SEBI Registration number: INR000000221 |

All capitalised terms used in this Corrigendum shall, unless specifically defined or unless the context otherwise requires, have the meaning ascribed to them in the DRHP.

For **RSB RETAIL INDIA LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
**T S Maharani**
Company Secretary and Compliance Officer

**Place:** Hyderabad, Telangana
**Date:** September 10, 2025

**RSB RETAIL INDIA LIMITED** is proposing, subject to applicable statutory and regulatory requirements, receipt of requisite approvals, market conditions and other considerations, to undertake an initial public offering of its Equity Shares and has filed the DRHP dated August 14, 2025 with SEBI and the Stock Exchanges on August 15, 2025. The DRHP shall be available on the website of SEBI at www.sebi.gov.in, and is available on the websites of the Stock Exchanges i.e. BSE and NSE at www.bseindia.com and www.nseindia.com, respectively, on the website of the Company at www.rsbretail.com and the websites of the BRLMs, i.e., Motilal Oswal Investment Advisors Limited, HDFC Bank Limited and IIFL Capital Services Limited *(formerly known as IIFL Securities Limited)* at www.motilaloswalgroup.com, www.hdfcbank.com and www.iiflcap.com, respectively. Any potential investors should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risk, see "Risk Factors" beginning on page 35 of the DRHP.

Potential investors should not rely on the DRHP filed with SEBI and the Stock Exchanges, and should instead rely on their own examination of the Company and the Offer, including the risks involved, for making any investment decision.

The Equity Shares have not been and will not be registered under the United States Securities Act of 1933 (the "**U.S. Securities Act**") or any other applicable law of the United States and, unless so registered, may not be offered or sold within the United States except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and applicable state securities laws.

Accordingly, the Equity Shares are being offered and sold (a) in the United States only to "qualified institutional buyers" (as defined in Rule 144A under the U.S. Securities Act and referred to in the Draft Red Herring Prospectus as "**U.S. QIBs**"), in transactions exempt from the registration requirements of the U.S. Securities Act, and (b) outside of the United States in offshore transactions as defined in and in compliance with Regulation S and the applicable laws of the jurisdiction where those offers and sales occur. There will be no public offering in the United States.

Adfactors 432/25

# దేశాభివృద్ధికి కృషి చేస్తా

- ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షాలు రెండూ అవసరమే
- ప్రతీది రాజకీయం చేయొద్దని ప్రతిపక్షాలకు హితవు
- ఉపరాష్ట్రపతిగా విజయం తర్వాత సీపీ రాధాకృష్ణన్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ప్రతిపక్ష 'ఇండియా' కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై 152 ఓట్ల తేడాతో ఆయన విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం తన విజయంపై రాధాకృష్ణన్ మీడియాతో మాట్లాడారు.ఇది ప్రతి భారతీయుడి విజయంగా అభివర్ణించారు. ఉపరాష్ట్రపతిగా దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రకటించారు. అందరం కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ప్రధాని మోదీ సంకల్పం వికసిత భారత్ సాధించాలంటే ప్రతి విషయంలో రాజకీయాలు చేయకూడదన్నారు. అలాగే, ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ సమానంగా అవసరమని, ఇవి ఒకే నాణానికి రెండు వైపులని వ్యాఖ్యానించారు. "2047 నాటికి వికసిత్ భారత్ సాధించాలంటే, ప్రతి విషయంలోనూ రాజకీయాలు చేయకూడదు. ఇకపై మనం అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. నా కొత్త బాధ్యతలో దేశ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తాను. ప్రజాస్వామ్యంలో అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు రెండూ ముఖ్యమైనవి. అవి ఒకే నాణానికి రెండు వైపుల లాంటివి. ప్రజాస్వామ్య ప్రయోజనాలు పరిగణనలోకి ముందుకుసాగుతాను"

**సీపీ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి :** జాతీయవాద భావజాలం విజయం ఎన్నికల ప్రచారంలో ప్రతిపక్ష ఇండియా కూటమి చేసిన ప్రచారాన్ని కూడా సీపీ రాధాకృష్ణన్ తనదైన శైలిలో స్పందించారు. 'ఇండియా' కూటమి ఈ పోటీని ఒక సైద్ధాంతిక పోరాటంగా అభివర్ణించిందన్నారు. ప్రతి ప్రభుత్వ పదవికి కొన్ని ప్రాముఖ్యతలు, పరిమితులు ఉంటాయని, ఆ పరిధిలోనే పని చేయాల్సి ఉంటుందని సీపీ రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు. ఎన్నిక వరకే రాజకీయాలు చేయాలని, ఆ తర్వాత పాలిటిక్స్ను పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు."ప్రతి పదవి ముఖ్యమైనదే. ప్రతి పదవికి దాని సొంత పరిమితులు ఉంటాయి. ఆ పరిధిలో ఉండి మనం పని చేయాలని అర్థం చేసుకోవాలి. అవతలి పక్షం (ఇండియా కూటమి) ఇది ఒక సైద్ధాంతిక పోరాటమని చెప్పింది. కానీ ఓటింగ్ సరళిని బట్టి చూస్తే, జాతీయవాద భావజాలం విజయం సాధించిందని మనకు అర్థమవుతుంది" అని -సీపీ రాధాకృష్ణన్ అన్నారు.ప్రధాని మోదీ, రాష్ట్రపతి అభినందనలు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. ఫలితాలు విడుదలైన అనంతరం కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, ప్రహ్లాద్ జోషి, జేపీ నడ్డాతో కలిసి రాధాకృష్ణన్ ఇంటికి మోదీ వెళ్లారు. అలాగే, ఎక్స్ ద్వారా కూడా మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో విజయం సాధించినందుకు సీపీ రాధాకృష్ణన్ జీకి అభినందనలు. ఆయన జీవితం ఎల్లప్పుడూ సమాజానికి సేవ చేయడానికి, పేదలను, అట్టడుగు వర్గాలను శక్తివంతం చేయడానికి అంకితమైంది. ఆయన ఒక గొప్ప ఉపరాష్ట్రపతిగా ఉంటారని, మన రాజ్యాంగ విలువలను బలోపేతం చేస్తారని, పార్లమెంటరీ చర్చను మెరుగుపరుస్తారని విశ్వసిస్తున్నాను అని మోదీ ట్వీట్ చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా సీపీ రాధాకృష్ణన్కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా జీవితంలో ఆయనకు ఉన్న దశాబ్దాల అనుభవం దేశాభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం లేని సర్కారు

- వాటిని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం
- దేశం ఐక్యంగా ఉందంటే గాంధీ, పటేల్, నెహ్రూ చలువే
- ఇప్పుడు రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని కోరుకోని వ్యక్తుల చేతిలో పాలన
- ప్రధాని మోడీ, అమిత్ షాలపై ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గే-తీవ్ర విమర్శలు
- ఉపరాష్ట్రపతి ఎన్నికలలో తమకు ఎన్ని ఉన్నాయో అన్ని ఓట్లు వచ్చాయి



న్యూఢిల్లీ : రాజ్యాంగాన్ని సురక్షితంగా ఉంచడం, ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఉద్దేశం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలకు లేదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జు ఖర్గే ఆరోపించారు. గుజరాత్లోని జునాగఢ్లో విలేకరులతో మాట్లాడిన ఖర్గే, రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడమే ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ లాంటి వారి వల్లే దేశం ఐక్యంగా ఉందన్నారు. నేడు మరో ఇద్దరు వ్యక్తులు మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని కోరుకోవడం లేదని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు అనుకోవడం లేదని ఖర్గే ఆరోపించారు."ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేయడం సహజం. రాజ్యాంగాన్ని కాపాడడం, ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా ఉంచడమే మా లక్ష్యం. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లాభాయ్ పటేల్ లాంటి గొప్ప వ్యక్తులు ఇక్కడే జన్మించి స్వాతంత్ర్యాన్ని సంపాదించారు. వీరిద్దరూ ఎంతో గౌరవప్రదమైన వ్యక్తులు. ఈ దేశం ఐక్యంగా ఉండడానికి కారణం ఈ ఇద్దరు వ్యక్తులే. కానీ మరో ఇద్దరు వ్యక్తులకు మాత్రం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం సురక్షితంగా ఉండడం ఇష్టం లేదు." అని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు.అటు ఉపరాష్ట్రపతి ఎన్నిక ఫలితాలపై స్పందించిన ఖర్గే, ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల యుద్ధమనేది సాధారణమని వ్యాఖ్యానించారు. తమకు మెజార్టీ లేదని, తమకు ఎన్ని ఉన్నాయో అన్ని ఓట్లు వచ్చాయని గుర్తు చేశారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్పై దర్యాప్తు జరగాలని కోరారు. "ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఒకవేళ ఇండీ కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరిగితే కచ్చితంగా దర్యాప్తు చేయించాలి. క్రాస్ ఓటింగ్ అనేది చాలా తీవ్రమైన అంశం. ఇప్పుడు మీరు చెబుతున్నది నిజమా కాదా అని శాస్త్రీయమైన విచారణ జరగాల్సిన అవసరం ఉంది" అని అభిప్రాయపడ్డారు.అంతకుముందే ఇండీ కూటమిలో క్రాస్ ఓటింగ్ జరిగిందంటూ కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్లో పోస్ట్ చేశార. "ఇండీ కూటమిలోని కొందరు ఎంపీలకు నా ధన్యావాదాలు. కొందరు వారి మనసాక్షి ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్కు ఓటు వేశారు. కానీ మా ఎన్డీఏ కుటుంబ సభ్యులు మాత్రం ఐక్యంగా ఉన్నారు. నిజమైన దేశభక్తుడు, సమర్థుడైన ఉపరాష్ట్రపతిని ఎన్నుకున్నందుకు అందరికి ధన్యావాదాలు." అని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.

**రాధాకృష్ణన్కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువ :** పార్లమెంటు ఉభయసభల్లో సీట్లు 788 ఉండగా రాజ్యసభలో ఆరు, లోక్సభలో ఒకటి ఖాళీగా ఉండటంతో 781 మందికి ఓటువేసే హక్కు లభించింది. %దీజీణ%కి చెందిన ఏడుగురు, %దీ=ూ% 4, శిరోమణి అకాలీదళ్కు చెందిన ఒకరు ఓటింగ్కు దూరంగా ఉండగా 769 మంది ఎంపీలకు ఓటింగ్ అవకాశం దక్కింది. పోలింగ్ ముగిసేటప్పటికి 767 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. చెల్లని ఓట్లు 15 చొప్పున ఉండగా చెల్లుబాటైన ఓట్లలో ఎన్డీయే అభ్యర్థికి 60.10శాతం, ప్రతిపక్షాల అభ్యర్థికి 39.89శాతం ఓట్లు వచ్చాయి. అయితే రాధాకృష్ణన్కు ఊహించిన దానికంటే 14 ఓట్లు ఎక్కువ రాగా, జస్టిస్ సుదర్శన్రెడ్డికి ఆ మేరకు తగ్గాయి. ప్రతిపక్షాలవైపు ఉన్నవారు %చీణూ% అభ్యర్థికి క్రాస్ ఓటింగు చేసినట్లు స్పష్టమవుతోంది. దాదాపు 40 మంది ఎంపీలు ఆత్మ ప్రబోధానుసారం ఓట్లువేశారని లోక్సభలో %దీజూ% చీఫ్ విప్ సంజయ్ జాయస్వాల్ చెప్పారు

# నోయిడాలో తెలుగు విద్యార్థి దారుణ హత్య

ఉత్తరప్రదేశ్ గ్రేటర్ నోయిడాలో తెలుగు విద్యార్థి దారుణ హత్యకు గురయ్యాడు.. ఆ విద్యార్థిని కాల్చిచంపిన రూమ్మేట్ కూడా ఆత్మహత్యకు పాల్పడటం కలకలం రేపింది. దీపక్ హత్య తర్వాత తానూ కాల్చుకుని దేవాన్ష్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన నోయిడాలోని నాలెడ్జ్ పార్క్లోని ఒక ప్రైవేట్ హాస్టల్ గదిలో చోటుచేసుకుంది. మరణించిన వారు ఇద్దరూ కూడా స్నేహితులని పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం.. ఏపీ పల్నాడు జిల్లా చిలకలూరిపేట మాజీ కౌన్సిలర్ దివ్వెల రత్తయ్య కుమారుడు దీపక్ నోయిడాలోని బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. హాస్టల్లోని ఒక గదిలో ఆగ్రాకు చెందిన దేవాన్ష్ చౌహాన్తో కలిసి దీపక్ ఉంటున్నాడు. మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో.. ఇద్దరి మధ్య గొడవ మొదలైందని, రూమ్లో నుంచి కాల్పుల శబ్దం వినిపించిందని సెక్యూరిటీ గార్డ్ హాస్టల్ వార్డెన్కు సమాచారం ఇచ్చాడు. సిబ్బంది బాల్కనీ నుంచి వెళ్లి కిటికీ అద్దాలు పగులగొట్టి లోపలికి వెళ్లి చూసేసరికి దీపక్, దేవాన్ష్ రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గమనించారు. తలలో బుల్లెట్ దిగడంతో దీపక్ అక్కడికక్కడే మరణించాడు. మరో విద్యార్థి దేవాన్ష్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ బుధవారం చనిపోయాడు. దీపక్ మరణ వార్త విని చిలకలూరిపేట మాజీ కౌన్సిలర్ దివ్వెల రత్తయ్య కుటుంబ సభ్యులు నోయిడాకు వెళ్లారు.నాలెడ్జ్ పార్క్-3 లోని ఆర్సిఐ విద్యా విహార్ హాస్టల్లో ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. ఆంధ్రప్రదేశ్కు చెందిన దీపక్ కుమార్ (22), ఆగ్రాకు చెందిన దేవాన్ష్ చౌహాన్ (23) అనే ఇద్దరు విద్యార్థులు బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ టెక్నాలజీ (బిమ్టెక్)లో పిజిడిఎం ప్రోగ్రామ్లో చేరారు. ఇద్దరూ కూడా ఒకే హాస్టల్ గదిలో ఉంటున్నట్లు తెలుస్తోంది.. ఈ క్రమంలో మంగళవారం ఇద్దరి మధ్య గొడవజరిగిందని హాస్టల్ నిర్వాహకులు పేర్కొంటున్నారు. దేవాన్ష్ చౌహాన్.. దీపక్ ను కాల్చి.. అనంతరం చనిపోయాడని పోలీసులు తెలిపారు.రెండు బుల్లెట్లు ఒకే లైసెన్స్ గల రివాల్వర్ నుంచి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. తుపాకీ పూర్తిగా లోడ్ చేసి ఉందని.. అది చౌహాన్ తండ్రి సురేందర్ సింగ్ చౌహాన్ కు చెందినదని తెలిపారు. ఆయన ఆగస్టు 31న యుపి ఎస్టీఎఫ్ లో సర్కిల్ ఆఫీసర్ గా పదవీ విరమణ చేశారు.



గత శనివారం తన తండ్రి వీడ్కోలు పార్టీకి హాజరయ్యేందుకు ఇంటికి వెళ్ళిన చౌహాన్, మంగళవారం ఉదయం తన హాస్టల్ కు బయలుదేరినప్పుడు తుపాకీని దొంగచాటుగా తీసుకెళ్లాడని తెలిపారు. సంఘటన జరగడానికి కేవలం రెండు గంటల ముందే చౌహాన్ హాస్టల్కు చేరుకున్నాడని.. ఆ తర్వాత ఈ ఘటన జరిగినట్లు పేర్కొంటున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం

- పొరుగు దేశాల్లో పరిస్థితి చూడండి
- ఆ దేశాల నేతలు వేరొక చోట తలదాల్చుకునే స్థితి
- బిల్లుల ఆమోదంపై రాష్ట్రపతి, గవర్నర్లు తీరు కేసుపై వాదనలు
- ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : నేపాల్లో యువత నిరసనలు హింసాత్మకంగా మారాయి. దీంతో అక్కడ రాజకీయ సంక్షోభం ఏర్పడింది. కొన్ని నెలల క్రితం బంగ్లాదేశ్లోనూ ఇదే పరిస్థితి. ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా.. దేశాన్ని వీడి భారత్లో తలదాచుకుంటున్నారు. ఈ పరిణామాల నడుమ ఓ కేసు విచారణ సమయంలో భారత సర్వోన్నత న్యాయస్థానం ) కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్లోని పరిస్థితులను ఉటంకిస్తూ.. మన రాజ్యాంగం పట్ల గర్వపడుతున్నట్లు పేర్కొంది.రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.ఈక్రమంలోనే రాజ్యాంగాన్ని ప్రస్తావించిన సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్.. ప్రజాప్రాముఖ్యం కలిగిన లేదా ప్రజలను ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై సుప్రీం కోర్టు సలహా కోరే హక్కు రాష్ట్రపతికి ఉందన్నారు. "మన రాజ్యాంగం చూసి గర్విస్తున్నాం. పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి. నేపాల్లో పరిస్థితి గమనించండి" అని వ్యాఖ్యానించారు. "అవును.. బంగ్లాదేశ్లోనూ" అంటూ జస్టిస్ విక్రమ్నాథ్ స్పందించారు.దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్'కు సన్నాహాలు.. ఈసీ కీలక భేటీ బిల్లులను నెల రోజులకు పైగా రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్ల అధికారాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించారు. అటువంటి కేసులు తక్కువే ఉన్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం ఆమోదించిన అన్ని బిల్లుల్లో 90 శాతం బిల్లులకు గవర్నర్ నెలలోపే సమ్మతి తెలుపుతారని చెప్పారు. 1970 నుంచి 2025 వరకు తమిళనాడుకు చెందిన ఏడు బిల్లులు సహా కేవలం 20 బిల్లులు మాత్రమే రిజర్వ్లో ఉన్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

# సమస్యను మీరే పరిష్కరించుకోండి

- నేపాల్లో తిరుగుబాటుపై చైనా తొలి ప్రకటన
- సామాజిక క్రమం, స్థిరత్వాన్ని పునరుద్ధరించాలి



చైనా : నేపాల్లో కొనసాగుతున్న గందరగోళం, తిరుగుబాటుపై చైనా ప్రకటన విడుదల చేసింది. నేపాల్లోని అన్ని పార్టీలు సమిష్టిగా ఉండి.. దేశీయ సమస్యలను పరిష్కరించుకోవాలని, సామాజిక క్రమం, స్థిరత్వాన్ని పునరుద్ధరించాలని చైనా కోరింది. నేపాల్ పరిస్థితిపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ తొలిసారి మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. "చైనా, నేపాల్ దేశాలు సాంప్రదాయక, స్నేహపూర్వక పొరుగు సంబంధాలను కలిగి ఉన్నాయి. నేపాల్లోని అన్ని పార్టీలు ఏకతాటిపైకి వచ్చి దేశీయ సమస్యలను పరిష్కరించుకోవాలి. సామాజిక క్రమాన్ని, ప్రాంతీయ స్థిరత్వాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించుకుంటారని మేము ఆశిస్తున్నాం" అని పేర్కొన్నారు. నేపాల్లోని చైనా పౌరుల భద్రత గురించి ప్రస్తావించారు. ఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం జరిగినట్లు వార్తలు రాలేదని లిన్ అన్నారు. నేపాల్లోని తమ పౌరులను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు. చైనా రాయబార కార్యాలయం అత్యవసర భద్రతా వ్యవస్థను ప్రారంభించిందని, పౌరుల భద్రత దృష్టిసారించాలని చైనా తరపున కోరారు.సోషల్ మీడియా నిషేధంపై నేపాల్లో ప్రారంభమైన జెన్-జి ఉద్యమం కారణంగా.. ప్రధాన మంత్రి కేపీ శర్మ ఓలి రాజీనామా చేయాల్సి వచ్చింది. ప్రభుత్వం సైతం కూలిపోయింది. ఓలి అధికారంలో ఉన్నప్పుడు చైనాకు మంచి దోస్తుగా పేరుంది. చైనాతో నేపాల్ వ్యూహాత్మక సంబంధాలను మరింతగా పెంచుకోవడంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. కానీ ఓలి రాజీనామాపై లిన్ జియాన్ స్పందించకపోవడం గమనార్హం.
ఇటీవలే షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి కేపీ శర్మ ఓలి చైనాను సందర్శించారు. ఈ పర్యటనలో రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్పై విజయానికి గుర్తుగా సెప్టెంబర్ 3న జరిగిన చైనా సైనిక కవాతుకు కూడా హాజరయ్యారు. ఓలి చైనా నుంచి తిరిగి వచ్చిన కొద్ది రోజులకే, నేపాల్లో నిరసనలు ప్రారంభమయ్యాయి. ఓలి ప్రభుత్వం ఇటీవల 26 సోషల్ మీడియా యాప్లను నిషేధించాలనే నిర్ణయం అగ్నికి ఆజ్యం పోసింది. దీంతో ఉద్యమం ఉధృతంగా మారి ప్రభుత్వం పడిపోయింది.

# ఫ్రాన్స్‌లో చెలరేగిన అల్లర్లు..అట్టుడికిన వీధులు

## బస్సులకు నిప్పుపెట్టిన ఆందోళనకారులు



ఫ్రాన్స్ : ఫ్రాన్స్లో చెలరేగిన అల్లర్లు..అట్టుడికిన వీధులు..బస్సులకు నిప్పుపెట్టిన ఆందోళనకారులు ఫ్రాన్స్?లో బుధవారం(సెప్టెంబర్10) అల్లర్లు చెలరేగాయి. ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు ఆందోళనకారులు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ పై ఒత్తిడి పెంచేందుకు పెద్ద ఎత్తున నిరసనకారులు రోడ్లపైకి వచ్చారు. బస్సులను తగలబెట్టారు.. రోడ్లను బ్లాక్ చేశారు..దుకాణాలను ధ్వంసం చేశారు.
వీధుల్లో విధ్వంసం సృష్టించారు. రంగంలోకి దిగిన పోలీసులు మూకలను అడ్డుకునేందుకు బాష్పవాయువు ప్రయోగించారు. దీంతో ఫ్రాన్స్ రాజధాని పారిస్ లో భారీ హింస చెలరేగింది. ఈ ఘటనలో 200 మందికిపైగా నిరసనకారులను అరెస్ట్ చేశారు **నిరసనలకు ప్రధాన కారణాలు :** ప్రభుత్వ ఆర్థిక విధానాలు.. దేశవ్యాప్తంగా ప్రజలు ప్రభుత్వ ఆర్థిక విధానాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.కొత్త ప్రధానమంత్రి నియామకం..ప్రెసిడెంట్ మాక్రాన్ తన సన్నిహితుడైన సెబాస్టియన్ లెకోర్నును కొత్త ప్రధానమంత్రిగా నియమించడం ప్రజల ఆగ్రహానికి మరో ముఖ్య కారణం. బుధవారం లెకోర్ను తన పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ ఆందోళనలు మరింత తీవ్రమయ్యాయి.ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తన సన్నిహితుడు అయిన సెబాస్టియన్ లెకోర్నును ప్రధానమంత్రిగా నియమించడంతో దేశవ్యాప్తంగా ఆందోళనకారులు బ్లాక్ ఎవ్రీథింగ్ నిరసనలు చేపట్టారు. ఆందోళనకారులను అడ్డుకునేందుకు దాదాపు 80వేల మంది పోలీసులు మోహరించారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా సవరణ

- ఇప్పటికే బీహార్లో ఎస్ఐఆర్ పేరుతో సవరణలు
- అక్టోబర్ నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభమయ్యే అవకాశం
- ఇందుకు అనుగుణంగా సన్నాహాలు చేస్తున్న ఈసీ



న్యూఢిల్లీ : అక్టోబర్ నుంచి దేశవ్యాప్తంగా ఓటర్ జాబితాల ప్రత్యేక సవరణ ప్రారంభం కానున్నట్లు ఎలక్షన్ కమీషన్ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశంలో దీనిపై చర్చించారు, ఆమోదం కూడా లభించినట్లు తెలుస్తోంది. బీహార్ ఎన్నికలు ముగిసే లోపు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రకటన రావచ్చు. కాన్ఫరెన్స్ కమ్ వర్క్ షాప్ సందర్భంగా ఓటర్ జాబితా సవరణకు ఎంత త్వరగా సిద్ధంగా ఉండొచ్చని కేంద్ర ఎన్నికల సంఘం అడిగినట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ నాటికి ప్రాథమిక పనులు పూర్తవుతాయని, అక్టోబర్ లో ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుందని చాలా మంది అధికారులు కమిషన్కు హామీ ఇచ్చారని తెలుస్తోంది.కేంద్ర ఎన్నికల సంఘం బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటర్ జాబితా సవరణను నిర్వహించింది. ఈ ప్రక్రియ దేశవ్యాప్తంగా విస్తరించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సవరణ ప్రధాన లక్ష్యం మరణించిన వారి పేర్లు, వేరే ప్రాంతానికి మారిన ఓటర్లను జాబితా నుంచి తొలగించడం, అక్రమ ఓటర్లను ఏరిపారేయడం.ఇటీవల బీహార్ రాష్ట్రంలో కేంద్రం ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన అమలు చేయడం సంచలనంగా మారింది. అక్రమ ఓటర్ల గుర్తించి, ఎన్నికల జాబితా నుంచి వారి పేర్లను తొలగిస్తోంది. అయితే, ఈ ప్రక్రియను ప్రతిపక్షాలైన కాంగ్రెస్, ఆర్జేడీ వంటి పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఎన్నికల కమిషన్పై విమర్శలు చేస్తున్నాయి. బీజేపీ-ఈసీ కలిసి ఓట్ల చోరీకి పాల్పడుతోందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ఎస్ఐఆర్ని సవాల్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు, కొన్ని సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ చర్య వల్ల చాలా మంది పౌరులు తమ ఓటు హక్కును ఉపయోగించుకోలేరని ప్రతిపక్షాలు సుప్రీంని ఆశ్రయించాయి. అయితే, అసెంబ్లీ ఎన్నికలు జరగబోయే బీహార్లో ఎన్నికల సంఘం నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. సుప్రీంకోర్టు దీనిని "రాజ్యాంగ ఆదేశం"గా పేర్కొంది. రాజ్యాంగ సంస్థ పనితీరులో జోక్యం చేసుకోలేమని చెప్పింది. ఇటీవల బీహార్లో ఈ ప్రక్రియ ద్వారా 65 లక్షల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తీసేశారు.

# నేపాల్ తాత్కాలిక ప్రధానిగా సుశీలా కర్కీ

- నేపాల్ చీఫ్ జస్టిస్గా పనిచేసిన తొలి మహిళ
- సుశీలా కర్కీకి మద్దతుగా నిలిచిన యువత



ఖాట్మండ్ : సోషల్ మీడియా బ్యాన్కు వ్యతిరేకంగా జెన్-జెడ్ యువతి చేసిన నిరసనలు నేపాల్లో హోరెత్తాయి. సోమవారం జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపైకి భద్రతా బలగాలు కాల్పులు జరపడంతో 19 మంది మరణించారు. దీంతో, ఈ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ప్రధాని కేపీ శర్మ ఓలీతో పాటు ఆయన ప్రభుత్వంలో మంత్రులు ఒక్కొక్కరిగా రాజీనామా చేశారు. ప్రస్తుతం, దేశాన్ని ఆర్మీ తన కంట్రోల్కి తీసుకుంది.ఇదిలా ఉంటే, నేపాల్కు కాబోయే తదుపరి ప్రధానమంత్రిపై చర్చించడానికి 5000 మందికి పైగా యువకులు వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. నేపాల్ మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపే యువత ఎంపికగా నిలిచారు. మొదట ఖాట్మాండు మేయర్ బాలెన్ షా వైపు యువత ఆసక్తి చూపించినప్పటికీ, ఆయనను సంప్రదించడానికి పదేపదే చేసిన ప్రయత్నాలకు ఆయన స్పందించలేదని నిరసనకు నేతృత్వం వహించిన ప్రతినిధులు మీడియాకు చెప్పారు.కర్కీతో పాటు నేపాల్ శిద్యుత్ అథారిటీ చీఫ్ కుల్మాన్ ఘిసింగ్, యువ నేత సాగర్ ధకల్, ధరణ్ మేయర్ హర్కా సంపాంగ్ పేర్లు ప్రస్తావనకు వచ్చాయి. మరోవైపు, నేపాల్ ప్రముఖ యూట్యూబర్ రాండన్ నేపాలీకి కూడా మద్దతు లభించింది. అయితే, వేరే వారు ఎవరూ ఈ పదవిని తీసుకోకుంటే తాను ముందుకు వస్తానని చెప్పారు.

**సుశీలా కర్కీ ఎవరు..?**

72 ఏళ్ల సుశీలా కర్కీ, నేపాల్ చరిత్రలో చీఫ్ జస్టిస్గా పనిచేసి మొదటి మహిళ. అప్పటి ప్రధాని కెపి శర్మ ఓలి నేతృత్వంలోని రాజ్యాంగ మండలి సిఫార్సు మేరకు ఆమెను 2016లో అప్పటి అధ్యక్షురాలు బిద్యా దేవి భండారి నియమించారు. న్యాయవ్యవస్థలోకి ప్రవేశించే ముందు కర్కీ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. అవినీతి కేసులో మంత్రిని జైలుకు పంపించారు. ఈమె 1975లో వారణాసిలోని బనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి పొలిటికల్ సైన్స్లో మాస్టర్ డిగ్రీ పొందారు.

# 20 రాష్ట్రాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు!

- అప్రమత్తమైన ప్రభుత్వాలు, విపత్తు నిర్వహణ సంస్థలు
- అవసరమైన సహాయక చర్యలకు సిద్ధం



న్యూఢిల్లీ : దేశంలో పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తృతంగా కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత వాతావరణ శాఖ రానున్న రోజుల్లో 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా రేపటి నుంచి ఈ వర్షాల ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఐఎండి ప్రకటించింది. ఈ జాబితాలో ఒడిశా, అండమాన్ %ం% నికోబార్ దీవులు, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, బీహార్, ఛత్తీస్గఢ్, ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరి, తెలంగాణ, మహారాష్ట్ర ఉన్నాయి.వాతావరణ పరిస్థితుల విశ్లేషణ ప్రకారం.. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఈ వర్షాలు కురుస్తున్నాయి. ఈ అల్పపీడనం క్రమంగా బలపడి మరింత విస్తృతంగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రభావంతోనే తూర్పు, మధ్య, దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడనున్నాయి. ముఖ్యంగా తూర్పు తీర రాష్ట్రాలైన ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో భారీ వర్షాలు పడతాయని %×వీణ% అంచనా వేసింది.వర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో వరదలు సంభవించే అవకాశం ఉందని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఈ రాష్ట్రాల్లో వ్యవసాయ కార్యకలాపాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. రైతులు తమ పంటల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లోనూ నీట మునిగే అవకాశాలు ఉన్నందున, ప్రజలు అనవసర ప్రయాణాలు మానుకోవాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచనలు జారీ అయ్యాయి.ప్రభుత్వాలు.



“మీ ప్రభావానికి ఏకైక పరిమితి మీ ఊహ మరియు నిబద్ధత.”
- టోనీ రాబిన్స్



“ముందుకు సాగేవారికి భవిష్యత్తు ప్రతిఫలమిస్తుంది. నాపై జాలిపడటానికి నాకు సమయం లేదు. ఫిర్యాదు చేయడానికి నాకు సమయం లేదు. నేను ముందుకు సాగబోతున్నాను.”
- బరాక్ ఒబామా



“విజయం అంతిమం కాదు, వైఫల్యం ప్రాణాంతకం కాదు : కొనసాగించే ధైర్యం లెక్కించబడుతుంది.”
- విన్స్టన్ చర్చిల్



# హామీలను తుంగలో తొక్కి ప్రజల్ని వంచిస్తున్న కూటమి ప్రభుత్వం

- ప్రభుత్వంపై ధ్వజమెత్తిన.మాజీ సీఎం జగన్
- మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తే అడ్డుకుంటాం
- తమ ప్రభుత్వం వచ్చాక ప్రైవేట్ అనుమతులను రద్దు చేస్తాం
- తెదేపా నేతలే యూరియా ను. బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు
- అవినీతి, అక్రమాల పుట్టగా మారిన కూటమి ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయకపోయినా, సూపర్‌హిట్ పేరుతో ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం ప్రజలను దగా చేయటమేనని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ విమర్శించారు. బుధవారం తాడేపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నా. ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవటం లేదన్నారు. 10 మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం . చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ విధానాన్ని తాను వ్యతిరేకిస్తున్నామని చెప్పారు.రైతులకు అందాల్సిన ఎరువులు, యూరియాను బ్లాక్ మార్కెట్ చేస్తూ స్కామ్కు పాల్పడుతున్నారు. దాన్ని నిరసిస్తూ మా పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులకు తోడుగా నిలబడుతూ, వారి పక్షాన వారితో కలిసి ఆర్డీఓలకు అర్జీ అందజేశారని చెప్పారు.రైతుల తరపున మాట్లాడొద్దా? ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తున్నారని విమర్శించారు.అసలు మీరు అవసరమైన ఎరువులు అందిస్తే, ఏ రైతు కూడా రోడ్డెక్కడు కదా? ఆ పరిస్థితి ఎందుకు వచ్చింది? మీరు స్కామ్లు చేశారు. అందుకే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రజలంతా ఆలోచించాలి. తన.పాలనలో ఎక్కడైనా, ఎప్పుడైనా రైతులు ఇలా ఎరువుల కోసం అగచాట్లు పడ్డారా? రోడ్డెక్కారా? అని ప్రశ్నించారు.ఎరువుల సరఫరాలో కూడా స్కామ్ చేస్తున్నారు. అందుకే ఈ దుస్థితి. ఇందుకు చంద్రబాబు సిగ్గుతో తల దించుకోవాలన్నారు.రాష్ట్రానికి వస్తున్న యూరియాను టీడీపీ నాయకులు దారి మళ్లించి ఎక్కువ ధరకు అమ్ముతున్నారని విమర్శించారు.బ్లాక్మార్కెట్లో ఎరువులు అమ్ముతూ దాదాపు రూ.250 కోట్ల వరకు స్కామ్ చేశారని విమర్శించారు.ఉల్లి, టమోటా ధరలు పడిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.నేడుఉల్లి క్వింటాలు ధర రూ.200 నుంచి రూ.300 ఉంటే, బహిరంగ మార్కెట్లో కేజీ రూ.34. కి అమ్ముతున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం అమలు చేసిన అనేక పథకాలకు మంగళం పాడారని చెప్పారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ. చేయటం ఏమిటని ప్రశ్నించారు.తమ.ప్రభుత్వంలో కేవలం 5 ఏళ్ల అతికొద్ది కాలంలోనే, ప్రతి జిల్లాకు ఒక టీచింగ్ హాస్పిటల్ తీసుకురావాలని, ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని చూశాం అన్నారు.జిల్లాలు 13 నుంచి 26కు పెంచి, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసామన్నారు.తమ హయాంలో 17 మెడికల్ కాలేజీల పనులు చేపట్టాం. ఒక్కో దానికి రూ.500 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు మా హయాంలో చేపట్టిన 17 మెడికల్ కాలేజీల్లో 7 పూర్తి చేసి, ప్రారంభించాం అని వైయస్ జగన్ చెప్పుకొచ్చారు.మెడికల్ సీట్లు వద్దన్న చంద్రబాబు లేఖలు రాయడం దుర్మార్గం అన్నారు. చంద్రబాబు చొరవ చూపి ఉంటే.. 2024%-%25.అదోని, మదనపల్లె, మార్కాపురం, పిడుగురాళ్లలో క్లాస్లు మొదలై ఉండేవని చెప్పారు. తమ.ప్రభుత్వం వచ్చే నాటికి ఉన్న మెడికల్ సీట్లు 2360. కొత్త కాలేజీల ద్వారా మరో 2550 మెడికల్ సీట్లు పెరిగేవి. మొత్తం 4,910కి మెడికల్ సీట్లు చేరేవన్నారు.

కొత్త కాలేజీల వల్ల భూమలు విలువ బాగా పెరిగింది. మొత్తం కాలేజీల విలువ కూడా పెరిగింది. భవిష్యత్తులో దాని విలువ లక్ష కోట్లు దాటుతుందన్నారు.చంద్రబాబు, ఇంకా మరో మోసం. డ్రామా చేస్తున్నాడు. కొత్తగా ఇన్సూరెన్స్ తీసుకొచ్చాడు. దానిలో వైద్యం ఖర్చును కేవలం రూ.2.5 లక్షలకే పరిమితం చేయడంతో పాటు, ప్రొసీజర్లను 2500కు తగ్గించారని విమర్శించారు..అనంతపురంలో సూపర్‌హిట్ పేరుతో సభ పెట్టావు. నిరుద్యోగ యువతకు ఉద్యోగం లేదా నెలకు రూ.3 వేల చొప్పున ఏడాదికి రూ.36 వేలు. రెండేళ్లకు రూ.72 వేలు బాకీ. పడ్డాడని ధ్వజమెత్తారు. 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇస్తానని చెప్పిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇది సూపర్ సిక్స్ పథకాల్లోకి రాదా అన్నారు.

చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, తోడు, చేదోడు, ఉచిత పంటల బీమా, విద్యాదీవెన, వసతిదీవెన, పిల్లలకు ట్యాబ్లు రద్దు చేశావు. ఇది మోసం కాదా?. అని జగన్ ప్రశ్నించారు.మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తమ పార్టీ అడ్డుకుంటుందని హెచ్చరించారు.ఈ ప్రభుత్వం కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తే, రేపు మా ప్రభుత్వం రాగానే, వాటన్నింటినీ రద్దు చేస్తామన్నారు.

# సూపర్ సిక్స్ - సూపర్ ఫ్లాప్.!

- ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి విమర్శ
- హామీలు అమలు చేశామని సభ జరుపుకోవడం సిగ్గుచేటు
- స్థాపించని పరిశ్రమలకు అగ్రిమెంటులాగ



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటుగా ఉందని ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి విమర్శించారు. బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హామీలు అమలు చేశామని అప్పుడే సక్సెస్ సభలు జరపడం హాస్యాస్పదం అన్నారు.సూపర్ సిక్స్ హామీల్లో ఒక్కటైనా పూర్తిగా అమలు చేశారా ? అని ప్రశ్నించారు.రాష్ట్రంలో 50 లక్షల మంది నిరుద్యోగ బిడ్డలు ఉంటే ఒక్కరికైనా 3 వేల నిరుద్యోగ భృతి ఇచ్చారా అని నిలదీశారు.20 లక్షల ఉద్యోగాలు ఎక్కడ ? అన్నారు.స్థాపించని పరిశ్రమలతో అగ్రిమెంట్లు చేసుకున్నంత మాత్రానా ఉద్యోగాలు ఇచ్చినట్లా ? అని ఎద్దేవా చేశారు.ఒక్కరికి భృతి ఇవ్వకుండా, ఒక్క ఉద్యోగం రాకుండా సూపర్ సిక్స్ సూపర్ హిట్ ఎలా చెబుతారన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ 15 వందలు ఆర్థిక సహాయం అనేది సూపర్ సిక్స్ హామీ నా కాదా అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లో ఒక్క మహిళకైనా రూ.15 వందలు ఇచ్చారా ? ఇదేనా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటే ? అన్నదాత సుఖీభవ కింద సొంతగా రూ.20 వేలు ఇస్తామని మాట మార్చారు. కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో లింక్ పెట్టారు. కేవలం 44 లక్షల మంది రైతులకు ఒక విడత రూ 7 వేలు ఇచ్చి.. 30 లక్షల మంది రైతులకు పథకం దక్కకుండాపంగనామాలు పెట్టారనీ ధ్వజమెత్తారు. హామీల్లో సగానికి సగం కోత పెట్టడాన్ని సూపర్ హిట్ అంటారా ? అన్నారు.తల్లికి వందనం పథకం కింద 87 లక్షల మంది బిడ్డలు ఉంటే.. కేవలం 67 లక్షల మందికి రూ.13 వేలు ఇచ్చి, 20 లక్షల మంది బిడ్డలకు పథకంలో కోత పెట్టారన్నారు.మూడు సిలిండర్లు ఎంత మందికి ఇస్తున్నారో తెలియదు.14 నెలల తర్వాత ఫ్రీ బస్సు అమలు చేసి, సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ చెప్పుకుంటుంటే సరిపోతుందా అని విమర్శించారు- ప్రజలు నవ్వుతున్నారు చంద్రబాబు అన్నారు.. గోరంత చేసి కొండంత చెప్పుకోవడం నిజంగా కూటమి ప్రభుత్వానికే చెల్లుతుంది.సూపర్ సిక్స్ హామీల సంగతి దేవుడెరుగు. ఇచ్చిన మిగతా హామీలు సైతం మోసమే అని షర్మిల రెడ్డి విమర్శించారు. ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ , బీసీలు,ఎస్సీ ఎస్టీ,మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్, ఏది అని ప్రశ్నించారు. సబ్సిడి కింద వ్యవసాయానికి సాయం, ధరల స్థిరీకరణ నిధి, ఇల్లు లేని పేదలకు 2 నుంచి 3 సెంట్లు భూమి ఇవన్నీ ఏవి అని నిలదీశా రు., పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, ఫీజు రీయింబర్స్,ఆరోగ్య శ్రీ బకాయిల చెల్లింపు, విద్యుత్ ఛార్జీల నియంత్రణ, పెట్రోల్ డీజిల్ ధరల తగ్గింపు ఇవన్నీ ఏమయ్యాయి అన్నారు.జర్నలిస్టులకు ఉచిత నివాస స్థలం, ఇలాంటి మానిఫెస్టో ప్రధాన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా ? అని నిలదీశారు. ఈ ప్రశ్నలు అన్నింటికీ ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# నేడు అత్యున్నత సాంకేతికత అందుబాటు

- ఎక్కువ మందికి అధునాతన శస్త్ర చికిత్సలు
- అందుబాటులోకి తీసుకురావడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యం
- శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ విశ్రాంత రిజిస్ట్రార్, ఏఐసీటీఈ ఎక్స్ పర్ట్ మెంబర్, నాక్ పీర్ టీమ్ చైర్మన్ డాక్టర్ తుమ్మలూరి శిద్ధయ్య

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మారుతున్న అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వైద్యవిద్యలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడమే లక్ష్యంగా డాక్టర్లంతా కృషిచేయాలని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ విశ్రాంత రిజిస్ట్రార్ ఎఐసిటిఇ ఎక్స్పర్ట్మెంబర్, నాక్ పీర్ టీమ్ చైర్మన్ డాక్టర్ తుమ్మలూరి శిద్ధయ్య తెలిపారు. విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాల్లో 'అధునాతన టెక్నాలజీ-వైద్య విద్యలో అన్వయించటం-జాతీయ విద్యావిధానం-2020'పై బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్లు, ఇతర కళాశాల నిర్వహణ మండలి ప్రతినిధులు ఇందులో పాల్గన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్లో ముఖ్యఅతిథిగా తూములూరి సిద్ధయ్య మాట్లాడుతూ కృత్రిమమేథ, ఎఐ టూల్స్ వంటివి ఉపయోగించుకుని సులభంగా వైద్య సేవలు అందించే సృజనాత్మక టెక్నాలజీ నేడు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రొఫెసర్లు, డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది వైద్య సేవలను గతంతో పోలిస్తే ఇప్పుడు అత్యంత సులభంగా అందించే టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందన్నారు. గతంతో పోలిస్తే నేడున్న టెక్నాలజీ ప్రభావంతో వైద్య విద్యలో సరికొత్త పద్ధతులు, చికిత్సలు, పాటించాల్సిన విషయాలపై అవగాహన పెంపొందటానికి విపరీతమైన వైద్య విజ్ఞాన సంపద కూడా అందుబాటులో ఉందని వివరించారు. అందువల్ల ఆయా టెక్నాలజీ, వైద్య పద్ధతులను ప్రతిఒక్కరూ అందిపుచ్చుకోవటం ద్వారా రోగులకు మెరుగైన, నాణ్యమైన, వేగవంతమైన చికిత్సలు చేయటానికి అవకాశం ఉందన్నారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా వైద్య కళాశాలల్లో ల్యాబ్స్, ఆపరేషన్ థియేటర్లు, ఇతర మౌలిక వసతులు పెంచుకోవటం ద్వారా రోగులకు మంచి సాంత్వన ఇచ్చే అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అధునాతన శస్త్ర చికిత్సలు ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావడం, ప్రజలకు వైద్యసేవలు చేరువగా తీసుకురావడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా కృషిచేస్తున్నాయన్నారు. జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసి) కూడా ఆ దిశగా కృషిచేస్తోందన్నారు. వైద్య కళాశాలల్లో మౌలిక వసతుల పెంపునకు ప్రాధాన్యం ఇస్తూ అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మెడికల్ కాలేజీల్లో వైద్య విద్యా కోర్సులకు తరగతులతోపాటుగా అనుబంధ ఆసుపత్రిలో రోగులకు పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా చూడాల్సివుందన్నారు. వైద్య విద్య పూర్తి చేసుకుని కళాశాల నుంచి బయటకు వచ్చే సమయానికి పూర్తి నైపుణ్యంతో వైద్య విద్యార్థి ఉండేలా చూడటమే అందరి లక్ష్యంగా ఉండాలని సూచించారు. రోగులతో వైద్యుడు వ్యవహరించాల్సిన తీరుతో పాటు నైతికతను ఒక అంశంగా వైద్యవిద్యలో చేర్చారని గుర్తుచేశారు. వైద్యవిద్య పూర్తి చేసుకుని బయటకు వచ్చే విద్యార్థి మంచి వైద్యుడిగా సేవలందించేలా ఇది ఉపకరిస్తుందని వివరించారు. వైద్య వృత్తిని కొనసాగించినంత కాలం ఇవి తోడుగా ఉండేలా ఎన్ఇసి-2020 ప్రతిపాదనలు ఉన్నాయని వివరించారు.

**ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు కాపాడుకోవాలి**

దేశంలోని అత్యుత్తమ వైద్య కళాశాలలకు నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకులు ఇస్తుందని వాటిని కాపాడుకోవాలని శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ విశ్రాంత రిజిస్ట్రార్ డాక్టర్ ఎఐసిటిఇ ఎక్స్పర్ట్మెంబర్, నాక్ పీర్ టీమ్ చైర్మన్ డాక్టర్ తుమ్మలూరి శిద్ధయ్య కోరారు. డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలోని యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ హాలులో 'ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్' అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. దేశవ్యాప్తంగా ర్యాంకింగ్లు ఇస్తారనీ, మెడికల్ కాలేజీలు మంచి ర్యాంకింగ్ వచ్చేలా కృషిచేయాలని కోరారు.

డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు వైద్య విద్యలో నాణ్యతా ప్రమాణాలు పాటించటం ద్వారా మంచి ర్యాంకింగ్లు సాధించటంతోపాటుగా కాపాడుకునేందుకు కృషిచేయాలని



కోరారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ వి.రాధికారెడ్డి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల యాజమాన్యాలు మంచిర్యాంకులు సాధించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ సూర్యప్రభ, పబ్లికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సుధ, రీసెర్చ్ విభాగం కమిటీ సభ్యులు డాక్టర్ తుమ్మల కార్తీక్ తదితరులు పాల్గన్నారు.డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఉపకులపతి పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ వైద్య విద్యలో నాణ్యత పెంపుపై దృష్టి సారించామన్నారు.

జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం కేవలం థియరీ పరీక్షలతో ఎంబీబీఎస్ ఉత్తీర్ణత సాధించడం కాదనీ, మెడికల్ ప్రాక్టీస్లోని అనేక అంశాల్లో విద్యార్థులు సామర్థ్యం పెంచుకోవడం చాలా కీలకమన్నారు. వైద్య విద్యార్థులు పాఠ్యాంశాలు నేర్చుకోవడానికే పరిమితం కాకుండా ప్రయోగాత్మక (ప్రాక్టికల్) విజ్ఞానం పెంపునకు కూడా కృషిచేస్తున్నామన్నారు. అండర్గ్రాడ్యుయేట్ ప్రీక్లినికల్ ట్రైనింగ్ను క్లినికల్ ట్రైనింగ్లో భాగం చేశారన్నారు. వైద్య కళాశాలల్లో స్కిల్ ల్యాబ్లను తప్పనిసరి చేశాం. వీటిలో నైపుణ్యాలు పెంచుకునేందుకు విద్యార్థులకు అవకాశాలుంటాయని వివరించారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ వి.రాధికారెడ్డి మాట్లాడుతూ యూనివర్శిటీ గైడ్లైన్స్కు అనుగుణంగా మెడికల్ కళాశాలల యాజమాన్యాలు అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ డీ డైరెక్టర్ డాక్టర్ సూర్యప్రభ, పబ్లికేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సుధ, రీసెర్చ్ విభాగం కమిటీ సభ్యులు డాక్టర్ తుమ్మల కార్తీక్ తదితరులు పాల్గన్నారు. అనంతరం తుమ్మలూరి శిద్ధయ్యను ఘనంగా యూనివర్శిటీ తరపున సత్కరించారు.

# అంతర్జాతీయ స్థాయి విద్యా కేంద్రంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

- నేడు 49వ వ్యవస్థాపక దినోత్సవం
- వర్సిటీలో ఘనంగా ఏర్పాట్లు
- భవిష్యత్తు లక్ష్యాలు నిర్దేశం
- నాక్ ఏ ప్లస్ గ్రేడ్‌లో చేరిక



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : బోధన, పరిశోధనలో అగ్రగామిగా నిలుస్తూ... ప్రపంచ స్థాయి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ విద్యా సుగంధాలను వెదజల్లుతూ.. రాజధాని విశ్వవిద్యాలయం గా ఖ్యాతి గడిరచిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 49వ వ్యవస్థాపక దినోత్సవం వేడుకకు సిద్ధమైంది.గత విజయాలను స్మరించుకుంటూ భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశంగా, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రాబోయే రోజుల్లో ఒక అంతర్జాతీయ స్థాయి విద్యా కేంద్రంగా ఎదగడానికి ఈ ప్రయాణం ఒక పునాదిగా నిలువనుంది.

**స్థాపన ,ప్రారంభ దశ** : తొలుత గుంటూరు, కృష్ణ, ప్రకాశం ప్రాంత ప్రజల ఉన్నత విద్యా అవసరాలను తీర్చడానికి 1970లో గుంటూరు జిల్లా నల్లపాడు లో ఆంధ్ర విశ్వవిద్యాలయం పోస్ట్-గ్రాడ్యుయేట్ కేంద్రంగా ప్రారంభమై, 1976 సెప్టెంబర్ 11వ తేదీ స్వతంత్ర విశ్వవిద్యాలయంగా నాగార్జున విశ్వవిద్యాలయం పేరుపొందింది. అప్పటి భారత రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చేతుల మీదుగా సుమారు300 ఎకరాల విస్తీర్ణంలో గుంటూరు, విజయవాడ ప్రాంతాల మధ్య ఏర్పాటు చేయబడిరది. గొప్ప బౌద్ధ తత్వవేత్త ఆచార్య నాగార్జునుడి స్మారకార్థం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంగా పేరు గడిరచి ఈ ప్రాంతంలో చారిత్రక, విద్యా వైభవాన్ని కనబరిచింది.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఆర్ట్స్ ,సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఇంజనీరింగ్ వంటి ఆరు కళాశాలలు ఉన్నాయి. నేడు రెగ్యులర్ విధానంలో 65 యుజి,పిజి, వృత్తి విద్య కోర్సులు అందిస్తున్నది. 2008లో ప్రారంభమైన దూరవిద్య కేంద్రం 43 కోర్సులు అందుబాటులో ఉన్నాయి.సి ఎస్ ఆర్, సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యయన కేంద్రం, మహాత్మ జ్యోతిరావు పూలే అధ్యయన కేంద్రం, బాబు జగ్జీవన్ రామ్ చైర్, సెంటర్ ఫర్ గాండియన్ స్టడీస్ డాక్టర్ కొత్త సచ్చిదానందమూర్తి అధ్యయన కేంద్రం నెలకొల్పడం ద్వారా విస్తృత పరిశోధనలకు అవకాశం కల్పిస్తుంది. వీటితోపాటు వర్సిటీకి 220 అనుబంధంగా కళాశాలలు ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో ఇంజనీరింగ్ సైన్స్ సంబంధిత ప్రతిష్టాత్మక ప్రయోగశాలలు అందుబాటులో ఉన్నాయి. యూజీసీ, సి ఎస్ ఐ ఆర్, ఐ సి ఎస్ ఎస్ ఆర్, డి బి టి, ఇస్రో వంటి జాతీయ సంస్థల ద్వారా రీసెర్చ్ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. వందల సంఖ్యలో ఐసిటి తరగతి గదులు అందుబాటులో ఉన్నాయి.

**నాక్ ఏ ప్లస్ గ్రేడ్:-** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ విద్యార్థులు, పరిశోధకులు, బోధనేతర సిబ్బంది సమిష్టి కృషి , సాధించిన ప్రగతి ఆధారంగా టైర్ టు విభాగంలో 2024 లో 3.6 స్కోర్తో నాక్ ఏ ప్లస్ గ్రేడ్ ను సాధించింది. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చెప్పులు లేని నడక అంశంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో చోటు దక్కించుకుంది. జాతీయ సంస్థలు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలతో పోటీపడుతూ ప్రతి ఏటా వివిధ రంగాలకు చెందిన నిష్ణాతులతో విద్యార్థులకు వృత్తి నైపుణ్యం , ఉపాధి కల్పనకు సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుంది.

దీనిలో భాగంగా గత విద్యా సంవత్సరం సుమారు 500కు పైగా విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందారు.జాతీయ విద్యా విధానంకు అనుగుణంగా వేగవంతముగా మారుతున్న సాంకేతిక అభివృద్ధిలో భాగంగా విద్యార్థులలో మరింత నైపుణ్యాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలకు అనుగుణంగా శ్వవిద్యాలయంలో క్వాంటం మిషన్ ను ఏర్పాటు చేయడం జరిగింది.పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యా విషయక అంశాలను అభివృద్ధి చేసేందుకు వీలుగా సుమారు 15 జాతీయ అంతర్జాతీయ సంస్థలతో ఈ ఏడాది అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. సమర్థవంతమైన నిర్వహణ, ప్రతిభ ఆధారంగా యూనివర్సిటీ రూసా కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోడల్ సెంటర్ గా గుర్తించింది. ఈ నిధుల ద్వారా వివిధ పరిశోధన కు సంబంధించిన ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయడం జరిగింది.విశ్వవిద్యాలయ నిధులతో పాటు రూసా నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం మరియు పలు పరిశోధన పరికరాలను కొనుగోలు చేయడం జరిగింది. అదేవిధంగా హబ్ సెంటర్ మరియు వసతి గృహాల నిర్మాణం చేపట్టారు.

**విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు** : రెండు ఎకరాల విస్తీర్ణంలో అరుదైన ఔషధ మొక్కల పెంపకం జరుగుతుంది. వందల సంఖ్యలో మెడికల్ ప్లాంట్స్ ను అభివృద్ధి చేస్తున్నారు. మూడు ఎకరాల విస్తీర్ణంలో ఆర్గానిక్ వెజిటేబుల్ గార్డెన్ ద్వారా కూరగాయలు పండిస్తున్నారు. వాటిని వసతి గృహాలలో ఆహార పదార్థాలు తయారీలో వినియోగిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం సౌజన్యంతో 2 మెగా వాట్స్ తో సోలార్ పవర్ జనరేటింగ్ స్టేషన్ను బయోగ్యాస్ ప్లాంటును నెలకొల్పారు. దివ్యాంగులు, మహిళలు, వయోవృద్ధులను దృష్టిలో పెట్టుకొని బ్యాటరీ ఆపరేటెడ్ వెహికల్స్ ను ఏర్పాటు చేశారు.ప్రతి విద్యార్థి పురోగతి సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించారు. దానిలో భాగంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అవార్డులను అందిస్తున్నారు. వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అదనంగా మార్కులు, నగదు పురస్కారాలను అందిస్తున్నారు. మెడికల్ నిధి, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవరేజ్ వంటి సదుపాయాలు కల్పిస్తున్నారు. పరిశోధకులకు యూనివర్సిటీ రీసెర్చ్ ఫెలోషిప్లు అందజేస్తున్నారు.

**పూర్వ ఉపకులపతులు హాజరు**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతులు గా విశిష్ట సేవలు అందించిన పలువురు వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రొఫెసర్ డి. రామకోటయ్య, ప్రొఫెసర్ సి.వి. రాఘవులు, ప్రొఫెసర్ ఎల్. వేణుగోపాల్ రెడ్డి, ప్రొఫెసర్ వి. బాల మోహన్ దాస్, ప్రొఫెసర్ వై. ఆర్. హరగోపాల్ రెడ్డి, ప్రొఫెసర్ ఏ. రాజేంద్రప్రసాద్ తదితరులు హాజరుకానున్నారు.

# సిఎస్ విజయానంద్‌కు దసరా వేడుకలకు ఆహ్వానం

**ఆహ్వాన పత్రికను అందించిన కనకదుర్గ దేవాలయ అధికారులు**



ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈనెల 22 నుండి విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో జరిగే శరన్నవరాత్రి వేడుకల్లో పాల్గొనాల్సిందిగా ఆలయ ఇఓ,ఇతర అధికారులు బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌ను ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందించారు.ఈసందర్భంగా దుర్గగుడి వేదపండితులు,అర్చకులు సిఎస్ విజయానంద్ కు వేద ఆశీస్సులు అందించారు.

# రాష్ట్ర ప్రభుత్వాల హెల్ప్ లైన్ నెంబర్లు

**నేపాల్‌లో ఉన్న భారతీయుల కొరకు భారత రాయబార కార్యాలయం (ఖాట్మండు)**





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నేపాల్ లో ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, నేపాల్ లో ఉన్న భారతీయుల సహాయార్థం భారత రాయబార కార్యాలయం (ఖాట్మండు): 977–980 860 2881 / 977 – 981 032 6134 ఈ నెంబర్లకు సాధారణ కాల్స్ తో పాటు వాట్సాప్ లో కూడా సంప్రదించవచ్చని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు నేపాల్ లో చిక్కుకుపోయి ఏదైనా అత్యవసర సహాయం లేదా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, ఢిల్లీలోని ఏపీ భవన్ :91 9818395787, రియల్ టైమ్ గవర్నెన్స్: 08632381000,EXT : 8001, 8005 మరియు APNRTS 24/7 హెల్ప్ లైన్ నంబర్లు: 0863 2340678, వాట్సాప్: 91 8500027678, ఇమెయిల్: helpline@apnrts.com మరియు info@apnrts.com,లనైన సంప్రదించగలరు.

# జీవో 30 నిరుపేదలకు వరం

- ఇళ్లపై పూర్తి హక్కులు కల్పిస్తున్నాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తున్నాం
- దరఖాస్తు ఫీజు 50 రూపాయలు కూడా నేనే చెల్లిస్తా
- అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : జీవో నంబర్ 31 నిరుపేదలకు వరమని, ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న ఇళ్లపై హక్కులు కల్పిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక ప్రగతి నగర్ లో జీవో నంబర్ 30పై అవగాహన కల్పించేందుకు బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ సుభానితో కలిసి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్ద కాలంపాటు నివాసాలు ఉంటున్న నిరుపేదలు తమ ఇళ్లపై హక్కులు పొందబోతున్నారని, ఇదంతా సీఎం చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని చెప్పారు. ప్రగతినగర్, యానాది కాలనీలో సుమారు 1300 ఇళ్లకు పైగా క్రమబద్ధీకరణ చేయబోతున్నామని వెల్లడించారు. దీనికి సంబంధించి దరఖాస్తు ఫీజు ఒక్కొక్కటి 50 రూపాయలను ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. అయితే ఆ రుసుమును తానే భరిస్తానని ఈ సందర్భంగా నిరుపదెదలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రతి లబ్ధిదారునికి మేలు చేకూర్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రగతి నగర్ ను ప్రగతి పథంలో నడిపిస్తున్నామని,, ఏడాది కాలంలోనే రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. గత గతంలో ఈ కాలనీలో అడుగు పెట్టాలంటే ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ కు ఏ ఒక్కరికీ రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. పేద పిల్లలు చదువుకునేందుకు తల్లికి వందనం ద్వారా అందరి పిల్లలను చదివిస్తున్నామని, స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత ప్రయాణం మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. అందుకే ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ యాల్లావుల అశోక్, డివిజన్ అధ్యక్షులు బట్ట రాజా, అల్లం బాజీ, ఐల శ్రీను, మాదాసు శేఖర్, జడ సురేష్, కొండలు, కొలగాని సుబ్బారావు, బట్ట ప్రసాద్, పసుపులేటి సైదా, ఖతిజ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి సిబ్బంది కృషితోనే స్త్రీ శక్తి పథకం విజయవంతం

**ఆర్టీసి ఎం డి ద్వారకా తిరుమలరావు**



కనిగిరి ,మేజర్ న్యూస్ :రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఉచిత రవాణా సౌకర్యాన్ని పొందుతున్నారని పథకం విజయవంతానికి ఆర్టీసీ సిబ్బంది కృషి చేస్తున్నారని ప్రజా రవాణా శాఖ కమిషనర్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు తెలిపారు.కనిగిరి ఆర్టీసీ డిపోను బుధవారం ఆయన ఆర్ టి సి నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి తో కలిసి సందర్శించారు.ముందుగా గ్యారేజ్ ఆవరణలో మొక్కలు నాటారు. డిపోలోని సమస్యలపై ఆరా తీసి సిబ్బందితో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకంలో ప్రస్తుతం 70 శాతం మంది మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను అందుకునేలా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కనిగిరి డిపో మేనేజర్, సిబ్బంది పని తీరును ప్రశంసించారు. సిబ్బందికి పెన్షను సైతం పెంచామని తెలిపారు. రెవిన్యూ ను పెంచాలని సిబ్బందికి సూచించారు.రెవిన్యూ పెంచడం ద్వారా డిపో అభివృద్ధికి ప్రభుత్వం సహకరిస్తుందని తద్వారా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించవచ్చని అన్నారు.ముఖ్యమంత్రి ఆర్టీసీలో ప్రమోషన్ లకు ఆమోదం తెలిపినందున త్వరలో ప్రమోషన్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గ్యారేజ్ లో సీసీ రోడ్డుకు ఆమోదం తెలిపారు. జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ డిపోలను అభివృద్ధి చేస్తూ ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందించడంలో కూటమి ప్రభుత్వం ముందుందని అన్నారు.కనిగిరి డిపో అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.గతంలో కన్నా కనిగిరి డిపో పరిశుభ్రత ప్రయాణికుల సౌకర్యాలు బాగున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పెట్రోల్ బంకును పరిశీలించారు.ఈ డి ఆపరేషన్స్ అప్పలరాజు,ఈ డి జోన్ నాగేంద్ర ప్రసాద్,డి పి టి ఓ సత్యనారాయణ,జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి, డిప్యూటీ సి టి ఎం రవికాంత్, డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం, ఉద్యోగులు,ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉండవల్లి పై సోము వీర్రాజు ఫైర్..

**బహిరంగ చర్చకు సిద్ధం అంటూ సవాల్..**



రాజమండ్రి బ్యూరో ప్రతినిధి : ఉపరాష్ట్రపతి ఎన్నికల సమయంలో ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్రెడ్డికి ఓటు వేయాలంటూ తెలుగు రాష్ట్రాల ఎంపీలకు పిలుపునిచ్చిన మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్.. ఇదే సమయంలో ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేయొద్దని సూచించారు.. ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేస్తే.. ఆర్ఎస్ఎస్ భావజాలాన్నీ అంగీకరించినట్టే.. అది చాలా ప్రమాదమని హెచ్చరించారు..సామాన్యులను చంపుతున్న నక్సలైట్లకు మద్దతు ఇచ్చిన వారికి ఓటు వేయమని సెలవిచ్చారు అని దుయ్యబట్టారు.. ఆర్ఎస్ఎస్ ఒక ఫాసిస్టు సంస్థని ఉండవల్లి అన్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఇక, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మాకు ఓట్లేసినందుకు వైఎస్ జగన్ ని షర్మిల విమర్శిస్తుంది.. ఆమెకి ఆస్తిలో వాటా ఇస్తే జగన్ వెనకాలే షర్మిల ఉండేది అని సెటైర్లు వేశారు బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు.

# విజయవాడకు పూర్వ వైభవం

**మైసూర్ తరహాలో దసరా ఉత్సవం**

**సందడి చేయనున్న ఎగ్జిబిషన్ సంరంభం**

**కృష్ణమ్మ ఒడిలో ఘనంగా పడవల పోటీల నిర్వహణ**

**తెలుగుజాతి గర్వించేలా దసరా పండుగ ఉర్పాట్లు**



**విజయవాడ నగరం కనకదుర్గమ్మ దేవాలయం తో పాటు సాంస్కృతిక కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. కృష్ణా నది ఒడ్డున ఉన్న ఈ నగరం సాహిత్య, సంగీత, కళా రంగాలకు కేంద్రంగా బాసిల్లుతోంది. రాష్ట్రంలో సాంస్కృతిక పునర్జీవనానికి ఈ నగరం ఆతిథ్యమిచ్చిందనటంలో ఎలాంటి సందేహం లేదు. ఎంతోమంది ఆధ్యాత్మిక గురువు లు, సాహితీవేత్తలు, రచయితలకు. వేదికగా నిలిచింది ఆంధ్ర సాంస్కృతిక వైభవాన్ని తెలుగు జాతికి చాటి చెప్పిన ఈ నగరంలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవంగా విజయవాడ మహోత్సవ్ వైభవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది..**

జయవాడలో అత్యంత ఆదరణతో మూడు దశాబ్దాలకు పైగా కొనసాగిన ఎగ్జిబిషన్ను మళ్లీ దసరా నుంచి ఆరంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. 2013 వరకు నగరంలోని స్వరాజ్యమైదానంలో కృష్ణా ఇండస్ట్రియల్ అండ్ అగ్రికల్చరల్ ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఎగ్జిబి షన్ను ఘనంగా నిర్వహించారు. ఆ తర్వాత గత 13 ఏళ్లుగా ఆగిపోయింది. సొసైటీకి అధ్యక్షుడిగా కలెక్టర్.. పోలీసు కమిషనర్, నగర ప్రజాప్రతినిధులు, సభ్యులు కమిటీలో ఉండేవారు. తాజాగా మళ్లీ సొసైటీని పునరుద్ధరించాలని, ఎగ్జిబిషన్ను గతంలో మాదిరిగానే నిర్వహించేందుకు ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), కమిటీ సభ్యులు కలిసి కలెక్టర్ లక్ష్మీశతో ప్రత్యేకంగా సమావేశమై . దసరా నుంచి ఏర్పాటు చేసేలా చర్యలూ చేపట్టాలని నిర్ణయించడం, ఈ విషయం సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లడం, ఆయన గో హెడ్ అంటూ భుజం తట్టడంతో పనులు చకచకా ఆరంభించేసారు.

**పర్యాటకానికి జవసత్వాలు**

దుర్గమ్మను దర్శించుకుని వెళ్లిపోవడమే తప్ప, వారికి మరే ఆకర్షణాలేదు. మైసూరులో నిర్వహించే దసరా ఉత్సవాల తరహాలో విజయవాడలో సైతం ఇకపై ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఉత్సవాలను నిర్వహించబోతున్నామని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. అమ్మ వారిదర్శనానికి వచ్చేవారు కనీసం రెండు రోజులు ఉండి విజయవాడ ఉత్సవ్ తిలకించి వెళ్లేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ పేరుతో సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకు విజయవాడ నగరంలో పెద్దఎత్తున వేడుకలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ ఈవెంట్ ద్వారా పర్యాటకానికి జవసత్వాలు అందించేలా ఈ వేడుకలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు.

**"ఓజీ" ప్రీ రిలీజ్ ఈవెంట్తో ఆరంభం:**

దాదాపు 12 ఏళ్ల తర్వాత మళ్లీ విజయవాడ ఎగ్జిబిషన్ను ఏర్పాటు చేస్తున్నారు. గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానంలో స్టాళ్లతోపాటు వేదికపై ప్రతిరోజూ ఒక్కో సినీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. సెప్టెంబరు 22న ఓజీతో ఆరంభించనున్నారు. ఆ తర్వాత నటసింహం నందమూరి బాలకృష్ణ అఖండ-02, మెగాస్టార్ చిరంజీవి మన శంకరవరప్రసాద్గారు సినిమాల ప్రత్యేక పాటల విడుదల కార్యక్రమాలు, మ్యూజికల్ కాన్సర్టు, లోకల్ డ్యాన్సర్లు, బ్యాండ్ల ప్రదర్శనలు సైతం జరగనున్నాయి. రోజూ ప్రముఖ సినీ నటులు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

**పోటీలు కూడా**

ఉత్సవాల్లో భాగంగా మిస్ విజయవాడ, యువ గాయకులకు విజయవాడ ఐడల్ పోటీలు నిర్వహించనున్నారు. నగరంలోని 2కే, 5కే, 20కే మారథాన్ రన్లు, హెలికాప్టర్, హాట్ ఎయిర్ బెలూన్ రైడ్లు ప్రత్యేకఆకర్షణగా నిలవనున్నాయి. అగ్ని అవార్డుల పేరుతో సినీ పురస్కారాలతోపాటు సోషల్ మీడియా అవార్డులు ఇవ్వనున్నారు. దసరా ఉత్సవాల్లో విజయవాడకు ప్రతి ఏటా దాదాపు 10-15 లక్షల వరకూ భక్తులు వస్తుంటారు.

**శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో:**

ప్రముఖ సినీ, ఈవెంట్ మేనేజ్మెంట్ సంస్థ శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో . పర్యాటకానికి జవసత్వాలు అందించేలా.. ఈ వేడుకలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. కృష్ణానదీ తీర ప్రాంతం, తుమ్మలపల్లి కళాక్షేత్రం, గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానం, ఘంటసాల సంగీత కళాశాల, ఇందిరాగాంధీ మైదానాల్లో సినీ, సంగీత, సాంస్కృతిక, క్రీడలకు సంబంధించిన కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగుతాయి. ఈ ఉత్సవాలను మొత్తం 11రోజులు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ఉత్సవ్.లో.భాగంగా కృష్ణా నదిలో పడవల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో పాల్గొనేం దుకు పడవలు నడపడంలో అను భవం ఉన్న అనేకమంది పాల్గొనబోతున్నారు. కనుల పండుగ ఈ పోటీలు కొనసాగుతా యి. ఈసారి కృష్ణా నదిలో గజ ఈతగాళ్ల పర్యవేక్షణలోజలక్రీడలు, నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. డ్రోన్ షో, కిడ్స్ జోన్స్, అమ్యూజ్మెంట్ పార్క్, దుకాణ సముదాయాలు ఏర్పాటు చేస్తున్నారు

**ప్రత్యేక ఆకర్షణగా ప్రదర్శనలు:**

పున్నమిఘాట్ వద్ద నిత్యం దేశంలోని ప్రముఖ మ్యూజిక్ బ్యాండ్ల ప్రదర్శనలు, ప్రముఖ సినీ నేపథ్య గాయకులు, జానపద కళాకారుల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నారు. ఇవన్నీ విజయవాడ చారిత్రక వైభవాన్ని కన్నులకు కట్టినట్లు చూపించబోతున్నాయి. ఉత్సవాలు జరిగే అన్ని రోజులుప్రకాశం బ్యారేజీపై బాణసంచా వెలుగులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇందుకోసం అధికారులు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సాంస్కృతిక నృత్య, కళా ప్రదర్శనలు, నాటకాలు, బుర్రకథలు, ప్రవచనాలు కొనసాగనున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా రంగాల్లో ప్రముఖులు ఈ కార్యక్రమాల్లో పాల్గొనేలా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్ విజయవాడ సాంస్కృతిక వైభవాన్ని తెలియచెప్పేలా దీని ఏర్పాటు చేయటానికి సాంస్కృతిక రంగంలో ప్రావీణ్యత కలిగిన పలువురు నిపుణులు పనులు చేయ-ంబోతున్నారు. గొల్లపూడిలోని ఎగ్జిబిషన్ మైదానంలో స్టాళ్లతోపాటు వేదికపై ప్రతిరోజూ ఒక్కో సినీ ప్రీ రిలీజ్ ఈవెంట్ ఏర్పాటు చేశారు. దీనికి పలువురు సినీ ప్రముఖులు హాజరవుతారని చెబుతున్నారు.

సెప్టెంబరు 22న ఓజీతో సినీ ఈవెంట్ తర్వాత అఖండ-2, మన శంకరవరప్రసాద్గారు సినిమాల ప్రత్యేక పాటల విడుదల కార్యక్రమాలు, మ్యూజికల్ కాన్సర్టు, లోకల్ డ్యాన్సర్లు, బ్యాండ్ల ప్రదర్శనలు. జరుగుతాయ. అందుకు తగినట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయి ఈ కార్యక్రమాలు సాంస్కృతిక ప్రియులను విశేషంగా ఆకట్టుకునే అవకాశం ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. దీంతో పాటు రోజూ ప్రముఖ సినీ నటులు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. మిస్ విజయవాడ, మారథాన్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తారు. ఉత్సవాల్లో భాగంగా మిస్ విజయవాడ, యువ గాయకులకు విజ యవాడ ఐడల్ పోటీలు నిర్వహించనున్నారు. నగరంలో 2కే, 5కే, 20కే మారథాన్ రన్లు, హెలికాప్టర్, హాట్ ఎయిర్ బెలూన్ రైడ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. అగ్ని అవార్డుల పేరుతో.. సినీ పురస్కారాల తోపాటు సోషల్ మీడియా అవార్డులు ఇవ్వనున్నారు.


**మానికొండ గణేష్, సూర్య ఏపీ స్టేట్ బ్యూరో ఇంచార్జి. విజయవాడ ,9495946755.**


12 సంవత్సరాల తర్వాత

12 సంవత్సరాల తర్వాత అత్యంత వైభవంగా ఇక్కడ. ఎగ్జిబిషన్ ప్రారంభమవుతుంది. ఈ ఉత్సవంలో సినీ, సంగీత, సాంస్కృతిక, క్రీడోత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. విజయవాడ చారిత్రక వైభవాన్ని కనుల పండువగా చూపిస్తారు. ఏ ఏ రంగాల్లో ఇప్పటివరకు ప్రగతి ప్రగతి సాధించామో వివరిస్తారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. 12 సంవత్సరాల తర్వాత నిర్వహించే ఎగ్జిబిషన్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను ఆకట్టుకునేలా ఏర్పాటు చేయబోతున్నారు. విజయవాడలో పర్యాటక. రంగాన్ని ఎలా అభివృద్ధి చేయాలి, ఇప్పుడున్న మార్గాలు ఏమిటి? వాటిని అన్వేషించి భవిష్యత్తులో ఒక చక్కటి చరిత్రత్మక వైభవాన్ని భావితరాలకు అందించేలా ఈ వైభవాన్ని నిర్వహిస్తారు.



## మైసురు తరహాలో దసరా ఉత్సవాలు



తెలుగు ప్రజలు అత్యంత ఉత్సాహంగా దసరా పండుగను విజయదశమి పేర్లతో అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా భాసిల్లుతున్న విజయవాడ మహా నగరంలో కొండపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు ఈ పండుగ సందర్భంగా అత్యంత వైభవంగా కన్నుల పండుగ జరుగుతాయి. ఈ దసరా పండుగను పురస్కరించుకుని ఈ ఏడాది అత్యంత వైభవంగా విజయవాడ మహోత్సవం పేరుతో ఉత్సవాలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇవి మైసూర్ దసరా ఉత్సవాల తరహాలో ఉండాలని సిఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.











## చారిత్రిక వైభవం

విజయవాడ చరిత్ర పౌరాణిక కాలం నుండి ఉద్భవించిందని నమ్ముతారు. ఇతిహాసాల ప్రకారం, మహాభారత కాలంలో పాండవుల సోదరులలో ఒకరైన అర్జునుడు శివుని ఆశీర్వాదం కోసం ఇంద్రకీల కొండపై ప్రార్థించాడు. అప్పుడు భగవంతుడు అతని ముందు వేటగాడిగా కనిపించి పాశుపతాస్త్రం అనే ఆయుధాన్ని అందించాడు. ఆ విధంగా శివుడితో తన విజయాన్ని గుర్తుచేసుకోవడానికి, అర్జునుడు ఇక్కడ విజయేశ్వరుడిని ప్రతిష్టించాడు మరియు ఈ ప్రాంతాన్ని తరువాత విజయవట లేదా విజయవాడ అని పిలిచారు. పురావస్తు ఆధారాలు కూడా ఈ పట్టణం రాతి యుగం నుండి ఉనికిలో ఉందని సూచిస్తున్నాయి మరియు దానిని నిరూపించడానికి కృష్ణ నది వెంబడి వివిధ అవశేషాలు కనుగొనబడ్డాయి. విజయవాడ చారిత్రక కాలం భారతదేశంలోని కళ్యాణి చాళుక్యుల పాలన కాలం నాటిది. ఈ సమయంలో, కృష్ణదేవ్ రాయ్ చాళుక్య రాజ్యానికి పాలకుడు, ఈ పట్టణాన్ని మతపరమైన మరియు సాంస్కృతిక రాజధానిగా నియమించాడు. క్రీ.శ. 639లో, ప్రసిద్ధ చైనా యాత్రికుడు హుయిన్ త్సాంగ్ కూడా ఈ సాంస్కృతిక పట్టణాన్ని విజయవాడ సందర్శించాడు. 1900లో, ఈ ప్రాంతంలో బ్రిటిష్ పాలన స్థాపించబడింది మరియు ఆ సమయంలో, నగరం బాగా అభివృద్ధి చెందింది మరియు నగరంలోని మౌలిక సదుపాయాలు మరియు ప్రధాన సౌకర్యాలకు సంబంధించి గణనీయమైన మార్పులు తీసుకురాబడ్డాయి. ప్రకాశం బ్యారేజీ మరియు కృష్ణ నదిపై రైల్వే వంతెన వంటి ప్రసిద్ధ ప్రాజెక్టు విజయవాడలో బ్రిటిష్ పాలనలో జరిగిన ప్రయత్నాల ఫలితమే.

# బ్రెవిస్ రికార్డు ధర, పూర్తి జట్ల జాబితా



సౌతాఫ్రికా టీ20 లీగ్ వేలం–2026 ముగిసింది. వచ్చే ఏడాది జరిగే ఈ పొట్టి ఫార్మాట్ టోర్నీ కోసం ఆరు జట్లు తమ ఆటగాళ్లను ఖరారు చేసుకున్నాయి. జొహన్నస్బర్గ్ వేదికగా మంగళవారం జరిగిన ఈ వేలంపాటలో ప్రొటీస్ యువ తరంగం డెవాల్డ్ బ్రెవిస్ అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. ప్రిటోరియా క్యాపిటల్స్ బ్రెవిస్ ను రూ. 8.31 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, అంతకంటే ముందు దర్బన్ సూపర్ జెయింట్స్.. సౌతాఫ్రికా టీ20 జట్టు కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ను రూ. 7 కోట్లకు దక్కించుకుంది.

**టాప్–5 ఖరీదైన ప్లేయర్లు వీరే :** ఈ నేపథ్యంలో ఎస్ఏటీ20 చరిత్రలో ఖరీదైన ఆటగాళ్లుగా బ్రెవిస్, మార్క్రమ్ తొలి రెండు స్థానాలు దక్కించుకున్నారు. ఆ తర్వాతి ప్లేస్లో వియాన్ ముల్డర్ (రూ. 4.50 కోట్లు– జోబర్గ్ సూపర్ కింగ్స్), గెరాల్డ్ కోయెట్జి (రూ. 3.73 కోట్లు– దర్బన్ సూపర్ జెయింట్స్), నంద్రీ బర్గర్ (రూ. 3.20 కోట్లు– జొబర్గ సూపర్ కింగ్స్) నిలిచారు.మరి.. ఫ్రాంఛైజీలు అట్టిపెట్టుకున్న ఆటగాళ్లు, వేలంలో అమ్ముడుపోయిన ప్లేయర్లు.. వెరసి వచ్చే ఏడాది ఆరు ఫ్రాంఛైజీలకు సంబంధించి ఖరారైన జట్ల వివరాలు తెలుసుకుందామా సన్రైజర్స్ ఈస్టర్న్కేప్

**ముందస్తు ఒప్పందం:** జానీ బెయిర్స్టో, ఏఎమ్ ఘజన్ఫర్, ఆడం మిల్నే.**రిటైన్డ్ ప్లేయర్లు:** ట్రిస్టన్ స్టబ్స్ ,**వైల్డ్కార్డు:** మార్కో యాన్సెన్,ఎంఐ కేప్టౌన్,**రిటైన్డ్ ప్లేయర్లు:** ట్రెంట్ బౌల్ట్, రషీద్ ఖాన్, రియాన్ రికెల్టన్, కగిసో రబడ, జార్జ్ లిండే, కార్బిన్ బాష్, ముందస్తు ఒప్పందం: నికోలస్ పూరన్.

జొహన్నస్బర్గ్ సూపర్ కింగ్స్

**రిటైన్డ్ ప్లేయర్లు:** ఫాఫ్ డుప్లెసిస్, డొనొవాన్ ఫెరీరా,ముందస్తు ఒప్పందం: జేమ్స్ విన్స్, అకీల్ హొసేన్.ప్రిటోరియా క్యాపిటల్స్ **ముందస్తు ఒప్పందం:** ఆండ్రీ రసెల్, విల్ జాక్స్, షెర్ఫానే రూథర్ఫర్డ్,పర్ల్ రాయల్స్.రిటైన్డ్ ప్లేయర్లు: లువామన్–డి–ప్రిటోరియస్, డేవిడ్ మిల్లర్, జార్జ్ ఫార్చ్యూన్.**ముందస్తు ఒప్పందం:** సికందర్ రజా, ముజీబ్–ఉర్– రహమాన్,దర్బన్ సూపర్ జెయింట్స్.**ముందస్తు ఒప్పందం:** సునీల్ నరైన్,**రిటైన్డ్ ప్లేయర్లు:** నూర్ అహ్మద్,**వైల్డ్ కార్డ్:** హెన్రిచ్ క్లాసెన్ ,వేలం ముగిసిన తర్వాత పూర్తి జట్లు,సన్రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టు ట్రిస్టన్ స్టబ్స్, మార్కో యాన్సెన్, జానీ బెయిర్స్టో, %ూవీ% ఘజన్ఫర్, ఆడమ్ మిల్నే, క్వింటన్ డి కాక్, మాథ్యూ బ్రీట్జ్కే, అన్రిచ్ నోర్జే, సెనురాన్ ముత్తుసామి, పాట్రిక్ క్రూగర్, లూథో సిపమ్లా, మిచెల్ వాన్ బ్యూరెన్, జోర్డాన్ హర్మన్, బేయర్స్ స్వనేపోల్, జేమ్స్ కోల్స్, క్రిస్ వుడ్, లూయిస్ గ్రెగరీ, సీజే కింగ్, జేపీ కింగ్.

**ఎంఐ కేప్టౌన్ జట్టు :** ట్రెంట్ బౌల్ట్, రషీద్ ఖాన్, ర్యాన్ రికెల్టన్, జార్జ్ లిండే, కార్బిన్ బాష్, కగిసో రబడా, నికోలస్ పూరన్, రాస్సీ వాన్ డెర్ డ్యూసెన్, రీజా హెండ్రిక్స్, డ్వైన్ ప్రిటోరియస్, ట్రిస్టన్ లూస్, జాసన్ స్మిత్, టామ్ మూర్స్, డేన్ పీడ్ట్, టియాన్ వాన్ వారెన్, డాన్ లటేగన్, తబ్రేజ్ షంసీ, కరీం జనత్, జాకెప్స్ స్నీమాన్.

**జోబర్గ్ సూపర్ కింగ్స్ జట్టు :**ఫాఫ్ డు ప్లెసిస్, డోనోవన్ ఫెరీరా, జేమ్స్ విన్స్, అకేల్ హొసేన్, రిచర్డ్ గ్లీసన్, వియాన్ ముల్డర్, నంద్రీ బర్గర్, ప్రేనాలెన్ సుబ్రేయన్, డయాన్ ఫారెస్టర్, స్టీవ్ స్టోక్, జాంకో స్మిత్, నీల్ టిమ్మర్స్, శుభమ్ రంజానే, బ్రాండన్ కింగ్, రీలీ రొసోవ్, రివాల్డో మూన్సామీ, ఇమ్రాన్ తాహిర్, రీస్ టోప్లీ.ప్రిటోరియా క్యాపిటల్స్ జట్టు ఆండ్రీ రస్సెల్, విల్ జాక్స్, షెర్ఫానే రూథర్ఫోర్డ్, కేశవ్ మహరాజ్, లుంగీ ఎన్గిడి, డెవాల్డ్ బ్రెవిస్, లిజాద్ విలియమ్స్, క్రెయిగ్ ఓవర్టన్, సాకిబ్ మహమూద్, కోడీ యూసుఫ్, కానర్ ఈస్టర్హ్యూజెన్, బ్రైస్ పార్సన్స్, గిడియాన్ పీటర్స్, జునైద్ దావూద్, విల్ స్మీడ్, మీకా–ఈల్ ప్రిన్స్, బయాండా మజోలా, విహాన్ ల్యూబ్, సిబోనెలో మఖాన్య.




# లోయర్ ఆర్డర్ను ఆల్రౌండర్లుగా తీర్చిదిద్దాలి

టీమిండియా లోయర్ ఆర్డర్ గురించి భారత మాజీ క్రికెటర్, యువరాజ్ సింగ్ తండ్రి యోగ్రాజ్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బౌలర్లందరినీ ఆల్రౌండర్లుగా తీర్చిదిద్దాలని.. వారిని టెయిలెండర్లు అని పిలవద్దని మేనేజ్మెంట్కు సూచించాడు. కాగా భారత జట్టు చివరగా ఇంగ్లండ్లో పర్యటించిన విషయం తెలిసిందే. శుబ్మన్ గిల్ టెస్టు జట్టు నయా సారథిగా పగ్గాలు చేపట్టగా.. ఆండర్సన్– టెండుల్కర్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లండ్తో ఐదు టెస్టులు ఆడింది. ఆఖరి టెస్టు ఆఖరి రోజు వరకు పోరాడి సిరీస్ను 2–2తో సమం చేసుకుని గట్టెక్కింది. ఇక ఇంగ్లండ్లో భారత లోయర్ ఆర్డర్ బ్యాటింగ్ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడింది.

**యువీ, సెహ్వాగ్ వంటి వారే లేరు :** ఓవైపు ఇంగ్లండ్ బౌలర్లు సైతం హాఫ్ సెంచరీ లతో అలరిస్తే మనవాళ్లలో ఒకరిద్దరు మినహా మిగతా అంతా ఇలా వెళ్లి అలా వచ్చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో యోగ్రాజ్ సింగ్ మాట్లాడుతూ.. భారత జట్టుకు ప్రస్తుతం తన కుమారుడు యువరాజ్ సింగ్, వీరేందర్ సెహ్వాగ్ వంటి పూర్తిస్థాయి ఆల్రౌండర్ల అవసరం ఉందన్నాడు."భారత జట్టులో ప్రస్తుతం ఉన్న సమస్య లోయర్ ఆర్డర్. బౌలర్లను ఆల్రౌండర్లుగా తీర్చిదిద్దడానికి మనవాళ్లు ఆసక్తి చూపడం లేదు. కపిల్ దేవ్ నెట్స్లో ఎప్పుడూ బ్యాటింగ్ చేయలేదు. అప్పుడు నేను.. 'కపిల్తో బ్యాటింగ్ చేయించండి' అంటూ గొంతు చించుకునేవాడిని.బుమ్రాను తీర్చిదిద్దండి ఆ రోజుల్లో కపిల్ పదకొండో స్థానంలో బ్యాటింగ్కు వచ్చి 70– 80 పరుగులు స్కోరు చేసేవాడు. ఈరోజుల్లోనూ బుమ్రా వంటి బౌలర్లను టెయిలెండర్లు అని పిలవవద్దు. వారిని మెరుగైన ఆల్రౌండర్లుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది.ప్రాక్టీస్ సెషన్లో కనీసం ఒకటి నుంచి రెండు గంటల పాటు వారితో బ్యాటింగ్ చేయించాలి. గతం తాలుకు చేదు అనుభవాల నుంచి బయటపడాలంటే ఇదొక్కటే అత్యుత్తమ మార్గం.

**టెయిలెండర్ల తప్పేం లేదు :** ఒకవేళ మన లోయర్ ఆర్డర్ బ్యాటర్లు బాగా ఆడి ఉంటే లార్డ్స్ టెస్టులో ఇరవై రెండు పరుగుల తేడాతో ఓడిపోయేవాళ్లమే కాదు. అయినా ఇందులో టెయిలెండర్ల తప్పేం లేదు. ఎందుకంటే వారికి బ్యాట్తో ప్రాక్టీస్ చేసేందుకు తగినంత సమయం ఇవ్వలేదు" అని



యోగ్రాజ్ సింగ్ ఇన్సైడ్స్పోర్ట్తో చెప్పుకొచ్చాడు.యువీ ఇలా.. వీరూ అలా.. ఇదిలా ఉంటే.. యువరాజ్ సింగ్ 2000– 2017 వరకు టీమిండియాకు ప్రాతినిథ్యం వహించాడు. ఈ ఎడమ చేతి వాటం బ్యాటర్.. 40 టెస్టుల్లో 1900, 304 వన్డేల్లో 9924, 58 అంతర్జాతీయ టీ20లలో 1177 పరుగులు సాధించాడు.అదే విధంగా.. లెఫ్టార్మ్ స్పిన్నర్ అయిన యువీ ఖాతాలో టెస్టుల్లో తొమ్మిది, వన్డేల్లో 111, టీ20లలో 28 వికెట్లు ఉన్నాయి. ఇక అంతర్జాతీయ స్థాయిలో వీరేందర్ సెహ్వాగ్ 1999 నుంచి 2013 వరకు టీమిండియాకు ఆడాడు.మొత్తంగా 104 టెస్టుల్లో 8586, 251 వన్డేల్లో 8273, 19 అంతర్జాతీయ టీ20 మ్యాచ్లలో 394 పరుగులు సాధించాడు ఈ కుడిచేతి వాటం బ్యాటర్. అంతేకాదు.. కుడిచేతి వాటం స్పిన్నర్ అయిన వీరూ.

# ఢిల్లీ నాలుగో విజయం

## జైపూర్ గోల్డెన్ రైడ్ గెలుపు



విశాఖ స్పోర్ట్స్: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్లో దబంగ్ ఢిల్లీ జోరు కొనసాగుతోంది. తిరుగులేని ప్రదర్శనతో దూసుకెళ్తున్న దబంగ్ ఢిల్లీ లీగ్లో వరుసగా నాలుగో విజయం ఖాతాలో వేసుకుంది. మంగళవారం జరిగిన తొలి పోరులో దబంగ్ ఢిల్లీ 45–34 పాయింట్ల తేడాతో బెంగాల్ వారియర్స్పై సునాయాస విజయం సాధించింది. కెప్టెన్ అశు మలిక్ 16 పాయింట్లతో విజృంభించగా... అజింక్య పవార్ (8 పాయింట్లు), నీరజ్ నర్వాల్ (6 పాయింట్లు) సారథికి సహకరించారు. బెంగాల్ వారియర్స్ కెప్టెన్ దేవాంక్ 12 పాయింట్లు సాధించగా... విశ్వాస్ 9 పాయింట్లతో పోరాడాడు. అయితే మ్యాచ్ ఆరంభంలోనే దబంగ్ ఢిల్లీ ఆధిక్యం సాధించింది. నీరజ్, అజింక్య సూపర్ రెయిడ్లతో ఢిల్లీ జట్టు వరుస పాయింట్లు సాధించగా... ఆ తర్వాత అశు చెలరేగిపోయాడు. ఆడిన నాలుగు మ్యాచ్లోనూ గెలిచిన దబంగ్ ఢిల్లీ 8 పాయింట్లతో పట్టిక అగ్రస్థానంలో కొనసాగుతోంది. బెంగాల్ వారియర్స్ 4 మ్యాచ్లాడి ఒక విజయం, 3 పరాజయాలతో 2 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టిక అట్టడుగున ఉంది.మరో మ్యాచ్లో జైపూర్ పింక్ పాంథర్స్ జట్టు 'గోల్డెన్ రైడ్'లో గుజరాత్ జెయింట్స్పై విజయం సాధించింది. ఇరు జట్ల మధ్య జరిగిన పోరు నిర్ణీత సమయంలో 30%–%30 పాయింట్లతో సమం కాగా... విజేతను నిర్ణయించేందుకు 'గోల్డెన్ రైడ్' నిర్వహించాల్సి వచ్చింది. మ్యాచ్లో జైపూర్ పింక్ పాంథర్స్ తరపున నితిన్ కుమార్ 15 పాయింట్లతో సత్తా చాటగా... గుజరాత్ జెయింట్స్ తరపున రాకేశ్ 11 పాయింట్లు సాధించాడు. నేడు జరిగే మ్యాచ్లో యు ముంబాతో తెలుగు టైటాన్స్... యూపీ యోధాస్తో పుణేరి పల్టన్ తలపడనున్నాయి.

# యూఏఈపై బుమ్రాను ఆడించొద్దు




ఇంటర్నెట్ డెస్క్: ఆసియా కప్లో యూఏఈతో జరగనున్న మ్యాచ్లో జస్ప్రీత్ బుమ్రాను ఆడించొద్దని భారత మాజీ క్రికెటర్ అజయ్ జడేజా మేనేజ్మెంట్కు సూచించాడు. ఒకవేళ గంభీర్ అలా చేస్తే స్ట్రైక్ చేస్తానని జడేజా వ్యాఖ్యానించాడు. యూఏఈపై బుమ్రాను బరిలోకి దింపాల్సిన అవసరం లేదని.. అతడిని జాగ్రత్తగా చూసుకోవాలని జడేజా తెలిపాడు. ఆసియా కప్లో తొలి మ్యాచ్ను ఇవాళ రాత్రి 8 గంటలకు యూఏఈతో టీమ్ఇండియా ఆడనుంది. ఈక్రమంలో తుది జట్టులో ఎవరిని ఆడించాలనే దానిపై ఇప్పటికే గంభీర్ – సూర్య కసరత్తు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో అజయ్ జడేజా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "బుమ్రాను ఆడించాల్సిన అవసరం ఏముంది? అతడిని అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలి. యూఏఈ పైనా బుమ్రా అవసరమా? ఒకవేళ మనం అతడిని రక్షించుకోకపోతే ఇంకెందుకు? ఇక్కడ యూఏఈని తక్కువ చేయడం లేదు. అగౌరవపరచడం లేదు. ఆ జట్టు సారథి వసీమ్ను చూశా. చాలా టాలెంటెడ్. కానీ, ఇతర జట్ల స్థాయి గురించి మాట్లాడటం లేదు. టీమ్ఇండియా టీ20 విన్నింగ్ జట్టు. యూఏఈతో మ్యాచ్లో బుమ్రాని ఆడిస్తే నేను స్ట్రైక్ చేస్తా. ఆ విషయంలో పూర్తి స్పష్టతతో ఉన్నా" అని జడేజా వ్యాఖ్యానించాడు. ఈ ప్యానల్లోనే ఇర్ఫాన్ పఠాన్ కూడా ఉన్నాడు. అయితే, అతడు కాస్త భిన్నంగా స్పందించాడు.

**నేనెప్పుడూ చెప్పేదదే: ఇర్ఫాన్:** "బుమ్రాను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని మీరు చెప్పారు. ఆ విషయాన్ని అర్థం చేసుకోగలను. నా అభిప్రాయం ప్రకారం.. ఏదైనా సిరీస్ లేదా టోర్నీకి వస్తే పూర్తిగా ఆడాలి. ఇదేమాట నేను ఇంగ్లాండ్ పర్యటన సమయంలోనూ చెప్పా. వర్క్లోడ్ అంటూ పర్యటనకు వచ్చేది కోలుకోవడానికి కాదు కదా.. ఆడేందుకే ఇక్కడికి వస్తారు. ప్రత్యర్థిని బట్టి ఆలోచనలు మారుతుంటాయి. అయితే, టోర్నీలో ఒక్కసారి పికప్ అందుకొంటే అదే జోష్ కొనసాగుతుంది. అందుకే, ప్రతి మ్యాచ్లోనూ బుమ్రా, అర్ష్దీప్, వరుణ్, అక్షర్ ఆడాలి. ఎనిమిదో స్థానం వరకూ బ్యాటింగ్ చేయాలంటే హార్దిక్తో పాటు శివమ్ దూబెను తీసుకోవాలి. అప్పుడు కుల్దీప్ యాదవ్కు చోటు దక్కడం కష్టం" అని ఇర్ఫాన్ పఠాన్ వెల్లడించాడు.

**ఎవరిని పక్కన పెడతారు?:** అక్తర్ యూఏఈతో మ్యాచ్లో భారత్ తొలుత బ్యాటింగ్ చేస్తే భారీ తేడాతో విజయం సాధించడం ఖాయమని పాక్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ వ్యాఖ్యానించాడు. టీమ్ఇండియాలో ఎవరిని పక్కన పెడతారనేది ఆసక్తికరంగా మారిందని తెలిపాడు. అందరూ మంచి ఫామ్లో ఉన్నారని, ఎవరినీ తప్పించే పరిస్థితి లేదని పేర్కొన్నాడు. "యూఏఈ ఎంత తేడాతో ఓడుతుందో చూడాలి. అఫ్గానిస్థాన్ చేతిలో హాంకాంగ్ 94 పరుగులతో చిత్తు అయింది. దీంతో యూఏఈపై భారీగానే ఒత్తిడి ఉంది" అని అక్తర్ తెలిపాడు.

# ఫ్రాన్స్ రెండో విజయం



మంగళవారం జరిగిన ప్రపంచ కప్ క్వాలిఫైయింగ్ మ్యాచ్లో మైఖేల్ ఒలిస్ చేసిన భారీ లోపాల నుంచి కోలుకున్న ఫ్రాన్స్, ఆరేలియన్ చౌమెని కార్డుతో బయటకు పంపి, ఆలస్యమైన ఈక్వలైజర్ను తిరస్కరించిన తర్వాత వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. పార్క్ డెస్ ప్రిన్సెస్లో జరిగిన మ్యాచ్లో ఒలిస్ ఐస్లాండ్కు చెందిన ఆండ్రీ గుడ్జాన్సెన్కు తొలి గోల్ను అందించాడు, దీనితో 2013 తర్వాత జరిగిన ప్రధాన టోర్నమెంట్ క్వాలిఫైయర్లో ఫ్రాన్స్ తన తొలి స్వదేశంలో ఓటమి పాలైంది. కానీ కైలియన్ ఎంబప్పే హాఫ్–టైమ్లోనే పెనాల్టీతో సమం చేశాడు మరియు గంట దాటిన తర్వాత పారిస్ సెయింట్–జర్మైన్కు చెందిన బ్రాడ్లీ బార్కోలాను విజేతగా నిలిపాడు. మంగళవారం జరిగిన ప్రపంచ కప్ క్వాలిఫైయింగ్ మ్యాచ్లో ఐస్లాండ్ను ఓడించి, ఆరేలియన్ చౌమెని కార్డుతో బయటకు పంపి, ఆలస్యమైన ఈక్వలైజర్ను తిరస్కరించిన తర్వాత వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసుకుంది. పార్క్ డెస్ ప్రిన్సెస్లో జరిగిన మ్యాచ్లో ఒలిస్ తొలి గోల్ను ఐస్లాండ్కు చెందిన ఆండ్రీ గుడ్జాన్సెన్కు బహుమతిగా ఇచ్చాడు, దీనితో ఫ్రాన్స్ 2013 తర్వాత ఒక ప్రధాన టోర్నమెంట్ క్వాలిఫైయర్లో తొలి స్వదేశీ ఓటమి ప్రమాదంలో పడింది. కానీ కైలియన్ ఎంబప్పే హాఫ్–టైమ్లోనే పెనాల్టీతో మ్యాచ్ను సమం చేశాడు మరియు ఆ తర్వాత పారిస్ సెయింట్–జర్మైన్కు చెందిన బ్రాడ్లీ బార్కోలాను విజేతగా నిలిపాడు. చెక్ తర్వాత చౌమెనికి రెడ్ కార్డ్ చూపించబడింది, గత శుక్రవారం జరిగిన తొలి క్వాలిఫైయర్లో ఉక్రెయిన్పై 2–0 తేడాతో విజయం సాధించడంతో స్వదేశీ జట్టు ఉక్రెయిన్పై 2–0 తేడాతో విజయం సాధించి, తన స్థానాన్ని నిలబెట్టుకుంది.తమ అత్యుత్తమ ప్రదర్శనకు చాలా దూరంగా ఉన్నప్పటికీ, 2018 ప్రపంచ కప్ విజేతలు మరియు 2022 రన్నరప్లు ఇప్పటికే గ్రూప్ %ణ%లో గరిష్టంగా ఆరు పాయింట్లతో బలమైన స్థానంలో ఉన్నాయి.ఐస్లాండ్ మూడు పాయింట్లతో తర్వాతి స్థానంలో ఉంది, బాకులో 1–1తో డ్రా చేసుకున్న తర్వాత ఉక్రెయిన్

## పపంచకప్ క్వాలిఫయర్స్ ఎంబాప్పే సత్తాతో

మరియు అజర్బైజాన్ ఒక్కొక్క పాయింట్తో ఉన్నాయి.1994లో అమెరికాలో జరిగిన చివరి టోర్నమెంట్ నుండి ప్రతి ప్రపంచ కప్కు అర్హత సాధించిన లెస్ బ్లూస్, తదుపరి అజర్బైజాన్కు ఆతిథ్యం ఇచ్చి అక్టోబర్లో ఐస్లాండ్ను సందర్శిస్తాడు..ఫ్రాన్స్ అప్పుడు నిండిన ఐస్లాండిక్ రక్షణను బద్దలు కొట్టడానికి కష్టపడింది, కానీ విరామానికి ముందు థురామ్ బాక్స్లో పడిపోయినప్పుడు వారికి ఆ అవకాశం లభించింది.చిత్రాలను తనిఖీ చేయడానికి వచ్చిన తర్వాత రిఫరీ పెనాల్టీని ఇచ్చాడు మరియు ఎంబప్పే స్పాట్ నుండి గోల్ చేసి తన దేశం కోసం 92 మ్యాచ్లలో 52 గోల్స్ చేశాడు.రెండవ అర్ధభాగంలో ఆతిథ్య జట్టు ఆటను కైవసం చేసుకుంటుందని భావించారు మరియు ఒలిస్ బార్ నుండి ఒక షాట్ కొట్టాడు, తరువాత ఎంబప్పే ట్చౌమెని బంతిని టాప్ పైభాగంలో లాక్కున్నాడు, గోల్పై ముందుకు వెళ్లి బార్కోలా కోసం స్క్వేర్ చేశాడు.కానీ ఆ తర్వాత ట్చౌమెని అవుట్ అయ్యాడు, జాన్ డాగుర్ థోర్స్టెయిన్సన్ షిన్ను తన స్టడ్లకు ఢీకొట్టినందుకు పసుపు కార్డును రివ్యూ తర్వాత ఎరుపు రంగులోకి అప్గ్రేడ్ చేశారు.అదనపు వ్యక్తితో, రెండవ ప్రయత్నంలో ఆండ్రీ గుడ్జాన్సెన్ హకాన్ హరాల్డ్సన్ క్రాస్లో బండిల్ చేసినప్పుడు వారు పాయింట్ను లాక్కున్నారని ఐస్లాండ్ భావించింది.యితే, మరొక సమీక్ష తర్వాత గోల్ను తోసిపుచ్చారు,గ్రూప్ విజేతలు వచ్చే ఏడాది ఉత్తర అమెరికాలో జరిగే 48 జట్ల టోర్నమెంట్కు నేరుగా అర్హత సాధిస్తారు, రన్నరప్ జట్టు ప్లే–ఆఫ్ దశకు చేరుకుంటుంది.యూరోపియన్ ఛాంపియన్ల తరపున ఆడే ఉస్మాన్ డెంబెలే మరియు డిజైర్ డౌ ఉక్రెయిన్పై విజయంలో గాయాల పాలైన తర్వాత ఫ్రాన్స్ జట్టు మరియు మధ్య జరిగిన పోటీ ఈ ఆటకు పునాది వేసింది, ఇది వారిని చాలా వారాల పాటు ఆటకు దూరంగా ఉంచింది.ఎంబాప్పే గోల్ చేసి అసిస్ట్ అయ్యాడు డౌ ప్రారంభించినప్పుడు ఆరేలియన్ చౌమెని కార్డుతో బయటకు పంపి, ఆలస్యమైన ఈక్వలైజర్ను తిరస్కరించిన తర్వాత వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసుకుంది.డెంబెలే ఆ ఆటలో బెంచ్ నుండి బయటకు వచ్చాడు. ఇక్కడ లైనప్లో అతని స్థానాన్ని మార్కస్ తురామ్ తీసుకున్నాడు.ఆ ఆటను ప్రకాశవంతంగా ప్రారంభించిన ఫ్రాన్స్ జట్టుకు దగ్గరగా అతను వచ్చాడు, కానీ ఐస్లాండ్ ఒలిస్ చేసిన తప్పిదాన్నే సద్వినియోగం చేసుకోవడంతో వారు మొదటి అర్ధభాగంలో మిడ్వే పాయింట్కు ముందు వెనుకబడ్డారు.బేయర్న్ మ్యూనిచ్ స్టార్ తన సొంత ప్రాంతంలో బంతిని నేరుగా గుడ్జాన్సెన్కు పాస్ చేశాడు, అతనికి కాల్పులు జరపడానికి రెండవ ఆహ్వానం అవసరం లేదు.బ్లాక్బర్న్ రోవర్స్కు ఇప్పుడే సంతకం చేసిన 23 ఏళ్ల లండన్లో జన్మించిన ఈ స్ట్రైకర్, మాజీ చెల్సియా మరియు బార్సిలోనా స్టార్ ఐదూర్ కుమారులలో ఒకడు మరియు అతని సోదరుడు డేనియల్తో కలిసి ఆడుతున్నాడు.ఫ్రాన్స్ అప్పుడు నిండిన ఐస్లాండిక్ రక్షణను బద్దలు కొట్టడానికి కష్టపడింది, కానీ విరామానికి ముందు థురామ్ బాక్స్లో పడిపోయినప్పుడు వారికి ఆ అవకాశం లభించింది.చిత్రాలను తనిఖీ చేయడానికి వచ్చిన తర్వాత రిఫరీ పెనాల్టీని ఇచ్చాడు మరియు ఎంబప్పే స్పాట్ నుండి గోల్ చేసి తన దేశం కోసం 92 మ్యాచ్లలో 52 గోల్స్ చేశాడు.రెండవ అర్ధభాగంలో ఆతిథ్య జట్టు ఆటను కైవసం చేసుకుంటుందని భావించారు మరియు ఒలిస్ బార్ నుండి ఒక షాట్ కొట్టాడు, తరువాత ఎంబప్పే ట్చౌమెని బంతిని టాప్ పైభాగంలో లాక్కున్నాడు.

# హాంకాంగ్ ఓపెన్లో సింధు ఔట్

## ప్రణయ్–సేన్ ప్రీక్వార్టర్స్లోకి



భారత రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత షట్లర్ పివి సింధు బుధవారం హాంకాంగ్లో జరిగిన హాంకాంగ్ ఓపెన్ సూపర్ 500 టోర్నమెంట్లో హెచ్ఎస్ ప్రణయ్ మరియు లక్ష్య సేన్ కష్టపడి గెలిచి ముందుకు సాగారు. గత నెలలో బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ ఛాంపియన్షిప్ క్వార్టర్ ఫైనల్స్కు చేరుకున్న సింధు, మహిళల సింగిల్స్ రౌండ్–ఆఫ్–32 పోటీలో 21–15, 16–21, 19–21 తేడాతో అన్సీడెడ్ డానిష్ షట్లర్ లైన్ క్రిస్టోఫర్సన్ చేతిలో ఓడిపోయింది. అయితే, ప్రపంచ ర్యాంక్లో 34వ స్థానంలో ఉన్న ప్రణయ్, 44 నిమిషాల్లో 14వ ర్యాంక్ ఉన్న చైనాకు చెందిన లు గువాంగ్ జును 21–17, 21–14 తేడాతో ఓడించగా, సేన్ 22–20, 16–21, 21–15 తేడాతో తన విజయాన్ని సాధించి పురుషుల సింగిల్స్ ప్రీ–క్వార్టర్ ఫైనల్స్లో చోటు దక్కించుకున్నాడు.కిరణ్ జార్జ్ పురుషుల సింగిల్స్ చివరి–16లో కూడా స్థానం సంపాదించుకుంది, ఆమె సింగపూర్కు చెందిన ఉన్నత ర్యాంక్లో ఉన్న జియా హెంగ్ జాసన్ టెహ్ను 34 నిమిషాల్లో 21–16, 21–11 తేడాతో ఓడించింది.ప్రపంచ 31వ ర్యాంకర్ ఆయుష్ శెట్టి, దిగువ ర్యాంక్లో ఉన్న చైనీస్–తైపీ షట్లర్ సు లి యాంగ్ నుండి వచ్చిన గట్టి సవాలును గంటకు పైగా 15–21, 21–19, 21–13 తేడాతో అధిగమించి చివరి–16లో స్థానం సంపాదించింది.ఈ సంవత్సరం ప్రారంభంలో స్విస్ ఓపెన్ మరియు జపాన్ ఓపెన్లలో ప్రారంభ నిష్క్రమణల తర్వాత భారత స్టార్ తన ఫామ్ను తిరిగి కనుగొనడం.

# సూర్య సినిమా

## ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ స్కూల్‌ను సందర్శించిన నందమూరి బాలకృష్ణ

ప్రముఖ సినీ నటుడు మరియు శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ ముంబైలోని వాడాలాలో ఉన్న ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ స్కూల్‌ను సందర్శించి, విద్యార్థులకు స్ఫూర్తిని అందించారు. గత 77 సంవత్సరాలుగా తెలుగు సమాజానికి విద్యా సేవలు అందిస్తున్న ఈ సంస్థ, తన గొప్ప చరిత్రతో విద్యా రంగంలో విశిష్ట స్థానాన్ని



కలిగి ఉంది. నర్సరీ నుండి 12వ తరగతి వరకు విద్యను అందిస్తున్న ఈ పాఠశాలలో సుమారు 4,000 మంది విద్యార్థులు చదువుతు న్నారు. 150 మంది అధ్యాపకులు సిబ్బంది వీరికి నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్య త్తును తీర్చిదిద్దు తున్నారు. బాలకృష్ణ సందర్శన సమయంలో విద్యార్థులు ఉత్సాహంతో ఆయనతో సంభాషించారు. ఆయన ప్రోత్సా హకరమైన సందేశాలు విద్యార్థులలో కొత్త ఉత్తేజాన్ని నింపాయి. విద్యా ర్థుల ఆనందభరిత వాతావరణం పాఠశాల ప్రాంగణంలో సందడిని నింపింది. ఈ కార్యక్ర మంలో పాఠశాల అధ్య క్షుడు శ్రీ రామ్మోహన్ బండ్లమూడి జనరల్ సెక్రటరీ శ్రీ కృష్ణప్రసాద్ గారు బాలకృష్ణ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్శన విద్యార్థులకు ఒక చిరస్థాయి జ్ఞాపకంగా నిలిచిపోతుందని వారు తెలిపారు. బాలకృష్ణ స్ఫూర్తిదా యక మాటలు విద్యార్థులకు మార్గదర్శ కంగా ఉంటాయని పాఠశాల యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది.

## తెలుగు ఇండియన్ ఐడల్ షో చేస్తుండటం గర్వంగా ఉంది -నిర్మాత అల్లు అరవింద్

తెలుగులో అతి పెద్ద సింగింగ్ షో ఆహా ఓటీటీ తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 సక్సెస్ ఫుల్ గా ప్రేక్షకుల్ని అలరిస్తోంది. ఈ సీజన్ లో టాప్ 12 కంటెస్టెంట్స్ టాలెంట్ ను ఈ నెల 12వ తేదీ నుంచి ప్రతి శు క్రవారం, శనివారం సాయంత్రం 7 గంటల నుంచి ఆహాలో చూడొచ్చు. ఈ సంగీత కార్యక్రమానికి ప్రముఖ సంగీత దర్శకులు తమన్, గాయకులు కార్తీక్ మరియు గీతా మాధురి జడ్జెస్ గా అలాగే శ్రీరామచంద్ర హోస్ట్ గా, సమీరా భరద్వాజ్ కో హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ఈ రోజు తెలుగు ఇండియన్ ఐడల్ సీజన్ 4 స్పెషల్



స్క్రీనింగ్ చేశారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ – ఈ కార్యక్రమానికి రాలేకపోతానేమో అనుకున్నాను కానీ రాకపోయి ఉంటే ఇంత మంచి కొత్త టాలెంట్‌ను నేరుగా చూసే అవకాశం మిస్ అయ్యేది. తెలుగు ఇండి యన్ ఐడల్ సీజన్ 3 అద్భుతంగా వచ్చింది. అంత బాగా మీరు చేస్తానంటేనే సీజన్ 4కు ఇన్వెస్ట్ మెంట్ పెడదాం అని అన్నాను. ఇండియన్ ఐడల్ వారికి ప్రతి సీజన్‌కు డబ్బు ఇచ్చి రైట్స్ తీసుకోవాల్సిఉంటుంది. గత సీజన్ కంటే ఈ సీజన్ 4 బాగా చేస్తున్నారు. ఇందుకు తమన్‌కు థ్యాంక్స్ చెప్పాలి. ఈ షోకు తమన్ లైఫ్ తీసుకొచ్చాడు. స్కూల్‌లో చదువుతున్న పిల్లలు కూడా వచ్చి బాగా పాడుతున్నారు. ఇతర రాష్ట్రాల పిల్లలు తెలుగు నేర్చుకుని పాడుతున్నారు. తెలుగు ఇండియన్ ఐడల్ క్రేజ్ ఎంతలా ఉందంటే అమెరికాలో ఈ కార్యక్రమాన్ని చూస్తూ అక్కడి నుంచి కంటెస్ట్ చేసేందుకు వచ్చారు. మనం గల్లీ టు ఢిల్లీ అంటాం, కానీ ఇది గల్లీ టు గ్లోబల్ అయ్యింది.

## "ది లక్" - గెలిచిన వారికి 10 లక్షల రూపాయలు కారు

రియాలిటీ షో లపై ప్రస్తుతం ప్రజలకు ఎంతో మక్కువ కలుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రజా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ ద్వారా ప్రస్తుత పరిస్థితులను ఆధారంగా ఒక రియాలిటీ షో ప్రారంభం చేయనుంది. ఇప్ప టికీ దేశంలోని పలు ప్రాంతాల నుండి పలు భాషల్లో రియాలిటీ షోలు ఉండగా అవి అన్ని ఎంతోకొంత సినీ




సెలెబ్రిటీలను, అలాగే ఇతర రంగాలలో ప్రముఖులను షోలో బాగంగా చేసుకుని ముందుకు వెళ్తున్నాయి. కాని దేశంలోనే తొలిసారిగా కేవలం సామాన్యులు మాత్రమే తమ గేమ్‌లో ఉండేవిధంగా ది లక్ అనే రియాలిటీ షో ఉండబోతుంది అని ఈ షో నిర్వాహక బృందం వారు తెలిపారు. కాగా నేడు మీడియా సమక్షంలో ప్రజా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బృందం "ది లక్" పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ షోను ఒక పెద్ద సెలబ్రిటీ హోస్ట్ చేసేం దుకు ప్రయత్నిస్తున్నామని, యూట్యూబ్ ఒక ప్రముఖ ఓటిటి ప్లాట్ఫారం పై స్ట్రీమ్ కానుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ఆర్ట్స్ బృందం ఈ గేమ్ షోకు సంబంధించిన కొన్ని అంశాలను మీడియాతో పంచుకున్నారు.

## యాక్షన్ ఫాంటసీ ఎలిమెంట్స్ తో 'మిరాయ్' విజువల్ వండర్ ఎక్స్‌పీరియెన్స్

సూపర్ హీరో తేజ సజ్జా మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా విజువల్ వండర్ 'మిరాయ్'. ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. రాకింగ్ స్టార్ మనోజ్ మంచు పవర్ ఫుల్ పాత్ర పోషించారు. రితికా నాయక్ హీరోయిన్‌గా నటించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మించారు. ఇప్పటికే గ్లిం ప్స్, టీజర్, ట్రైలర్ మ్యాసీవ్ బజ్‌ను క్రియేట్ చేశాయి. సెప్టెంబర్ 12న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కాబో తుంది. ఈ సందర్భంగా రితికా నాయక్ విలేక రులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**ఈ ప్రాజెక్టు లోకి ఎలా వచ్చారు?**

నా తొలి చిత్రం అశోకవనంలో అర్జున కళ్యాణం తర్వాత ఒక మంచి క్యారెక్టర్ కోసం చూస్తు న్నప్పుడు మిరాయ్ అవకాశం వచ్చింది. అద్భుతంమైన కథ. నా క్యారెక్టర్ చాలా నచ్చింది. ఈ సినిమా కోసం చాలా ఎక్సయిటెడ్‌గా ఉన్నాను. చాలా హార్డ్ వర్క్ చేసి సినిమా చేశాం. ఫైనల్‌గా సినిమా ఆడియన్స్‌కి ముందుకు రావ డం చాలా ఆనందంగా ఉంది.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది ?**

చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను. హిమాలయాల్లో ఉండే ఒక మాంక్ క్యారెక్టర్. తనలో గ్రేట్ ఎనర్జీ ఉంటుంది. ఇందులో నా క్యారెక్టర్ గురించి అప్పుడే ఎక్కువ రివిల్ చేయకూడదు. మిరాయ్‌లో యాక్షన్ అడ్వంచర్ ఆడియన్స్ గొప్ప అనుభూతిని ఇస్తుంది.

**తేజసజ్జాతో కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

తేజ చాలా ప్రొఫెషనల్. వెరీ స్వీట్. డెడికేటెడ్‌గా వర్క్ చేస్తారు. ఈ సినిమా షూటింగ్లో చాలా గాయాలు అయ్యాయి. కొన్ని సార్లు అనారోగ్యం కూడా చేసింది. అయినప్పటికీ ఆయన కరెక్ట్ టైంకి సెట్‌లో ఉండేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. మనోజ్ చాలా పవర్ఫుల్ క్యారెక్టర్ లో కనిపిస్తారు. ఆఫ్ స్క్రీన్ ఆయన చాలా ఫన్ ఫుల్‌గా ఉం టారు. చాలా స్వీట్ పర్సన్. ఈ సినిమాలో జగపతిబాబుతో కలిసి వర్క్ చేయడం కూడా చాలా ఆనందాన్ని ఇచ్చింది. శ్రీయా గారితో కలిసి స్క్రీన్స్ షేర్ చేసుకోవడం మంచి ఎక్స్‌పీరియన్స్. చాలా అద్భుతమైన నటీనటులు ఈ సినిమాలో పనిచేశారు.

## హైదరాబాద్‌లో కలిసిన మెగాస్టార్ చిరంజీవి పూరి-విజయ్ సేతుపతి టీమ్స్




చిరంజీవి ప్రస్తుతం హైదరాబాద్‌లో అనిల్ రావిపూడి దర్శక త్వంలో మన శంకరవర ప్రసాద్ గారు కోసం ఒక కలర్ ఫుల్ పాట చిత్రీకరణలో ఉన్నారు. మెగాస్టార్, నయన తారలపై ఈ సాంగ్ షూట్ చేస్తున్నారు. అదే కాంప్లెక్స్‌లోని సమీపంలోని విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ కలిసి చేస్తున్న హై-ఆక్టేన్ మూవీ షూటింగ్ జరుగుతోంది. ఇందులో టబు కూడా కీలక పాత్రలో నటిస్తు న్నారు. ఇలా రెండు టీమ్‌లు కలుసుకోవడంతో హార్ట్‌వార్మింగ్ క్రాస్‌ఓవర్‌గా మారిపోయింది. షూటింగ్ మధ్యలో స్టార్స్ కలుసుకోవ డంతో సెట్‌లో మరింత ఎనర్జీ పెరిగింది. విజువల్ కాంట్రాస్ట్ కూడా ఫ్యాన్స్‌కి విజువల్ ఫీస్ట్‌గా మారింది. చిరంజీవి స్టైలిష్ సూట్‌లో చరిస్మాటిక్‌గా కనిపిస్తే, విజయ్ సేతుపతి తన సిగ్నే చర్ స్టైల్‌లో లుంగీ లుక్‌తో కూల్‌గా కనిపించారు. ఫోటోలో చిరంజీవి విజయ్ సేతుపతి తో పాటు డైరెక్టర్స్ అనిల్ రావిపూడి, పూరి జగన్నాథ్, అలాగే చార్మీ కౌర్, బ్రహ్మాజీ, విటివి గణేష్ కూడా హ్యాపీ స్మైల్స్‌తో కనిపించారు. నయనతార, టబు ప్రెజెన్స్ కూడా ఆ మూమెంట్‌కి స్టార్ స్టడెడ్ ఆరా యాడ్ చేసింది. మన శంకర వర ప్రసాద్ గారు' 2026 సంక్రాంతికి గ్రాండ్ రిలీజ్‌కి రెడీ అవుతుంటే, విజయ్ సేతుపతి పూరిజగన్నాథ్ యాక్షన్ ఎంట ర్టైనర్ 2026 ఆరంభంలో థియేటర్లలోకి రావడానికి ప్లాన్ చేస్తున్నారు.

## ఓంఐ, లాంచ్ చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



చార్మింగ్ స్టార్ శర్వానంద్ తన క్రియేటివ్ ప్రయాణంలో మరో ముందడుగు వేసి, కొత్త బ్రాండ్ ఓంఐని ఆవిష్క రించారు. మాజీ భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు సమక్షంలో లాంచ్ అయిన ఈ బ్రాండ్, శర్వానంద్ ప్రయాణంలో కొత్త దశను చూస్తోంది. కేవలం నటుడు, నిర్మా తగానో కాకుండా, ఒక విజనరీ ఆంట్రప్రెన్యూర్‌గా కూడా ముందుకు సాగుతున్నారని ఈ ఆవిష్కరణ తెలిజేస్తోంది. ఈ పేరుకి లోతైన అర్థం ఉంది. సృష్టి మొత్తాన్నీ ప్రతిబింబించే ఆది నాదం. "ఐ" అంటే వ్యక్తిగత స్వరూపం. ఈ రెండింటి సమన్వయమే వ్యక్తి, విశ్వం మధ్య సమతుల్యతను సూచి స్తోంది. సాధారణ నిర్మాణ సంస్థలా కాకుండా, ఓంఐ మల్టీ డైమెన్షన్ ఫ్లాట్ ఫామ్‌గా రూపుదిద్దుకుంటోంది. సినిమా, వెల్ నెస్ ప్రొడక్ట్స్, హాస్పిటాలిటీ రంగాలలో విస్తరిస్తూ క్రియేటివిటీ, ఆరోగ్యం, నిలకడైన జీవనవిధానాన్ని ముందుకు తెచ్చే లక్ష్యంతో పనిచేస్తుంది. శర్వానంద్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 9, 2025, ఓంఐ తో కొత్త ప్రయాణం ఆరంభమవుతోంది. ఇది ఒక బ్రాండ్ ఆవిష్కరణ మాత్రమే కాదు రాబోయే తరా లకు చేరుకునే ఒక విజన్. ఈ జర్నీని ఒంటరిగా మొదలుపెడుతున్నా, కానీ సత్యం, స్పష్టత, నిజాయితీతో ముందుకు సాగుతున్నాను. %హవీ×% ద్వారా గొప్ప సంకల్పం, బాధ్యతతో అడుగులు వేస్తున్నాను. ఓంఐ ఒక కంపెనీ మాత్రమే కాదు, సృజనాత్మకత, నిలకడ, ఐక్యతకు తోడ్పడే ఒక విజన్. ప్రేరణనిచ్చే కంటెంట్, నేచురల్ ప్రొడక్ట్స్, ఇంకా ఎప్పుడూ చెప్పని ప్రత్యేకమైన కథలు క్రియేషన్ దీని లక్ష్యం.

## 'కిష్కింధపురి' లాంటి హారర్ సినిమా ఇప్పటి వరకూ రాలేదు - బెల్లంకొండ సాయి శ్రీనివాస్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**ఫస్ట్ టై హారర్ సినిమా చేయడం ఎలా అనిపించింది?**

నేను ఆడియన్స్‌కి నచ్చే సినిమాలు చేయడానికి ఇష్టపడతాను. ఆ క్రమంలో చాలా వరకూ మాస్ కమర్షియల్ ఎంటర్టై నర్స్ వచ్చాయి. అయితే నాకు పర్సనల్‌గా ఇలాంటి డిఫరెంట్ సినిమాలు చాలా ఇష్టం. డైరెక్టర్ కౌశిక్ కలిసినప్పుడు కూడా మేము ఇదే మాట్లాడుకున్నాం. అప్పుడు కిష్కింధపురి కథ చెప్పారు. చాలా నచ్చింది. నిజంగా నాకు బాగా ఇష్టమైన జానర్ ఇది. ఆడియన్స్‌కి చాలా మంచి ఎక్స్‌పీరియన్స్ ఉంటుందని చేసాం. నిన్న ఫస్ట్ టైం థియేటర్స్ లో చూసాం. సినిమా అదిరిపోయింది. ముఖ్యంగా సౌండ్. సలార్ యానిమల్ కాంతారా సినిమాలకు పనిచేసిన సౌండ్ డిజై నర్ రాధాకృష్ణ గారు సౌండ్‌ని అద్భుతంగా డిజైన్ చేశారు. మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. ఈ సినిమాకి అద్భుతమైన సౌండ్ డిజైన్ చేసే స్పేస్ ఉంది. హారర్ మిస్టరీ ఉన్న ఒక కొత్త జానర్ ఇది. టెక్నికల్ అద్భుతంగా ప్రజెంట్ చేశాం. థ్రిల్లర్ జానర్ లో చేసిన రాక్షసుడుకి చాలా మంచి అప్లోజ్ వచ్చింది. మహిళ ప్రేక్షకుల నుంచి కూడా సినిమాకి గొప్ప ఆదరణ లభించింది. చాలా రోజుల తర్వాత కిష్కింధపురితో ఒక స్ట్రెట్ ఫిల్మ్ చేసే అవకాశం దొరికింది. సినిమా మీద చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాము. ఖచ్చితంగా కిష్కింధపురి' ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ థ్రిల్, సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతుంది.

**నిర్మాత సాహు గురించి?**

దర్శకుడు కౌశిక్ కు మంచి కథ రెడీ చేసుకున్నాడు. అయితే ఇలాంటి జోనర్స్ సినిమాలకి బడ్జెట్ లిమిటేషన్స్ ఉంటాయి. కానీ సాహు గారు ఆడియన్స్ కి ద బెస్ట్ ఇవ్వాలని టెక్నికల్ గా గ్రాఫిక్స్ పరంగా ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు. సినిమాకి కావాల్సిన ప్రతిదీ ఇచ్చారు. ఈ సినిమా చేయడం చాలా ప్రౌడ్ గా ఉంది. సినిమాని ఇలా కూడా తీయొచ్చా అనిపించేలా చేసిన సినిమా ఇది.

**సినిమాలో యాక్షన్ ఎలా ఉంటుంది?**

ఈ సినిమా కథలోనే యాక్షన్ ఉంది. మొత్తం ఆర్గానిక్ గా చేసిన సినిమా ఇది. విజువల్ ఎఫెక్ట్స్ సౌండ్ పరంగా ఆడి యన్స్ చాలా థ్రిల్ అవుతారు. హారర్ సినిమాలో ఇంత కథ ఉన్న సినిమా నేను ఎప్పుడో చూడలేదు. హారర్ మిస్టరీ రెండు బ్లెండ్ అయిన సినిమా ఇది. ఆడియన్స్‌కి సీట్ ఎడ్జ్ ఎక్స్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. అనుపమ పెర్ఫార్మెన్స్ కొత్తగా వుంటుంది. నిజానికి అలాంటి క్యారెక్టర్ చేయడం చాలా టఫ్. నాకు హారర్ సినిమాలంటే ఇష్టం. మా ప్రొడక్షన్ లో చేసిన కాంచన లాంటి సినిమాలు చాలా ఎంజాయ్ చేశాను. టీనేజ్ లో ఉన్నప్పుడు కూడా హారర్ సినిమాలంటే ఇష్టం. ఈ సినిమాని టీనేజ్ ఆడియన్స్ కూడా చాలా ఎంజాయ్ చేస్తారు. హారర్ కారణంగా సినిమాకి ఏ సర్టిఫికేట్ వచ్చింది. ఇంత సీరియస్ హారర్ సినిమా చూసి చాలా కాలం అయిందని సెన్సార్ సభ్యులు చెప్పడం ఆనందాన్నిచ్చింది. ఇలాంటి సినిమాలు అందరూ కలిసి ప్యాక్డ్ థియేటర్లో చూస్తున్నప్పుడు ఆ ఎక్స్‌పీరియన్స్ వేరే లెవెల్ లో ఉంటుంది.

## "మిరాయ్" నాకు పర్ఫెక్ట్ కమ్ బ్యాక్ మూవీ- మంచు మనోజ్

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ "మిరాయ్" చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ చిత్రంలో ఆయన బ్లాక్ స్వోర్డ్ అనే పవర్ ఫుల్ క్యారెక్టర్ లో నటించారు. ఈ నెల 12న "మిరాయ్" సినిమా పాన్ ఇండియా రిలీజ్ కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ వైజాగ్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మంచు



మనోజ్ స్పీచ్ హైలైట్ గా మారింది. మంచు మనోజ్ మాట్లాడుతూ – వైజాగ్ తో నాకు ఎంతో అనుబంధం ఉంది. శ్రీ, రాజు భాయ్, బిందాస్, నేను మీకు తెలుసా, వేదం వంటి నా చిత్రాలన్నీ వైజాగ్ లోనే షూటింగ్ చేశాం. "మిరాయ్" ప్రీ రిలీజ్ ఈవెంట్ ఈ నగరంలోనే జరుపుకోవడం సంతోషంగా ఉంది. నాకోసం ఈవెంట్ కు వచ్చిన అందరికీ థ్యాంక్స్. నా సినిమాలు ఆడినా ఆడకున్నా మీరు నన్ను ఎప్పుడూ లవ్ చేస్తూనే ఉన్నారు. నేను చెట్టు పేరు చెప్పి అమ్ముకోవడానికి నేను కాయ, పండు కాదు. నా కెరీర్ లో గ్యాప్ వచ్చినప్పుడు నన్ను ఇష్టపడేవారంతా ఎప్పుడు నెక్స్ట్ మూవీ చేస్తారని అడిగేవారు. వాళ్ల కోసం ఎలాంటి సినిమా చేయాలనే ఒత్తిడికి లోనయ్యా. కొన్ని ప్రాజెక్ట్స్ నాకు నచ్చితే ప్రొడ్యూసర్స్ కు నచ్చేవి కావు అలా ఏదీ సరైన మూవీ మెటీరియలైజ్ కాలేదు. అలాంటి టైమ్ లో కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ స్టోరీ చెప్పాడు. ఇంత గొప్ప ప్రాజెక్ట్ నా దగ్గరకు తీసుకొచ్చినందుకు అతనికి పాదాభివందనం చేయాలనిపించింది. కానీ నాకంటే చిన్నవాడు. నా కమ్ బ్యాక్ మూవీకి "మిరాయ్" కరెక్ట్ అని అప్పుడే ఫిక్స్ అయ్యాను. అవేంజర్స్ లో థానోస్ లా ఈ చిత్రంలో నా బ్లాక్ స్వోర్డ్ క్యారెక్టర్ ఆకట్టుకుంటుంది. నాకూ బ్లాక్ స్వోర్డ్ క్యారెక్టర్ కు కొన్ని దగ్గరి పోలికలు ఉన్నాయి. నాలాగే బ్లాక్ స్వోర్డ్ కు కూడా కుల మతాలు తెలియవు. ఎవరైనా సాటి మనిషిని తక్కువ చేసి మాట్లాడితే ఊరుకోడు. నేను రాముడి భక్తుడిని ఆయనతో తలపడటమేంటి అని భయపడ్డా. 9 పుస్తకాలు మీ చేతికి వస్తే బ్లాక్ స్వోర్డ్ రావణాసురుడు అవుతాడు.

## చందూ మొండేటి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నూతన చిత్రం

మన చరిత్ర మరియు ఇతిహాసాలలో వాయుపుత్రుడు హనుమంతుడు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నారు. సప్త చిరంజీవులలో ఒకరైన హను మంతుడు.. తన బలం, భక్తితో కాలాన్ని అధిగమించిన శాశ్వత యోధుడు. అలాంటి గొప్ప యోధుడి కథతో 'వాయుపుత్ర' చిత్రం రూపొందుతోంది.



ఇది పర్వతాలను కదిలించిన భక్తి కథ కూడా. ఇది తరాలను తీర్చిదిద్దిన ప్రేరే పించిన హనుమంతుడి అచంచల విశ్వాసాన్ని సం గ్రహిస్తుంది. చందూ మొం డేటి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూ న్ ఫోర్ సంస్థలు నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీకర ప్రొడ క్షన్స్ సమర్పకులుగా వ్యవ హరిస్తున్నారు. సూర్యదేవర నాగవంశీ, శ్రీమతి సాయి సౌజన్య నిర్మాతలు. ఈ చిత్రం.. చరిత్ర, భక్తి, ఆధునిక దృశ్యాల యొక్క ఉత్కంఠభరితమైన కలయి కను హామీ ఇస్తుంది. భారీ స్థాయిలో 3డి యానిమేషన్ చిత్రంగా రూపుదిద్దుకుం టున్న 'వాయుపుత్ర', హను మంతుని కాలాతీత కథను గొప్ప దృశ్యకావ్యంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. 2026 దసరాకు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం మరియు కన్నడ భాషలలో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అడుగుపెట్టనుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044